Vol. II

Book No. (5)

23rd March, 1982

(Tuesday)

2 Chaitra, 1904 S. E.

# THE ANDHRA PRADESH

# Legislative Assembly Debates

# OFFICIAL REPORT

CONTENTS

| | | | Pages |
|---|---|---|---|
| 1. | Oral answers to questions. | ... | 1 |
| 2. | Business of tho House. | ... | 35 |
| 3. | Matters under rule 329. | ... | 43 |
| | (1) Collusion of Jayanti Janata Express with a tourist bus at Kolanur Rly. crossing. | | |
| | (2) Drought conditions in Mahboobnagar and Nalgonda districts. | | |
| | (3) Stoppage of activities by the Posts and Telegraphs Department in Podili and Prakasam District. | | |
| 4. | Announcement. | ... | 57 |
| | re : Letter from Sri M. A. deyya and Sri C. Narayana resigning from Congress (I) party. | | |
| 5. | Business of the House. | ... | 57 |
| 6. | Calling attention matters. | | |
| | 1) Incidents of acid burns while throwing coloured water, during Holi-festival. | | |
| | 2) Inadequate relief to village of submergeable areas Srisailam project. | | |
| | 3) Non-implementation of the assurance in fixing the water metres by the Water Works Department. | | |
| | 4) Death to children at Nuclear Fuel Complex due to burning of accumulated stock of scrap. | | |
| 7. | Papers laid on the Table. | ... | 69 |
| 8. | Budgest for 1982-83 (Vote on account) | ... | 71 |

Printed and Published by the Director of Printing Government of Andhra Pradesh
at Mamatha Printers, Hyderabad.
1987

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

Fifth Day of the Eleventh Session of the
Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday 23rd March 1982.

The House met at Half-Past Eight of the Clock.

(MR. DEPUTY SPEAKER IN THE CHAIR)

## ORAL ANSWERS TO QUESTIONS.

### PAPER PULP PLANT AT KAKINADA

41—

*9226 Q—Sri M. Adeyya (Payakaraopet)—Will the Minister for Major Industries be pleased to state :

(a) the stage at which the construction work of the proposed paper pulp plant at Kakinada, East Godavari District stands at present ;

(b) the number of persons to whom livel hood can be provided both directly and indirectly by the construction of the said plant; and

(c) whether the particulars regarding the funds alloted for the construction of this project and the various steps taken by the Government at different stages will be placed on the Table of the House ?

భారీ పరిశ్రమల శాఖమంత్రి శ్రీ ఎం. బాగారెడ్డి :

(ఎ) ఆహార, వ్యవసాయసంస్థ, కాకినాడలో నెలకొల్ప తలపెట్టిన అందమాను కాకినాడకాగితపు గుజ్జు కర్మాగారానికి సంబంధించిన మొదటి సాధ్యసాధ్య నివేదికను భారత ప్రభుత్వానికి సమర్పించింది. భారత ప్రభుత్వం ఈ నివేదికను, ఆమోదించి ఒక సవిస్తర ప్రాజెక్టు నివేదికను తయారుచేసేందుకై యు.యన్.డి.పి. సహాయాన్ని తీసుకొనే విషయాన్ని పరిశీలిస్తున్నది.

*An asterisk before the name indicates confirmation by the Member.

(బి) కాకినాడ ప్రాజెక్టు వద్ద దాదాపు 500మందికి నేడు నియామకాలు దొరక వచ్చని అంచనా వేయడం జరిగింది.

(సి) ఇది కేవలము ప్రాజెక్టు నివేదికను తయారుచేసే దశలో ఉన్నందున ప్రస్తుతానికి ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ యం. ఆదయ్య : అధ్యక్షా, రిపోర్టు కేంద్ర ప్రభుత్వానికి పంపించామని చెప్పారు. ఏ తేదీన పంపించారు; ఎప్పటిలాగా వస్తుంది ?

శ్రీ యం. బాగారెడ్డి : నిన్ననే అందిన సమాచారమునుబట్టి యీ ప్రాజెక్టు రిపోర్టే గాకుండా అగ్రికల్చర్ డిపార్టుమెంటు, పైనాన్స్ డిపార్టుమెంటు యు.యన్.డి.పి స్కీములో యింక్లూడ్ చేయమని కోరడం జరిగింది అదే ప్రకారం యింక్లూడ్ చేయడం జరిపింది.

## LOCATION OF CEMENT FACTORIES AT KURNOOL, TADPATRI AND NALGONDA.

42—

9087-Q-Sri Mohd. Ibrahim Khan (Kurnool) :- Will the Minister for Major Industries be pleased to state ;

(a) whether there is any proposal to locate the Cement Factories at Kurnool, Tadpatri and Nalgonda ; and

(b) if so. when ?

పెద్ద తరహా పరిశ్రమ శాఖమంత్రి (శ్రీ ఎం. బాగారెడ్డి) :

(ఎ) అవునండి.

(బి) నల్గొండ జిల్లాలో 1982-83 నాటికి మూడు చిన్నతరహా సిమెంటు ఫ్యాక్టరీలు ఉత్పత్తి ప్రారంభించబోవుచున్నాయి. 1984-85నాటికి అనంతపూరు జిల్లాలో ఒక భారీ సిమెంటు ఫ్యాక్టరీ నెలకొల్పవచ్చును. కర్నూలు జిల్లాలో ఇప్పట్లో ఎలాంటి ప్లాంటును నెలకొల్పే అవకాశం ఏది లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : ఈ సిమెంటు కర్మాగారాలు నెలకొల్పుగానికి మనవద్ద వున్న ముడి సరుకులను దృష్టిలో పెట్టుకొని ఎక్కడెక్కడ నెలకొల్పడానికి అవకాశాలు వున్నాయో పరిశీలించారా ? అదనంగా యివ్వడానికి ఎక్కడెక్కడ ప్రతిపాదనలు వున్నవి ?

శ్రీ యం. బాగారెడ్డి : ఇప్పుడు మనవద్ద 9 మేజరు సిమెంటు ఫ్యాక్టరీలు పని చేస్తున్నాయి. వాటి ప్రొడక్షను 35.66 లక్షల టన్నులు. ఇంకా 9 మేజరు సిమెంటు ప్లాంట్సు 84-85 వరకు ప్రొడక్షనులోకి రావచ్చునని అనుకుంటున్నాము.

దానివల్ల 35 నుండి 69 లక్షల టన్నుల వరకు ఉత్పత్తిపెరుగవచ్చు. అవి గాకుండా 15 మినీ సిమెంటు ఫ్యాక్టరీలకు లైసెన్సు యివ్వడం జరిగింది.

శ్రీ వెంకటరెడ్డి (తాడిపత్రి): మా తాడిపత్రి తాలూకాలో మేజరు సిమెంటు ఫ్యాక్టరీకు 10,12 సంవత్సరాల క్రితం లైసెన్సులు యిచ్చి పునాదులు మాత్రము వేస్తున్నారు. యింతవరకు పని మొదలు పెట్టలేదు. అక్కడి ప్రజలందరు ఆశ పెట్టుకొని సిమెంట్ ఫ్యాక్టరీలు వస్తాయని అనుకునే పరిస్థితిలో దారుణంగా ఆగిపోయినవి. 10,12 సంవత్సరాలనాడు లైసెన్సులు యిచ్చి పని మొదలు పెట్టనందుకు ఏమి చర్య తీసుకున్నారు మంత్రిగారు అని అడుగుతున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి : తాడిపత్రి గురించి గౌరవసభ్యులు చెప్పింది, 1974లో ఒక ప్రైవేటు కంపెనీ అర్గనైజ్ అయితే మేజరు సిమెంటు ప్లాంటుకు లైసెన్సు యివ్వడం జరిగింది. సుమారు 675 ఎకరాల భూమి వారు తీసుకున్నారు. కాని ప్రోగ్రెస్‌లేనందువల్ల యీ మధ్యనే మేనేజ్‌మెంటువారు సాహుజి కార్పొరేషనుతో ఆయనను కోఆర్డినేటు చేసుకొని లోను కొరకు ప్రయత్నంచేస్తే ఐడిబివారు ఆ ఆ కంపెనీతో కలిసినారని ఫైనాన్సెస్ దొరకమంటే మేనేజ్‌మెంటు చేంజ్ అయి మేజరు సిమెంటు ఫ్యాక్టరీకి లైంస్టోను దొరకదుగాబట్టి—మినీసిమెంటుఫ్యాక్టరీ క్రింద కన్వర్ట్ చేస్తూ అప్లికేషను వస్తే దానిని కేంద్ర ప్రభుత్వానికి రికమండు చేసి పంపించాము.

شری سلطان صلاح الدین اویسی - پوسٹ پون کرنے کے بعد کونسی تاریخ پر جواب دیا جائیگا -

شری مدن موہن - حقیقت تو یہ ہے کہ جو جواب تیار کیا گیا ہے اس سے مجھے خود تشفی نہیں ہوئی ہے - میں محسوس کر رہا ہوں کی ڈاکٹر سے غفلت ہوئی ہے - اس لیئے ڈیٹیل انکوائری کے لیئے ایک آفیسر اپائنٹ کیا گیا ہے -

No effective steps are taken Mining lease was granted for the lime stone only over an extent of 204 acres in Kulugutla village of Dhone Taluka. Kurnool District.

یہ منی سمنٹ پلانٹ ہے اسکے لیئے فینانس کی مشکلات ہیں - آئی - ڈی - بی - آئی - فینانس مہیا نہیں کر رہے ہیں - اسکے لیئے کوششیں جاری ہیں - اس قسم کی (۷) فیکٹریز سارے ملک میں قائم ہو رہی ہیں - جس میں سے (۴) تو آندھرا پردیش میں ہونگی اور باقی (۳) دوسرے علاقوں میں - دوسری فیکٹری شری دیا شنکر بھوگیشور سمنٹ اینڈ منرل انڈسٹری کے نام سے ہے - اس کی بھی کپاسٹی (۶۶) ہزار ٹن ہے -

They applied for industrial licence which is pending with the Government of India - acquired land financial arrangements are being made – Mining lease was granted in a G .O . This case is pending since 1981, for mining lease.

8-40 a. m. శ్రీ ఎస్. చంద్రమౌళి : ఇప్పుడు కర్నూలు, తాడిపత్రి, నల్గొండలలో పెట్టదలచిన సిమెంటు ఫ్యాక్టరీలను పబ్లిక్ రంగంలో పెడతారా లేక ప్రయివేటు రంగంలో పెడతారా? ప్రకాశంజిల్లానుంచి వీటికోసం ఏమైనా అప్లికేషన్సు వచ్చాయా?

శ్రీ ఎమ్. బాగారెడ్డి : పబ్లిక్‌రంగంలో కాని ప్రయివేటురంగంలో కాని ఎవరు ముందుకు వచ్చినా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వం ఎంకరేజి చేస్తున్నాయి. వీటికి కావలసిన రామెటీరియల్సులో 1/3వంతు మన ఆంధ్రప్రదేశ్‌లో దొరుకుతుంది. ప్రకాశంజిల్లానుంచి అప్లికేషన్సు వచ్చినట్లు నాదగ్గర ఇన్ఫర్మేషను లేదు.

శ్రీ ఎన్.ఎస్.ఎన్. రెడ్డి : 36.66లక్షల టన్నులు ఉత్పత్తిఅవుతుందని మంత్రిగారు చెప్పారు ఈ ఉత్పత్తి అవుతున్నదంతా మనరాష్ట్రంలోనే ఉపయోగిస్తున్నారా ఇతర రాష్ట్రాలకు కూడా ఎగుమతి చేస్తున్నారా? ఎగుమతి చేస్తూ ఉంటే ఆ విధంగా చేయకుండా ఏమైనా ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎమ్. బాగారెడ్డి : ఎలాట్ చేయడమనేది సెంట్రల్ గవర్నమెంటు వారి అధీనంలో ఉంటుంది. వారు మనరాష్ట్రానికి కొంత ఇస్తున్నారు. అదేవిధంగా ఇతర రాష్ట్రాలకు కూడా ఇక్కడినుంచి ఎలాట్ చేస్తున్నారు.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు : కృష్ణా జిల్లాలో జగ్గయ్యపేట ప్రాంతంలో లైమ్ స్టోన్ డిపోజిట్సు చాలాఉన్న దృష్ట్యా అచ్చట మిని సిమెంటు ప్లాంట్సుపెట్టడం గురించి ప్రభుత్వం పరిశీలన చేస్తున్నదా? చేస్తూ ఉంటే అది ఏ స్టేజిలో ఉంది?

శ్రీ ఎమ్. బాగారెడ్డి : జగ్గయ్యపేటలో లైమ్ స్టోన్ డిపోజిట్సు ఉన్నాయి. అవి మంచి సుపీరియర్ టైప్ డిపాజిట్సు. అవి స్టీల్ ప్లాంటుకోసం రిజర్వు చేసారు. అచ్చట కొంతమంది మినీ సిమెంటు ప్లాంట్సు పెట్టుటకు అప్లికేషన్సు పెట్టారు. అవి పరిశీలనలో ఉన్నాయి.

శ్రీ వి. బి. తిరుమలయ్య : తాండూరులోని సిమెంటు ఫ్యాక్టరీ పని 7, 8 సంవత్సరాలనుంచి కావడంలేదు. అది ఎప్పటికి పూర్తిచేస్తారు?

శ్రీ ఎమ్. బాగారెడ్డి : తాండూరులో సిమెంటు ఫ్యాక్టరీ పని జరుగుతున్నది. రైల్వే లైనుకోసం సర్వేచేసే కార్యక్రమం జరుగుతున్నది. 1984-85 ప్రొడక్షను వస్తుంది.

శ్రీ వెంకటరెడ్డి (తాడిపత్రి) : తాడిపత్రిలో ముడిసరుకు లేదని మంత్రిగారు అంటున్నారు. అక్కడ బాగా దొరుకుతుంది. అక్కడ 3 సిమెంటుఫ్యాక్టరీలు శాంక్షను చేసారు. కాని ఇప్పటికి పనికాలేదు. వాటిని కాన్సిల్ చేసి వెంటనే మినీసిమెంటు ఫ్యాక్టరీలు అయినా పెట్టడానికి ప్రయత్నం చేయాలని లోగడ నేను మంత్రిగారికి చెప్పాను. అయినా ఏమీ పని జరగలేదు. కాబట్టి మంత్రిగారు ఈ విషయంలో గట్టిగా చర్య తీసుకుంటారా ?

శ్రీ ఎమ్. బాగారెడ్డి : అచ్చట లైమ్ స్టోన్ డిపోజిట్సు లేవని నేను చెప్ప లేదు. మేజర్ సిమెంటు ఫాక్టరీకి చాలవని మేజర్ సిమెంటు ఫ్యాక్టరీస్‌కు బదులు మినీ సిమెంటు ఫ్యాక్టరీని పెట్టాలని కోరడం జరిగింది. మినీ సిమెంటు ఫ్యాక్టరీస్‌కు ఎన్ని అప్లికేషన్సు వచ్చినా మేము రికమెండు చేసి పంపిస్తున్నాము. ఐడిబిఐ వారి పాలసీ ఏమిటంటే మినీ సిమెంటు ఫ్యాక్టరీస్‌కు ఎంకరేజి చేయడంలేదు. వీటికి ఐడిబిఐ వారి ఫైనాన్సు దొరకడములేదు. ఫైనాన్సు దొరికేట్లు ఉంటే ఎవరు ముందుకు వచ్చినా ఇస్తాము.

శ్రీ కొరటాల సత్యనారాయణ (రేపల్లె) : సిమెంటు ఫ్యాక్టరీస్ పెట్టేప్పుడు ఆ భూములలో 50, 60 సంవత్సరాలనుంచి ఉంటున్న పేదవారిని తొలగిస్తున్నారు. ఇది చాలా దారుణమైన విషయం. పిడుగురాళ్ళలోని దుర్గా సిమెంటు ఫ్యాక్టరీకి ఎప్పటినుంచో సాగు చేసుకొంటున్న పేదవారిని తొలగించారు. కాబట్టి ఆ విధంగా తొలగించకుండా చర్యలు తీసుకుంటారా ?

శ్రీ ఎమ్. బాగారెడ్డి : నేను వారితో ఏకీభవిస్తున్నాను. వారు డిటెయిల్సు వ్రాసి పంపిస్తే చూస్తాను.

శ్రీ జి. సుందరరామయ్య : 1974లో తాడిపత్రి దానికి లైసెన్సు మంజూరు చేసారు. అప్పుడు అక్కడ రా మెటీరియల్ ఉందా లేదా అని ఆలోచించే చేసారు కదా. ఇప్పుడు అక్కడ రా మెటీరియల్ లేదని ఎంటర్‌ప్రిన్యూర్ చెబితే మినీ సిమెంటు ఫ్యాక్టరిని పెట్టాలనుకోవడం ఏమిటి ? అది ఏవిధంగా చేస్తున్నారు? అది అసలు స్క్రుటినైజు చేసారా లేదా ?

శ్రీ ఎమ్. బాగారెడ్డి : ప్రభుత్వం ఉద్దేశం ఏమిటంటే సిమెంటు ఫ్యాక్టరీ రావాలని అది మినీ సిమెంటుఫ్యాక్టరీ అని కాని మేజర్ సిమెంటుఫ్యాక్టరీ అని కాని కాదు. ఏది వచ్చినా ఎంప్లాయిమెంటు దొరుకుతుందని ప్రొడక్షను వస్తుందని ప్రభుత్వం ఉద్దేశం. వారు చెప్పిన విషయాలు నేను పరిశీలిస్తాను.

## L. A. Q. No. 43 (8901)

**Re : Sanction of Ex-gratia to a Ten year old girl who lost er right hand due to wrong injection in Nizamabad govt. Hospital.**

SRI A. MADAN MOHAN : (Minister for Health, Medical & Legislature) : Sir, I was myself not satisfied with the answer provided by the Secretariat and I asked them to make detail enquiry. So I request that question may be postponed and taken later.

شری محمد ابراھیم خان - کرنول ڈسٹرکٹ سے کتنی درخواستیں وصول ہوئیں اور کتنی منظور ہوئیں -

شری باگا ریڈی - کرنول ضلع میں دو پارٹیوں کو لائسنس دیا گیا ہے - ایک تو شری وی سوامی کیر آف ناگیا - اس کی کیپاسٹی (77) ہزار ٹن ہے - یعنے روز آنہ (۲۰۰) ٹن سیمنٹ تیار ہوگا - اس میں (۱۱۲) آدمی کام کرینگے اس کا نتیجہ یہ ہے -

SRI M. VENKAIAH NAIDU : Sir, when the Minister is not satisfied with the reply sent to him, he must send for the officials and discuss with them Otherwise we will be missing the opportunity. Let him call for the Officers. It is not about this particular question but in general. If every Minister says that he would not satisfy with the reply, it will be difficult to get the proper answer.

MR DY. SPEAKER : I can postpone the question on the request of the Member but not on the request of the Minister.

SRI A. MADAN MOHAN : Sir, I have no objection absolutely. In fact the file came to me yesterday evening. When I was going through the file, I was not satisfied with the type of answer that was put up. But I am prepared to answer even without the file.

SRI V. SHOBHANADREESWARA RAO : What is the use of answering when the Minister said that he himself was not satisfied with it.

شری سلطان صلاح الدین اویسی - مجھے میں نے پوسٹ پون کرنے کے لیے ریکوسٹ نہیں کیا آپ خود ریمارک کر رہے ہیں - اور کل پیپر میں آجائیگا -

శ్రీ ఎమ్. ఓంకార్ : మినిస్టరుగారు ఇచ్చిన వివరణ దృష్ట్యా ఇది పోస్టుపోన్ చేయడం మంచిదే. కాని ఇది మరల ఈ సెషనులోనే వచ్చేటట్లు చూడండి.

MR. DY. SPEAKER : Alright.

శ్రీ ఎమ్. ఓంకార్ : రిక్వెస్టు ఎవరిది అనేది అనవసరం. మినిష్టరుగారు ఇచ్చిన వివరణ దృష్ట్యా దీని వాయిదా వేయడం అవసరము. కాని ఈ సెషనులోనే దీనికి సమాధానం వచ్చేట్లు చూడండి.

SRI M. VENKAIAH NAIDU: The Minister says that he has received the reply.. but he was not satisfied. If the question is put for the reply just one day before the sitting of the House, we can understand. But it is a regular question. What has happened to this question? The Minister should probe into this and the C. M., may also kindly take a note about this.

నిన్న సాయంత్రం సమాధానం పంపించారని మంత్రిగారు అన్నారు. గత సెషనులో ఈ ప్రశ్న వేసారు. అంటే 3 మాసాలు అయింది. 3 మాసాల తరువాత నిన్న సమాధానం పంపించడమనేది మంచి సాంప్రదాయం కాదు. ఒక వారము రోజులు ముందు మంత్రిగారికి సమాధానం వస్తే వారు చదువుకొని చెప్పడానికి వీలౌతుంది. భవిష్యత్తులో ఈ విధంగా జరుగకుండా చూడండి. 329 క్రింద 74 క్రింద అయితే అప్పటికప్పుడు సమాధానాలు వస్తున్నాయి కదా.

SRI A. MADAN MOHAN: Sir by the time it has to be answered in the House, much water would have flown and they have to make uptodate...

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : అప్పుడు చెయ్యి తీసి ఉంటే ఇప్పుడు మెడ తీసివేశారా? ఏమిటి ?

SRI A. MADAN MOHAN: Sir, I said that "much water may flow"

## CONSTRUCTION OF OVER BRIDGE ON RAILWAY LINE BETWEEN KHAZIPET AND KADIPEKONDA.

44—

*8347-Q- Sri M. Jagannatham (Wardhannapet): Will the Minister for Roads and Buildings be pleased to state:

(a) whether the State Government have sent any proposals to the Railway Department for the construction of over bridges on the railway lines between (1) Khazipet to Kadipekonda and (2) Warangal Station to Sivanagar in Warangal Town;

(b) if so, whether the Railway Department has given its consent; and

(c) whether the construction work will be taken up?

SRI M MANIK RAO (Minister for Transport Roads & Buildings)

a) b) c) In respect of construction of over bridges on Railway lines between Khazipet and Kadipekonda no proposal is sent

to the Railways. In respect of construction of over bridge on Railway lines between Warangal Station to Sivanagar in Warangal town, the matter is under consideration of the Warangal Municipality.

8-50 a. m. శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట): ఇటువంటి పెద్ద బ్రిడ్జి నిర్మాణాన్ని మున్సిపాలిటీ చేపట్టగలుగుతుందా? సాధ్యం అవుతుందా? ఆ దృష్ట్యా ఇప్పటికైనా మన రోడ్డు భవనాలశాఖ ఇది కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తుందా? ఒకటి. రెండవది పోని మున్సిపాలిటీవారు ఎస్టిమేట్సు ఏమైనా తయారు చేసినారా? అవి ఏ పరిమితిలో ఉన్నాయి? అసలు లేవా? ఆ వివరాలు చెబుతారా?

శ్రీ ఎం. మాణిక్యరావు: గౌరవ మిత్రులు చెప్పినట్టు ఇది రోడ్సు అండ్ బిల్డింగ్సు డిపార్టు మెంటుకి సంబంధంలేదు. మున్సిపల్ లిమిట్సులో రైల్వే లైను ఉన్నప్పుడు లెవెలు క్రాస్ ఓవర్ బ్రిడ్జి అనేది మున్సిపాలిటీద్వారా అవుతుంది. రైల్వే పోర్షన్ రైల్వేకడుతుంది. సైడ్సులో మున్సిపాలిటీవారు కడతారు. దీనికి 24-6-77లో ఎస్టిమేటు చేస్తే 2.5 లాక్సు ఆ రోజుకు ఉంది. మున్సిపాలిటీలో డబ్బులేదని మేము తీసుకునే పరిస్థితిలేదని చెప్పి ఆరోజు చెప్పినాము. తరువాత మరల ప్రభుత్వము నుంచి తీసుకోవాలి అని అనుకుని ప్రపోజల్ పెడితే ఈ రోజు కొత్త ఎస్టిమే చేస్తే 6 5 లక్షలకు వచ్చింది. ఇప్పుడు మేము మున్సిపాలిటీ నుంచి మనవి చేశాం. As a Minister for Roads & Buildings, I cannot force the municipality.

మొన్ననే మున్సిపాలిటీ వరంగలు 11-3-82నాడువారు మీటింగులో నిర్ణయం చేసి జనరల్ మేనేజర్ సౌత్ సెంట్రల్ రైల్వేగారు వారు అడిగినారు మీరు 13000 కడితే ఆలోచన చేస్తామని అన్నాను డబ్బు కడతామని వారు అన్నారు.

శ్రీ కె. నరశింహారెడ్డి: ఇక్కడనుంచి భువనగిరికి ప్రయాణము చేయాలి అంటే 45నిమిషాలు పట్టేదానికి ఓవర్‌బ్రిడ్జి లేనందున ఒక గంట 45 నిమిషాలు పడుతున్నది. ఇదివరకు మంత్రిగారి దృష్టికి వచ్చింది. దానిమీద ఒవర్ బ్రిడ్జి ఎప్పుడు చేపడతారు?

SRI M. MANIK RAO: Sir, we have a phased programme. We have started Begumpet work and we are still trying to take Sanatnagar, as per the master Plan and allocation of funds. We are taking these works, step by step.

నేను దీనికన్న మొదలు కేంద్రప్రభుత్వం సౌత్ సెంట్రలు రైల్వేకి వ్రాశాను. వారు ఏమి అన్నారు అంటే స్టేజ్ వైజ్ ప్రోగ్రాములో

We will take up step by step.

ఉదాహరణకు హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషనులో ఉన్న బేగంపేట, సనత్‌నగరు they are on priority. We have taken up Begumpet and still we are trying to take up Sanatnagar.

ఇక్కడ స్టేటు గవర్నమెంటువారు ఏమి అంటున్నారు అంటే as per Master plan and allocation of funds, we are taking step by st p'

దీనిని తీసుకోవాలని మొదలు వ్రాసినాము. గౌరవ సభ్యులు చెప్పింది నిజం. కావాలండే దాని విషయంలో కేంద్ర ప్రభుత్వానికి మరల నేను వ్రాస్తాను.

శ్రీ ఎన్. ఎస్. ఎన్. రెడ్డి (విశాఖపట్టణము) : రైల్వే బ్రిడ్జి నిర్మాణము చేసేప్పుడు దానికిఅయ్యేఖర్చు మున్సిపాలిటీ ఎంత, రాష్ట్రప్రభుత్వము ఎంత, కేంద్ర ప్రభుత్వం ఎంతభరిస్తాయి తెలియజేస్తారా? అనేకచోట్ల ఈ ప్రమాదాలుజరుగుతున్నాయి కాబట్టి మన రాష్ట్రంలో కనీసం ఎక్కడైతే రైలుగేటులు కావాలో అక్కడ ఏర్పాటు చేయడానికి తగుచర్యలు తీసుకోడానికి మంత్రిగారు ఏమైనా ప్రయత్నం చేస్తారా? అర్జంటుగా రాష్ట్రి మొత్తము మీద ఎక్కడ ఓవర్ బ్రిడ్జిలు అవసరమున్నాయో అక్కడ వాటిని గురించి మంత్రిగారు ఏమి చర్య తీసుకుంటున్నారు?

శ్రీ ఎం. మాణిక్యంరావు : మొత్తం డిటేల్సు కావాలి అంటే ప్రత్యేక ప్రశ్న పంపితే ఇస్తాను.

శ్రీ ఎన్. ఎస్. ఎన్ రెడ్డి: ఇది చాలా సింపుల్ క్వశ్చన్. స్టేటుగవర్నమెంటు ఎంత భరిస్తుంది. సెంట్రల్ గవర్నమెంటు ఎంత భరిస్తుంది. మున్సిపాలిటీ ఎంత భరిస్తుంది. అని అడుగుతున్నాను.

శ్రీ ఎం. మాణిక్యంరావు : స్టేటు రైల్వే హైవేస్ డిఫరెంటు రేట్సు ఉన్నాయి. నేషనల్ హైవేస్ డిఫరెంటు రేట్సు ఉంటాయి. సింగిల్‌లైను డిఫరెంటు ఉంది. డబుల్‌లైను డిఫరంటు ఉంది వారు పెట్టుకునేది రైల్వేలైనుకి మాత్రమే. మిగతాది వారు ఏమీ చేయరు They are not even giving 1/4th. For their sharge of Rs. 28.00 lakhs, we have spent more than 1 crore of rupees.

శ్రీ ఎస్. చంద్రమవుళి (చీరాల) : చీరాలలో కారచేడు వద్ద ఒక బ్రిడ్జి కావాలి అని అన్నప్పుడు పురపాలకశాఖ మంత్రిగారు ఒక కోటి రూపాయలు అవుతుందని శలవు ఇచ్చారు. అట్లాంటి పరిస్థితిలో ఏ మున్సిపాలిటీకి కూడా దానిలో కొంతభాగము పెట్టుకుని వేసుకునేదానికి అవకాశం ఉండదు. అందుచేత రాష్ట్రంలో

అన్ని చోట్ల ఇలాంటి లెవెల్ క్రాసింగు దగ్గర ఒక రోజుకి కనీసం 400 వెహికిల్సు ట్రాఫిక్ ఉన్న ప్రాంతాలు సర్వేచేసి వాటికి ఫస్టు ఇంపార్టెన్సు ఇచ్చి వాటిమీద వంతెనలు నిర్మాణం చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎం. మాణిక్యరావు : ప్రశ్నకు నాకు ఇచ్చిన దానికి సమాధానం చెప్పినాను. వారు జనరల్‌గా చెబుతున్నారు.

శ్రీ కె. వరదారెడ్డి (జనగాం) : ఇప్పుడు మున్సిపల్ ప్రాంతంలో కొన్ని పి.డబ్లు.డి రోడ్డులు మున్సిపాలిటీనుంచి పోతున్నాయి. అటువంటిది ఒకటి జనగాంలో కావాలి. అటువంటిది ఇంతవరకు మన ప్రభుత్వం టేకప్ చేయలేదు. దయచేసి దానిని పూర్తి చేస్తారా ?

శ్రీ ఎం. మాణిక్యరావు : ఈరోజు ఉన్న పరిస్థితిలో డబ్బు సరిపోవడంలేదు ఎగ్జిస్టింగు రోడ్డులకు మెంటైయిను చేయడానికి డబ్బు సరిపోవడంలేదు. నేను మొదలుచెప్పినట్టు ఒక లక్ష, రెండు లక్షలు, 5 లక్షలు అక్కడ పాపులేషనుబట్టి ట్రాఫిక్ కూడా చూసి మేము తీసుకొంటాము.

## CREATION OF A. P. TODDY TAPPERS CORPORATION

45—

8900-(N)Q— SRI D. China Mallaiah (Indurthy) : Will the Minister for Excise be pleased to state ;

(a) whether it is a fact that the Government have decided to create A. P. Toddy Tappers Corporation ;

(b) if so, whether the Government have made any rules and regulations regarding the same; if so, the particulars thereof; and

(c) if not, whether the Government propose to constitute the Corporation in consultation with the opposition parties ?

MINISTER FOR EXCISE SRI Y. S. RAJASEKHARA REDDY :

a) No Sir.

b) Does not arise.

c) No Sir.

9-00 a. m. శ్రీ సి. హెచ్. విఠల్‌రెడ్డి : ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ ప్రాంతంలో గీత పారిశ్రామిక సంఘాల లక్ష్యాలు, ధ్యేయాలు యేవైతే ఉన్నాయో అవి నెరవేరడం లేదు. భూస్వాములకు గీత పారిశ్రామిక సంఘాలన్నీ అప్పగిస్తున్నారు. ఆంధ్ర

ప్రదేశ్‌లో కల్లు గీత కార్మిక సంఘాన్ని యేర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తిరిగి పరిశీలన చేసేందుకు పూనుకుంటారా? లేదా?

శ్రీ వై. ఎస్. రాజశేఖరరెడ్డి : ప్రభుత్వం యీ మిడిల్‌మేన్, యీ భూస్వామిక వర్గాలను తీసివేసే కార్యక్రమం యెప్పటినుంచియో మొదలు పెట్టింది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : మొన్నటిదాకా బాగాఉన్న కుర్రవాళ్లను సారాయిలోనికి దింపివేశారు.

**MR. DEPUTY SPEAKER : He is a Docter. He can look after himself. You don't worry.**

**( laughter )**

శ్రీ వై. ఎస్. రాజశేఖరరెడ్డి : ఈ వ్యాపారంలో మిడిల్‌మెన్‌ను తీసివేయడానికి ప్రభుత్వం ఒకవిధంగా చర్యలు తీసుకున్నది. ఇప్పుడు వారు సూచన చేసినట్లు కార్పొరేషన్‌ను పెడితే అదికూడా మరల యింకొక మిడిల్‌మెన్‌గా తయారయి దానికి చెర్మన్‌నువేసి దానికి ఓవర్‌హెడ్స్ విపరీతంగా పెంచి అది ఒక వైట్ ఎలిఫెంట్‌గా చేయడానికి ప్రభుత్వం యిష్టపడదు. వారు అన్నట్లు గీత పనివారి యొక్క రైట్స్, వారి యింటెరెస్ట్ ప్రొటెక్ట్‌చేయడానికి ప్రభుత్వం తగిన విధంగా తీసుకుంటుంది. దీనిలో భాగంగా యీ తాడీటేపర్ కోఆపరేటివ్ సొసైటీస్ అయితేనేమి, ట్రీఫర్ టేపర్ అయితేనేమి చాలా విరివిగా ఇవ్వడం జరుగుతోంది. ఈనాడు ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో ట్రీస్ ఎలొకేషన్‌లో అయితేనేమి, ప్రభుత్వం నంబర్ ఆఫ్‌షాప్స్ ఇటువంటి కోఆపరేటివ్ సొసైటీకి ఇచ్చినవాటిలో అయితేనేమి అవి యెక్కువగా ఉంటున్నాయి కాబట్టి మేము డైరెక్ట్‌గా టేపర్స్‌ను ఎంకరేజ్ చేసే పద్ధతిని నిర్వహిస్తున్నామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకరేకల్) : మంత్రిగారు యీ ప్రశ్న యొక్క భావాన్ని తగినవిధంగా అర్థం చేసుకోలేదేమో అనిపిస్తున్నది. ఎందుచేతనంటే యీ అడిగిన ఉద్దేశ్యం యేమిటంటే యీ గీత కార్మికులకొరకు ఒక కార్పొరేషన్‌ను దీనికొరకు యేర్పాటు చేయాలన్నప్పుడు తాటి, యీత సంపదమీద వచ్చేటటువంటి నార కాని, కమ్మలు కాని దీనితో బుట్టలు అల్లడానికి వీలుఉంది. అదే విధంగా కల్లుకు యిప్పుడు ఉండే పద్ధతిలో కాకుండా కొంత రీసెర్చి చేసి పానీయంగా మార్చి, యెందుచేతనంటే యిప్పుడెన్నో పానీయాలు అమ్ముడవుతున్నాయి. ఆ విధంగా అమ్ముడయి భవిష్యత్తులో ఒకవేళ నిషేధం వచ్చినా తట్టుకొనేవిధంగా ఉండేందుకు యీ గీత కార్మికులు వృత్తులు చెడిపోకుండా ఉండేదానికి కార్పొరేషన్ కావాలనేది యీ ప్రశ్న ఉద్దేశ్యం. దీనికి ప్రభుత్వం యేమైనా ప్రయత్నం చేస్తుందా? అంటే

వారేమన్నారంటే అటువంటిది యేమీ లేదు అన్నారు. ఇది కల్లు గీత వరకే కాదు తాటి యీత సంపదను మొత్తంగా ఉపయోగంలో పెట్టి గీత కార్మికులు అందరికీ పని కల్పించే పథంగా ఉంచడానికి యీ కార్పొరేషన్ అన్నది ఉద్దేశించబడింది. అటువంటి కార్పొరేషన్ యిక ముందు అయినా యేర్పాటుచేయడానికి ప్రయత్నం చేస్తుందా? అట్లాగే గీత ఆదాయం నుంచి 10 పర్సెంటు గీత కార్మికుల సంక్షేమం పైన ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం పూనుకుంటుందా?

శ్రీ వై. ఎస్. రాజశేఖరరెడ్డి : వారు చెప్పిన పనులు అన్నీ చేయడానికి ఖాదీ అండ్ విలేజ్ యిండస్ట్రీస్ కమీషన్ చూస్తోంది. ఇప్పుడు we don't want to encroach into their work.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు (వుయ్యూరు) : మంత్రిగారు సమాధానంలో మిడిల్ మెన్‌ను ఎలిమినేట్ చేయడానికి ప్రభుత్వం చర్యలుతీసుకుంటుందని అన్నారు. వాస్తవానికి లక్షలకు లక్షలు రూపాయలు అది నల్ల డబ్బు కానివ్వండి తెల్ల డబ్బు కానివ్వండి దానిని తీసుకువచ్చి పెట్టుబడి పెట్టకలిగినటువంటి వారిని మాత్రమే యీ వ్యాపారంలో ప్రవేశించడానికి అవకాశం యిచ్చిన గ్రూప్ ఆక్షన్ పద్ధతి ప్రకారంగా పెడుతున్నారు. దానివల్ల తరతరాలుగా మియర్‌వేజ్ ఎర్నర్స్ అవుతున్నారు. తన కాళ్ళమీద నిలబడి బ్రతకకల్గి యిండివిడ్యువల్ వ్యాపారం చేసుకోగలిగిన స్థితి నుంచి దానిసగామారిపోయినారు. కాబట్టి యిప్పటికి సామ్యవాదం ని లేక యింకొక ఆబ్జక్ట్‌గా పెట్టుకొన్న యీ ప్రభుత్వం తాలూకాలకు గ్రూప్ పద్ధతి పెట్టి లక్షలకు లక్షలు రూపాయాలు డిపాజిట్ చేయవలసిన మౌళికమైన విధానంలో మార్పు తెచ్చి ఒక విలేజ్‌ను యూనిట్‌గా తీసుకొని దీనికి వేలం పెట్టడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ వై. ఎస్. రాజశేఖరరెడ్డి : గౌరవసభ్యులు అడిగిన ప్రశ్న వేరే ప్రశ్నకు సంబంధించింది. అది అరెక్ షాప్స్‌కు సంబంధించింది. తాడిషాప్స్‌వరకు అవిధమైన పాలసీలు చేయడంలేదు. దానికి కావలసినస్తే వేరేప్రశ్న వేయవలసిందిగ కోరుతున్నాను.

శ్రీ జి. లచ్చన్న (సోమ్‌పేట) : మంత్రిగారు అది అరెక్‌కు సంబంధించింది, తాడి షాప్స్‌కు వర్తించదని అన్నారు. వారు యీ శాఖను కొత్తగా తీసుకున్నారు కాబట్టి దీని వివరాలు వారికి పూర్తిగా తెలియకపోవచ్చును అనుకుంటాను. ఇప్పుడు మద్య దళారీలను ఎలిమినేట్ చేస్తామన్నపాలసీ ప్రభుత్వం డిక్లేర్‌చేసింది. గీతవారికి కల్లు అమ్మకానికి మధ్య దళారీ ను లేకుండా చేస్తామని చెప్పారు. కాని కల్లు దుకాణాలకు, కొన్ని చోట్ల సారా కొట్లు తాలూకాలో వేలం పాట గత సంవత్సరం జరిగింది. ఈ సంవత్సరంకూడా జరుగుతోంది. కాని మంత్రిగారు చేసిన ప్రాతిపదిక మీద కల్లు దుకాణాలు మున్సిపాలిటీస్‌లో, పారిశ్రామిక కేంద్రాలలో ఉన్న గ్రామాలలో కనీసం కోఆపరేటివ్ సొసైటీలు ప్రతిచోట యేర్పాటుచేసి మధ్యదళారీలను లేకుండా అమలుపరచి, వారికి గుత్తకు యిస్తామన్నది ప్రభుత్వం చెప్పగల్గుతుందా?

శ్రీ వై. ఎస్. రాజశేఖరరెడ్డి : ఈ తాడీ టపర్ కోపరేటివ్ సొసైటీస్‌ను ప్రభుత్వం ఎన్ రేజ్ చేస్తోంది. ఈ టి.సి ఎస్ 1980-81లో 5,536 పని చేస్తే 1981-82లో 6 4-0 టి.సి.ఎస్‌లు పనిచేస్తున్నాయి. అట్లాగే యీ సంవత్సరం టూ షాప్స్ 1,110ఉంటే పోయిన సంవత్సరం 879 షాప్స్‌ఉన్నాయి. అదేవిధంగా ప్రయివేట్ తాడీషాప్స్ అంటే మామూలుగా ఆక్షన్ వేసే తాడీషాప్స్ మొత్తం అన్నీ కలిపి దాదాపు 7 690 షాప్స్ టి. సి ఎస్ కాని ట్రీ ఫర్ టేపర్స్ కాని చేసినాము. కాని 4 882 తాడీ షాప్స్ ప్రయివేటు ఆక్షనర్స్ చేతిలో ఉన్నాయి.

శ్రీ ఎం. ఓంకార్ : అడిగింది ఒకటి చెప్పేదిమరొకటి. అయితే దీనికి మున్సిపాలిటీలలోను, పెద్ద పట్టణాలలోను గ్రూపు పద్ధతి ఉన్నది కదా, దీనిని విడగొట్టి టాడీ టేపర్స్‌కు యిస్తారా?

(సమాధానం లేదు)

శ్రీ గౌతు లచ్చన్న : యీ సారా దుకాణాలు తాలూకా పాలసీ వేలం వేయడం జరిగిందని మనవిచేస్తున్నాము. ఉదాహరణకు ఏలూరు తాలూకాలో సారా షాపులు పాడినవారు కల్లు దుకాణాలుకూడా కొన్ని పెట్టుకొని కల్లుగీసే వారికి లైసెన్సులు యివ్వకుండా ప్రభుత్వ అ కారులు తిప్పుతున్నారు. ముఖ్యమంత్రి గారికి మనవిచేసేదేమిటంటే యిప్పుడు వారు చెప్పిన డిక్లేర్డ్ పాలసీ ప్రకారం మేము మెమోరాండం తీసుకొని వెళ్ళేప్పటికి వారు కేంప్‌లో ఉన్నారు. ఆమెమోరాండం ముఖ్యమంత్రిగారికి అంది ఉంటుందని అనుకుంటున్నాము. అందువల్ల వారు చెప్పిన సూత్ర ప్రాతిపదిక ప్రకారం యింత ఎంకరేజ్ చేసినాము. అంత ఎంకరేజ్ చేసినామని చెప్పడంకాదు. కల్లు కొట్లు వేలంపాట పెట్టము అని చెప్పగలరా? దయచేసి యిన్ని సొసైటీలు పెట్టినాము అన్ని సొసైటీలు పెట్టినాము, అన్నదికాకుండా పాలసీ బేస్ మీద సొసైటీకి కాని, ట్రీ ఫర్ టేపర్‌కు కాని యిస్తామని, వేలంవేయము అని చెబితే బాగుంటుంది. "మేము చెప్పేది ఒకటి, చేసేది మరొకటి అని"చెబితే తగవే లేదు కదా.

శ్రీ వై.ఎస్. రాజశేఖరరెడ్డి : వారు వేరే విధంగా యింటర్‌ప్రెట్ చేయవలసిన అవసరంలేదు. ఎంకరేజ్ చేస్తున్నాము.

శ్రీ గౌతు లచ్చన్న : ఎంకరేజ్ చేయడంకాదు. మధ్య దళారీలను తీసివేస్తామని ఎంకరేజ్ చేస్తామని చెప్పడం యేమి అవసరం.

శ్రీ వై.ఎస్. రాజశేఖరరెడ్డి : టి.సి.ఎస్‌ను, ట్రీ ఫర్ టేపర్స్‌ను ప్రభుత్వం ఎంకరేజ్ చేస్తోంది. అంతేకాని ఉన్నటు ఉండి మొత్తం ప్రయివేటు అక్షనర్స్‌ను పూర్తిగా తీసివేస్తుందా అంటే ప్రభుత్వం అందుకు సిద్ధంగాలేదు.

శ్రీ గౌతు లచ్చన్న : "మేము చెప్పిన దానికి చేసినదానికి యేమి సందర్భం ఉండదు. మేము సిద్ధాంతాలు చెబుతాము, మేము చేసింది రాద్ధాంతం" అని చెబితే పోతుంది కదా

శ్రీ వై.ఎస్. రాజశేఖరరెడ్డి : వారు వేరేవిధంగా యింటర్‌ప్రెట్ చేయవలసిన అవసరంలేదు ఎంకరేజ్ చేస్తున్నాము. గ్రాడ్యువల్‌గా చేస్తున్నాము. ఒకేసారి మధ్య దళారీలను తీసివేయాలంటే ప్రభుత్వం తీసివేయదలచుకోలేదని మనవి చేస్తున్నాను.

9-10 a.m. శ్రీ గౌతు లచ్చన్న : మేము వేలముపాటలు వేయడంతప్ప, సొసైటీలకు యివ్వదలచుకోలేదని మంత్రిగారు అంటున్నారు. అందుకు ముఖ్యమంత్రిగారు ఒప్పుకుంటారా ?

శ్రీ వై. ఎస్. రాజశేఖరరెడ్డి : తమరు విపరీత అర్థాలుతీసి చెప్పవద్దు. నేను చెప్పింది ఒకటి అయితే, తమరు మరొకవిధంగా అంటున్నారు.

శ్రీ గౌతు లచ్చన్న : మీరు చెప్పిందే నేను చెబుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ : అధ్యక్షా, పాయింటాఫ్‌ఆర్డరు. ఇదివరలో ఈ సమస్యను ఈ శాసనసభలో అనేక సందర్భాలలో చర్చించినపుడు, ఈ సారా కాంట్రాక్టర్లు మామూళ్ళు తీసుకొని, కల్లును అమ్మించకుండాచేసి, గీతకార్మికుల పొట్ట కొడుతూ తమ సారా వ్యాపారాన్ని వృద్ధిచేసుకొంటున్నారు, ఈ పద్ధతిని రద్దుచేయవలెను, గీత కార్మికులున్న ప్రతిచోట సొసైటీలను మాత్రమే పెట్టాలి, పబ్లిక్ ఆక్షన్ వుండకూడదు అని అన్నపుడు, మా పాలసీ అదేనని అప్పటి మంత్రిగా వున్న రంగారెడ్డి గారి హయాములో చెప్పారు. తరువాత అంజయ్యగారి హయాములో అదే చెబుతూ వచ్చారు. ఇపుడు మంత్రిగారు ఏమంటున్నారంటే ఇపుడువేలమువేసి పబ్లిక్‌ఆక్షన్‌లో ప్రయివేటు కంట్రాక్టర్లకు యివ్వడానికి మొత్తానికి మొత్తాన్ని రద్దు చేయటానికి మా ప్రభుత్వము సిద్ధంగాలేదని మంత్రిగారు అంటున్నారు. ఈ రెండిటిమధ్య వున్న కాంట్రాడిక్షన్‌లో ప్రభుత్వముయొక్క లేటెస్ట్ పాలసీ ఏమిటి ? ప్రయివేటు కాంట్రాక్ట్ సిస్టాన్ని కొనసాగించడమే ప్రభుత్వము యొక్క లేటెస్ట్ పాలసీనా? లేక వున్నటు వంటి ప్రయివేటు కాంట్రాక్టరు సిస్టాన్ని మొత్తానికి మొత్తాన్ని రద్దుచేసి, అంతటా కూడా ట్రీ హార్ టాపర్ పద్ధతిలో వున్నారా లేక కోపరేటివ్ సొసైటీలను పెట్ట గీత కార్మికులను అదుకోవడమా ఏది మీ పాలసీ చెప్పండి. ఇది నా పాయింటాప్ ఆర్డరు.

శ్రీ వై.ఎస్. రాజశేఖరరెడ్డి : ఇదివరకు నేను అన్నట్లుగా వీలున్నచోట టి.ఎఫ్.టి. సీసను గాని, టాపర్స్ కోపరేటివ్ సొసైటీస్‌గాని, ఎంకరేజ్ చేస్తున్నాము.

వీలులేనిచోట ఆక్షన్‌కోసము పోతున్నాము. దానికి కొన్ని గైడు లైన్సున్నాయి. వాటి ప్రకారము ఫాలో అవుతున్నాము.

శ్రీ గౌతు లచ్చన్న : వీలున్నచోట అంటే ఏది? ఏ కండిషన్స్ వుంటే వీలుందని అంటారు, ఏ కండిషన్స్ లేకపోతే వీలులేదని అంటారు?

శ్రీ వై.ఎస్. రాజశేఖరరెడ్డి : సపరేట్ ప్రశ్న వేయండి.

శ్రీ గౌతు లచ్చన్న : అధ్యక్షా తమరు మా రెస్క్యూకు రావాలి.

శ్రీ నారాయణరెడ్డి : కార్పొరేషన్ ఏర్పాటు చేస్తారాయని ప్రశ్నలో వుంది. మరి గీత కార్మికులకు ఇస్తారా? వారికిస్తారా? వీరికిస్తారా అది ఇది అని మాట్లాడుతున్నారు. మాకేమీ అర్థము కాలేదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి (కమలాపూర్) : మంత్రిగారు క్యాబినెట్ పాలసీకి విరుద్ధంగా స్టేట్‌మెంట్ చేశారు. దాన్ని తదుపరి మీ చాంబరులో డిస్కస్ చేయ దలచుకొన్నాము. రెండవది రాష్ట్రములో 49 వేల గ్రామాలున్నాయి. అందులో 6వేల గ్రామాలకు కోపరేటివ్ సొసైటీలను యిచ్చామని చెప్పారు. మిగతా గ్రామాల సంగతి ఏమిటి? కోపరేటివ్ సొసైటీలు ఫారం అయినతరువాత 2-3 సంవత్సరాలలో అవి గుత్తాపెట్టుబడిదార్లచే రద్దుచేయబడి, మరల ఆక్షన్‌లో పాపులా పాట పాడుతున్నారు. ఈ రాష్ట్రములో అటువంటివి ఎన్ని వున్నాయి? సారానేమో రవీంద్ర చౌదరికి యిచ్చారు కల్లు మాత్రము మంత్రిగారు గుత్తాపెట్టుబడిదార్లకు యిచ్చారు. రాష్ట్రములో ఈ వృత్తిమీద బ్రతికేవాళ్ళ బ్రతుకులు ఏమి కావాలి? పెద్దవాళ్ళమీద కనికరముంటే ముఖ్యమంత్రిగారు ఇంటర్‌విన్‌అయి, సమాధానము చెప్పాలి.

శ్రీ వై.ఎస్. రాజశేఖరరెడ్డి : దయచేసి విపరీతంగా అర్థము చేసుకోనద్దని కోరుతున్నాను. నేను మొట్టమొదటనుండి చెప్పేది ఏమిటంటే వీలున్నచోటల్లా ప్రభుత్వము ఖచ్చితంగా టి.టి.సీ.స్‌ను, ఎంకరేజ్‌చేస్తున్నదని చెప్పాను. ఈ సంవత్సరము అందులో ఒకభాగంగా ఇంతకుముందు సంవత్సరముల్లో లేని విధంగా 3వ గ్రేడు మునిసిపాలిటీలకు కూడా ఈ సొసైటీలను వర్తింపచేశాము. అదేవిధంగా వీలున్నచోట తొందరగా యింకా ఈపాలసీని ఎక్కువచోట్లకు తీసుకొని పోవలెనని ప్రభుత్వ ఉద్దేశము. ఎటువంటి పరిస్థితిలోను మధ్యదళారుల చేతుల్లో పెట్టదలచుకో లేదని మనవి చేస్తున్నాను

శ్రీ పి. శ్రీరామమూర్తి (ఆముదాలవలస) : కోపరేటివ్‌సొసైటీలకు యిస్తున్నామని మంత్రిగారన్నారు. ఆక్చుపల్‌గా ఆముదాలవలసలో గీతకార్మికుల కోపరేటివ్ సొసైటీ వుంది. అందులో 30మంది వుంటే, 20మంది చచ్చిపోయినవారున్నారు. మిగిలిన 10 మంది వున్నారో లేదో కూడా తెలియదు ఆఊరిలో. లేనివారి పేర్లమీద

ఎవరో ఒకరు బినామీ ట్రాన్సాక్షన్స్ మీద సొసైటీని నడుపుతూ, అమాయకులైన గీత కార్మికులకు అన్యాయము చేస్తున్నారు. అందుచే కార్పొరేషన్ పెట్టినచో నిరుద్యోగ సమస్య సాల్వు అవుతుంది. పొలిటికల్ వాళ్ళకు గాని, నాన్ పొలిటికల్ వాళ్ళకుగాని ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయి. కాబట్టి కార్పొరేషన్ పెట్టుటకు మంత్రిగారు ఆలోచన చేస్తారా ?

శ్రీ వై.ఎస్. రాజశేఖరరెడ్డి : ఎక్కడయినా స్పెసిఫిక్ కంప్లయింట్స్ వుంటే కోపరేటివ్ సొసైటీలు సరిగ్గా పనిచేయడంలేదని, కేవలము బినామీ సొసైటీలుగానే వుంటున్నాయని గౌరవసభ్యులు నాదృష్టికి తెస్తే తప్పక తగిన చర్య తీసుకొంటాను.

శ్రీ బి. నిరంజనరావు : మునిసిపల్ ఏరియా నుండి 5 కిలోమీటర్ల లోపల వున్న చెట్లను కోపరేటివ్ సొసైటీలకుగాని, ట్రీ ఫార్ టాపర్స్‌కుగాని ఇవ్వాలిగాని ఆక్షన్ పెడుతున్నారు. ఇది చాలా అన్యాయము. రద్దుచేసి వాళ్ళకు ఇప్పిస్తారా ?

శ్రీ వై. ఎస్. రాజశేఖరరెడ్డి : పరిశీలిస్తాము.

శ్రీ సి హెచ్. విఠల్‌రెడ్డి: ఈ ప్రశ్న చూడండి. అర్థము వేరేవిధంగా వుంది. ఈ ప్రశ్న వేరేవిధంగా వుంది. రాష్ట్రములో 75 పర్సెంట్ గీత కార్మిక సంఘాలు మిడిల్‌మ్యాన్ చేతిలో వున్నాయి. కాబట్టి మిడిల్‌మ్యాన్ చేతిలోనుండి వాళ్ళను విముక్తి చేయడానికి రాష్ట్ర స్థాయిలో కల్లు గీత కార్మిక సంఘాలను ఏర్పాటు చేసి ఇందులో ప్రతిపక్ష సభ్యులను వేసి, చట్టబద్ధంగా కమిటీలను ఏర్పాటు చేయటానికి ప్రభుత్వము ఆలోచిస్తుందా ? అనేది ప్రశ్న. ఈ ప్రశ్న వివిధ పద్ధతులలో పోతున్నది. కాబట్టి ముఖ్యమంత్రిగారు జోక్యము తీసుకొని ఈ ప్రశ్నకు సమాధానము చెబితే బాగుంటుంది.

శ్రీ వై. ఎస్. రాజశేఖరరెడ్డి : దానిని గురించి మొట్ట మొదటనే మెయిన్ ప్రశ్నకు చెప్పాను.

శ్రీ సి. హెచ్. విఠల్‌రెడ్డి : మిడిల్‌మాన్‌ను తీసివేస్తామని చెప్పారు కదా.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు : మీ ప్రశ్నకు సమాధానమిచ్చారు.

శ్రీ ఎస్. విజయరామరాజు : గీత కార్మికులకు మిడిల్ మ్యాన్ వద్ద నుండి వాళ్ళకు అన్యాయము జరగకుండా వారిని కాపాడడానికి కార్పొరేషన్ పెట్టాలని వారి ఉద్దేశ్యంగా కనబడుతున్నది. ఇది మంచిది కాదు. ఎందుకనగా ఇపుడు గిరిజన కార్పొరేషన్ వుంది. అది పెద్ద దళారీలకు గురై, దోపిడీలు ప్రారంభమయినాయి. కాబట్టి, ఏదయినా పెట్టండికాని, కార్పొరేషన్ మాదిరి పెద్దదళారీలుచేరి, గీతకార్మికుల నోరు కొడతారు. కాబట్టి ఈ సూచనను పరిశీలిస్తారా ?

శ్రీ వై. ఎస్. రాజశేఖరరెడ్డి : పరిశీలన చేస్తాము.

శ్రీ గౌతు లచ్చన్న : ఇది చాలా సీరియస్ ఇష్యూ. కార్పొరేషన్ అంటే కరప్షన్‌తప్ప మరేమీకాదని కాంగ్రెసు అభ్యర్థికూడా అంటున్నారు. సంతోషము. ఇది చాలా ముఖ్యమైన విషయం. ముఖ్య మంత్రిగారికి మొన్న మేము మెమొరాండం యిచ్చాము. పాలసీ గురించి అర్ధ గంట చర్చించుటకు అనుమతి యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ మిష్టర్ డిప్యూటీ స్పీకర్ : వ్రాతమూలకంగా యివ్వండి.

శ్రీ గౌతు లచ్చన్న : అలాగే.

## INCREASING OF PRODUCTION OF ALCOHOL IN THE STATE

46—

*8145-Q—Sarvasri N. Raghava Reddy (Nakrekal), A. Lakshminarayana (Miryulaguda) and Smt. M. Swarajyam (Thungathurthy :- Will the Minister for Excise be pleased to state ;

(a) The quantity of alcohol being Manufactured in the State at present ;

(b) the various purposes for which it is allowed to be utilised by the Government together with the quantity allowed for each purpose ;

(c) the requirements of the State in this regard ; and

(d) the steps being taken to increase the production, keeping in view the requirements of the State ?

శ్రీ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :

(ఎ) రాష్ట్రంలో 1981-82 ఆల్కహాలు సంవత్సరంలో 644 లక్షల లీటర్ల ఆల్కహాలు ఉత్పత్తికాగలదని అంచనావేయబడింది.

(బి) 1981-82 సంవత్సరానికి అంచనావేసిన ఉత్పత్తిలో 644 లక్షల లీటర్లలో 335లక్షల లీటర్లు సారాయి తయారుచేయుటకు ప్రత్యేకించబడింది. మిగిలిన 309 లక్షల లీటర్ల ఆల్కహాలు రాష్ట్రంలోని పారిశ్రామిక యూనిట్లకు పంపిణీ చేయుటకు అందుబాటులో ఉంటున్నది.

(సి) సారాయి తయారుచేయుటకు 1981-82 సంవత్సరానికి 335 లక్షల లీటర్ల ఆల్కహాలు అవసరంకాగా, పారిశ్రామిక యూనిట్లకు కేటాయింపు నిమిత్తం 456 లక్షల లీటర్లు అవసరమవుతుంది.

(డి) రాష్ట్రంలో ఆల్కహాలు ఉత్పత్తిని పెంచటానికి ప్రభుత్వం ఈ క్రింది చర్యలు తీసుకొన్నది.

(1) బెల్లం మడ్డిని తగినవిధంగా నిల్వచేసి పూర్తిగా డిస్టలరీలకు అందుటకు వీలుగా ఖండసారీ యూనిట్లలో ఎక్సైజు సిబ్బందిని నియమించడం జరిగింది.

(2) రాష్ట్రం వెలుపలినుండి బెల్లం మడ్డిని దిగుమతి చేసుకొనుటకు ఆక్షేపణ లేదంటూ ధ్రువపత్రాలు విరివిగా డిస్టలరీలకు ఇవ్వబడ్డాయి.

(3) బెల్లం మడ్డిని, రెక్టిఫైడ్ స్పిరిటును అంతర్ రాష్ట్రకేటాయింపుల క్రింద కేటాయించవలసిందని భారతప్రభుత్వాన్ని కోరడమైనది.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి : ఈ ఆల్కహాలు లక్ష లీటర్లు పైన తక్కువగా రాష్ట్ర అవసరాలకు ఉన్నట్లు తేలుతున్నది. ఈ లక్ష టన్నులను మనరాష్ట్రములోనే ఉత్పత్తి
9-20 a.m. చేయడానికి గాను మనం యీ ఆల్కహాలు ఉత్పత్తి విషయంలో స్వయం సమృద్ధిని సాధించుటకుగాను ప్రభుత్వం ఏమి ప్రయత్నంచేస్తున్నది? ఈ ఆల్కహాల యితర రాష్ట్రాలనుంచి కొనుగోలుచేయడంజరుగుతోంది. అట్లా కొనుగోలు చేసేకన్నా మన రాష్ట్రంలోనే యితర పద్ధతుల ద్వారా దీనిని ఉత్పత్తిచేయడానికి ప్రభుత్వం ఏమీ చర్యలు తీసుకుంటుంది?

శ్రీ వై. ఎస్. రాజశేఖరరెడ్డి : గౌరవ సభ్యులు చెప్పినట్లు మన రాష్ట్ర అవసరాలకన్నా తక్కువ ఆల్కహాలు లక్ష లీటర్లుకాదు. అది పంద లక్షల లీటర్లు తక్కువ ఉంది. దానిని ఇంప్రూవ్ చేయడానికిగాను రాష్ట్రంలో షుగర్ ఇండస్ట్రీస్ ఎక్కువచేస్తే ఆల్కహాలు కూడా ఎక్కువ ఉత్పత్తిఅవుతుంది కాబట్టి యీ షుగర్ ఇండస్ట్రీని అభివృద్ధి చేయాలనే కార్యక్రమం ఉంది. తరువాత యీ ఆల్కహాలును మెలాసిస్ ద్వారానే కాకుండా వేరే యితర మార్గా-ద్వారా ఉత్పత్తి చేయడానికి మార్గాలను అన్వేషించడం జరుగుతోంది అది ఏకనామికల్ గా వయబుల్ గాఉండేట్లు స్కీములు తయారుచేసి సెంట్రల్ గవర్నమెంటువారి పర్మిషన్ కొరకు పంపడం జరిగింది. ఈ సంవత్సరం పందలక్షల లీటర్లు ఆల్కహాల్ కొరతను అధిగమించ వచ్చు. ఐ. డి. పి. ఎల్. కంపెనీ వారు, సెరీన్ కంపెనీ వారు యీ ఆల్కహాల్ వాడకం తక్కువ చేస్తున్నారు కాబట్టి యీ కొరత యీసంవత్సరం ఉండదు.

It depends upon availability of molasis. Availability of molasses will depend on seasonal conditions and the growth of sugarcane.

ఇంతేకాకుండా మొలాసిస్ నుండి ఆల్కాహాలు తీయడమే కాకుండా ఇతర మార్గాలపై యీ ఆల్కాహాలు తీస్తే ఎకనామికల్‌గా వయబుల్ అనిపించడంలేదు. ఆ విధంగా ఆల్కాహాలు తయారుచేస్తే ఇండస్ట్రీస్‌కు ఎకనామికల్‌గా ఉండదు. ఆల్కాహాలు రేటు పెంచే అవకాశము ఉండదేమో.

ఒక గౌరవసభ్యుడు: డిస్టలరీస్‌నుంచి ఆల్కాహాలు దొంగతనంగా రవాణా అవుతున్న విషయం మంత్రిగారికి తెలుసు. మొలాసిస్ వారికి యివ్వడంమూలంగా టన్నుకు యింత ఆల్కాహాలు ఉత్పత్తి అవ్వాలి. ఆ ప్రకారంగా యీ డిస్టలరీస్‌లో ఉత్పత్తి అవుతున్నదీ లేదీ పరిశీలన చేయిస్తున్నారా?

శ్రీ వై. ఎస్. రాజశేఖరరెడ్డి: దానిని చెక్‌చేయడానికి ఖచ్చితమైన సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నాము. ప్రతి సంవత్సరం ఫ్యాక్టరీలలో ఎంత క్రషింగ్ అయినదీ, ఆ క్రషింగ్ అయిన తరువాత ఎంత మొలాసిస్ వచ్చిందీ చెక్‌చేయడం జరుగుతోంది. ఎక్కడయినా లోపాలుఉంటే తగిన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుంది. గౌరవ సభ్యులకు దృష్టికింకా ఏమైనా లోపాలు తెలిస్తే అవి మా దృష్టికి తీసుకురావచ్చును.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు: షుగర్ ఫ్యాక్టరీలకు గవర్నమెంటు అరక్ కేస్ నుంచి ఇండస్ట్రియల్ పర్‌పస్‌కొరకు తీసుకునేదానికి ప్రయిసెస్ విషయంలో తేడా ఉంటున్నది. అది చాలాతక్కువ ఉంటుంది. అరక్ రేటు లీటరుకు 20,25 వరకూ వెడుతున్నది. ఇండస్ట్రియల్ ఆల్కాహాలు బ్లాక్ మార్కెటులో అమ్ముకుంటున్నారు. షుగర్‌ఫ్యాక్టరీస్‌కు తక్కువరేటు యివ్వడంవల్ల చెరకు పండించే రైతులకు తగినంత ధర ఫ్యాక్టరీలవారు యివ్వలేకపోతున్నారు కాబట్టి దీనిని దృష్టిలో పెట్టుకొని ఆల్కాహాలు ప్రయిస్‌గాని, లేక మొలాసిస్ ప్రయిస్‌గాని పెంచి కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలకు లాభం కలుగజేస్తే బాగుంటుంది. ఎందువల్లనంటే యీ కోపరేటివ్ షుగర్‌ఫ్యాక్టరీలు రాష్ట్రంలో చాలా ఉన్నాయి. అవన్నీకూడా చాలా నష్టాలతో నడుస్తున్నాయి. రైతులకు ఎక్కువ ధరలు యిచ్చేందుకుగాను ఆల్కాహాలు రేటుగాని, మొలాసిస్ రేటుగాని పెంచితే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే తగు నిర్ణయం తీసుకుంటుందా?

శ్రీ వై. ఎస్. రాజశేఖరరెడ్డి: గౌరవసభ్యులు చెప్పిన విధంగా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. వీలయినంత త్వరలో దానిగురించి నిర్ణయాలు తీసుకోవాలని దృఢనిశ్చయంతో ప్రభుత్వం ఉందని మనవిచేస్తున్నాను.

## UNDER GROUND DRAINAGE IN TWIN CITIES

47—

*8599-Q—Sri M. Omkar (Narsampet) : Will the Minister for Municipal Administration be pleased to state :

(a) whether it is a fact that under ground drainage in the twin cities has come to a state of irrepairable condition due to the destruction of tunnels and pipe lines ;

(b) whether it is also a fact that under ground drinking water pipe lines are frequently damaged due to stagnation and storage of drain water leading to contamination of drinking water;

(c) if so, the reasons for bad maintenance of drainage sytsem; and

(d) whether is any proposal to constitute a Committee to examine and suggest the ways for the improvement of drainage system?

మునిసిపల్ పరిపాలన శాఖామంత్రిణి (శ్రీమతి సరోజిని పుల్లారెడ్డి) :

(ఎ) లేదండీ.

(బి) లేదండీ

(సి) ఈ ప్రశ్నకు తావులేదు

(డి) జంటనగరాలలో మురికి నీటి పారుదల విధానాన్ని, అందుకు సంబంధించిన పనులను నకరించడంకోసం హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి ప్రతిపాదనలు సమర్పించారు. ఇందువల్ల 40.00 లక్షల జనాభాకు సౌకర్యం కలుగుతుంది. ఇది 2001 నాటికి పూర్తికాగలదు. దీనికి రూ, 75 00 కోట్లు అంచనా వ్యయమవుతుంది. ఆ పథకాన్ని ఈ దిగువ తెలియజేసిన విధంగా మూడు దశలలో అమలు జరపడానికి సంకల్పించడం జరిగింది.

1వ దశ రూ. 24.30 కోట్లు
2వ దశ రూ, 22.44 కోట్లు
3వ దశ రూ. 28.26 కోట్లు

రూ. 75.00 కోట్లు

రూ. 24.30 కోట్లు వ్యయంకాగల పథకపు మొదటి దశను అమలు జరపడం కోసం పరిపాలనాత్మక ఆమోదం ఇవ్వబడింది. మొదటి దశ క్రింద పనికోసం పి

క్వాలిఫికేషను టెండర్లను ఇదివరకే కోరడం జరిగింది. రూ. 75 కోట్ల వ్యయంతో ఈ పథకాన్ని అమలుజరపడంకోసం కేంద్రప్రభుత్వం సాంకేతికపరమైన ఆమోదాన్ని కూడ ఇచ్చింది.

శ్రీ ఎం. ఓంకార్ : ఇపుడు రాష్ట్రంలో డ్రైయినేజ్ సిస్టమ్ చాలా లోపభూయిష్టంగా ఉంది. ఈ విషయం మంత్రిగారు అంగీకరించలేదు. బజార్లలో ఎక్కడ చూసినా రోడ్లపై మురికినీరు పారుతున్నది ఈ మురికినీరువల్ల మంచినీరుకూడా కలుషితం అవుతున్నది. ఈ మురుగునీటి నివారణ పథకాన్ని మూడుదశలలో అమలుజరపడానికి సంకల్పించడం జరిగిందని మంత్రిగారు అంటున్నారు. గవర్నమెంటు ఏ సిస్టంమీద యీ పథకాల అమలుకు టెండర్లు పిలిచినారు? కాని యీరోజు వరకూ కూడా ఒక సొల్యూషన్‌చేసి యీ పథకాల అమలుకు టెండర్లు పరిష్కారము జరగకుండా కాలయాపన చేయడంలో ప్రభుత్వ ఉద్దేశ్యం ఏమిటి? ఈ 75 కోట్ల విలువగలిగిన యీ మూడు దశల డ్రైయినేజి కార్యక్రమం ఏ సంవత్సరం నాటికి పూర్తిచేస్తారు?

శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి : దీని ఉద్దేశ్యం ప్రభుత్వానికి వేరొక విధంగా ఏమీ లేదు. గవర్నమెంటు యీ విషయంలో ఒక డెసిషన్ తీసుకున్నది. టెండర్లను కూడా ఇదివరకే కోరడం జరిగింది. ఈ విషయం ఓంకార్‌గారికికూడా తెలుసు. ఈ పథకాలు మొత్తం 4 సంవత్సరాలలో పూర్తిఅవుతాయి. దీని పూర్తికొరకు మునిసిపల్ కార్పొరేషన్ హైదరాబాదువారు 6 కోట్ల రూపాయలు లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్‌వారు 12 కోట్ల రూపాయలుకూడా కేటాయించడము జరిగింది. But they have gone to court and court has given a decision. Tender notices for the works have been issued fixing the last date as 12-2-82. The works will be put on ground by end of April, 1982.

శ్రీ ఎం. ఓంకార్ : ఈ టెండర్లు పిలవడంలో ప్రత్యేకంగా ఒకే కాంట్రాక్టరుకు యిస్తూ పక్షపాతము చూపుతునారు. శ్రీ కె. రంగదాసు అనే వ్యక్తి అనేక అనేంత్రృప్తికరమైన పనులు చేసినా ఈ మూడు పథకాలను కూడా అతనికే యివ్వకావాలని ఆఫీసరు చేస్తున్నారు. 18-2-1982నాడు ఆ కాంట్రాక్టరుకు ఏవిధమైన పార్మాలిటీస్ ఫుల్‌ఫిల్ చేయకుండా 8 లక్షల 78 వేల రూపాయల బిల్లును ఆ కాంట్రాక్టరుకు లంసమ్‌గా చెల్లించారు. ఇంత పక్షపాతముతో చేస్తున్నపుడు యీ డ్రైయినేజి స్కీము ఏ విధంగా ఆయనకే యిస్తే ఉపయోగం ఉంటుంది? అందువల్ల ఆ కె. రంగదాస్ రికార్డులు అన్నీ తెప్పించి సరైన కాంట్రాక్టర్సుకు యీ పనులు అప్పగించి టైము ప్రకారం యీ డ్రైయినేజి పథకాలు పూర్తి చేయడానికి పూనుకుంటారా?

శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి : ఏ రంగదాస్‌కు యీ కాంట్రాక్టు యిచ్చారో ఆయన అసలు ఎవరో నాకు తెలియదు. I do not know who the contractor is. But we have a very honest team of officers, Mr. Omkar is aware of it. If there is anything he can discuss with the Special officer. Mr. Omkar can go into all the details. I can assure the Hon. Member we will not indulge in such sort of thing.

ఈ పథకం అనుకున్న టైములోనే పూర్తి చేస్తాము. వీరికి యిచ్చారు, వారికి యిచ్చారు యీ పనిని పూర్తి చేయడానికి అనేది లేకుండా సకాలంతో పని పూర్తి అవుతుంది.

شری سلطان صلاح الدین اویسی - پیسہ تو آپ خرچ کر رہے ہیں لیکن اولڈ سٹی کے لیئے کتنا پیسہ رکھے ہیں

شریمتی بی سروجنی پلا ریڈی - پرانے شہر میں ڈرینیج اسکیمات کی سخت ضرورت ہم نے محسوس کی ہے اور کام ہو رہا ہے - اگر آپ ڈیٹیل چاہتے ہیں تو کون کونسے کام ہو رہے ہیں اور کتنا پیسہ خرچ کیا جا رہا ہے اسکا جواب دے سکتی ہوں -

شری سلطان صلاح الدین اویسی - آپ گزشتہ (۳۵) سال سے سوچ رہے ہیں لیکن کتنا پیسہ اولڈ سٹی پر خرچ کیا گیا ہے وہ بتایئے -

شریمتی بی سروجنی پلا ریڈی - سوچ بھی رہے ہیں اور کام بھی ہو رہا ہے - اگر صلاح الدین صاحب کا کو آپریشن حاصل ہو تو وہاں روڈس کو چوڑے کرنے کا کام اور دوسرے کام بھی لیئے جائینگے - چنانچہ خلوت میں ہم نے یہ کام شروع کر دیا ہے - اور دیگر (۳۲) مقامات پر جو اولڈ سٹی میں کام ہو رہا ہے - اس کے باوجود بھی صلاح الدین صاحب مجھ سے ناراض ہیں تو میں معافی چاہتی ہوں -

شری سلطان صلاح الدین اویسی - اولڈ سٹی کے لیئے کتنا پیسہ رکھا گیا ہے وہ بتایئے۔

SMT. B. SAROJINI PULLAREDDY : Whatever we have to spend in the old city we will spend. I will give details if he wants.

SRI S. JAIPAL REDDY : Does the Hon'ble Minister realise that the drainage system which is obtaining in Hyderabad city is technically outdated. There is a new system of sewerage

introduced in Bombay and which is in force all over the Western countries. Would the Municipal Corporation think of this.

SMT B. SAROJINI PULLA REDDY : There is an Experts Committee and there are technical people in that. If they are not following the Bombay system certainly we will think of it.

## EVICTION OF LANDLESS POOR FROM THE LANDS GIVEN UNDER LAND CEILING ACT IN CHIRALA ETC., TALUKS

48—

☆ 8898-Q–Sarvasri P. Sundarayya (Gannavaram) M. Omkar and Smt. G. Dhana Suryavathi (Nidumolu): Will the Chief Minister be Pleased to state:

(a) Whether it is a fact that thousands of landless poor who were given pattas of excess land under Agricultural Land Ceiling Act, are being evicted in many villages of Chirala, Addanki and Ongole taluks of Prakasam District;

(b) If so, the action proposed to be taken by the Government; and

(c) If not, the reasons therefor ?

ముఖ్యమంత్రి (శ్రీ టి. వెంకట్రామ్) :—

(ఎ) కాదండీ. డిక్లరెంట్లకు భూమిని తిరిగి బదిలీచేయడానికి సంబంధించి కోర్టు ఇచ్చిన ఉత్తరువుల మూలంగా అవసరమైన సందర్భాలలో మాత్రమే కేటాయింపుదార్ల నుండి భూమిని తిరిగి తీసుకోడానికి చర్యను తీసుకోవడం జరిగింది.

(బి) అట్టి సందర్భాలలో ప్రత్యామ్నాయ భూముల ఏర్పాటు చేయడానికి నిబంధన ఉన్నది. అయితే, భూములు లేని పేద ప్రజలకు కేటాయించిన భూములను డిక్లరెంట్లకు తిరిగి కేటాయించడానికై ఆ భూములనుండి పేదప్రజలను తొలగించడమనేది ఇబ్బందికరమైన విషయం కావున భూములబదిలీకి బదులుగా అట్టి సందర్భాలలో సంబంధించిన డిక్లరెంట్లకు పరిహారపు చెల్లింపును ఏర్పాటు చేస్తూ 1973, ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణల (వ్యవసాయ కమతాలపై గరిష్ఠ పరిమితి) చట్టాన్ని సవరించాలని ప్రతిపాదించడమైంది.

(సి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎమ్. ఓంకార్ : షుమారుగా 20 గ్రామాలకు సంబంధించిన సమస్య. చాల పెద్ద ఆందోళన. సత్యాగ్రహాలు అన్ని పార్టీల వైపు నుంచి జరిగినాయి.

కాంగ్రెస్ (ఐ) అధికారపక్షం వారితోసహ చేశారు. అదనపు భూమి అతనుసరెండర్ చేసిన దానిని పంచిపెట్టారు. ఏదైనా భూమి సర్‌ప్లస్ అని తేల్చడానికి పెద్దప్రొసీజర్
9-30 a. m. వున్నది. అది యిచ్చారు. పట్టాలు యిచ్చారు. పనికిరాని భూములు యిస్తే బాగు చేసుకొన్నారు. అటువంటిది యిప్పుడు కోర్టు తీర్పు వచ్చినది అంటున్నారు. కోర్టుకు ఎందుకు వచ్చింది. చట్టరీత్యా అధికారం వున్నదా? ఎంత కాలం లోపల ఆ భూములు గాని, ప్రత్యామ్నాయంగా మరొకటిగాని ప్రభుత్వం ఏమి స్తారు.

శ్రీ బి. వెంకట్రామ్ : ఓంకార్‌గారు చెప్పిన పరిస్థితి చాల చోట్ల ఉన్నదని నా దృష్టికికూడ వచ్చినది. ఈ విషయాలన్నీ ఏప్రిల్ నెలలో రెవ్యూచేయాలని, ఒక వేళ చట్టరీత్యా ప్రతిబంధకాలు ఉంటే, ఎవరైనా చిన్నరైతులు వారికి ఎలాట్ చేసిన భూములనుంచి నిర్వాసితులు అయితే యింప్రూవ్ చేసుకున్న తరువాత నిర్వాసితులు అయిన పరిస్థితులలో అల్టర్నేటివ్ ఎరేంజ్‌మెంట్స్ చేయక పోతే యిబ్బందిగా ఉంటుందని, లీగల్‌గా బాటిల్‌నెక్స్ ఉంటే విచారణ చేసి తగిన నిర్ణయం తీసుకుంటుందని మనవి చేస్తున్నాను. ఇవన్నీ ఏప్రిల్‌లో సాకల్యంగా రెవ్యూచేసి తగిన నిర్ణయం తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న : ముఖ్యమంత్రి గారు సాకల్యంగా అన్ని పరిస్థితులు విచారిస్తాము అన్నారు. సంతోషమే. కాని చీరాల ఏరియాలో ఆందోళన జరుగు తున్నదని. అది ప్రైవేట్ భూమిగా పరిగణించే పరిస్థితి కోర్టు తీర్పువల్లవస్తే ఎడ్మిని స్టేటివ్‌గా నోటిఫికేషన్ చేసి ఆ భూములు వారికి ఉంచే దానికి ప్రయత్నంచేస్తారా?

శ్రీ బి. వెంకట్రామ్ : నేను చెప్పిన సమాధానంలో లచ్చన్న గారు అడిగిన ప్రశ్నకు సమాధానం వున్నది. ఈ రకంగా డిక్లరెంట్స్ యిచ్చిన లాండ్ కోర్టు ఆర్డర్స్‌వచ్చే అంతకుముందు వారు యింప్రూవ్ చేసుకొని ఉంటే, వారికి యిబ్బందిగా ఉండే అల్టర్నేటివ్ ఎరేంజ్‌మెంట్స్ లేని పరిస్థితిలో డిక్లరెంట్స్‌కు కంపెన్‌సేషన్ యిచ్చి శాటిస్‌ఫై చేయడమేకాకుండా వేరేచోట్ల ఎలాట్‌స్‌కు ఏర్పాటు చేయడం గాని, ఏ లీగల్ బాటిల్‌నెక్స్ ఉన్నా ఎలాటీస్‌కు యిబ్బందిలేకుండా ఉండే పరిస్థితిలో తగిన విధంగా చర్యతీసుకుంటుందని వివరంగా మనవిచేశాను. ఇంకా వారి దగ్గర వివరణ ఉంటే ఎగ్జామిన్ చేస్తాను అని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. చంద్రమౌళి (చీరాల) : పాటిబండ గోపాలస్వామిగారు కేంద్ర బ్యాంక్ చైర్మన్‌గా ఎన్నికైనారు. వారు మొట్టమొదట పేదలకు యిస్తాము అని ఒప్పుకొని తరువాత చట్టం అధారంచేసుకొని మూడు సంవత్సరాలుగా రిక్లమేషన్ చేసుకొన్నవారిని వెళ్ళగొట్టడం, హరిజన నాయకుడు ఆశీర్వాదం సత్యాగ్రహం చేయడం, అరెస్టుచేయడం, ఆ ప్రదేశంలో 144వ సెక్షన్ ప్రవేశపెట్టడం యివన్నీ ప్రభుత్వపాలసీకి వ్యతిరేకం. ప్రభుత్వం ప్రజలకు సహాయంచేసే ఉద్దేశ్యంతో

వున్నదా అనే దానికి అనుమానం కలుగజేస్తున్నారు. 144వ సెక్షన్ పెట్టి జైలుకి పంపించడం అనేది అన్యాయం వారు కాంగ్రెస్ (ఐ)లో కూడా ప్రముఖమైన వ్యక్తి కాంగ్రెస్ (ఐ)గా హ్యూమానిటేరియన్ యాస్పెక్ట్‌గా చూచి నచ్చచెప్పి బాగుచేసుకొని నివసిస్తున్న వారికి తిరిగి భూములు అప్పజెప్పుతారా?

శ్రీ బి. వెంకట్రామ్: వారు కాంగ్రెస్(ఐ) వారా, జనతా వారా, కమ్యూనిస్టా అనే ప్రశ్న కాదు. గౌరవసభ్యులు జనరల్ యాస్పెక్ట్‌కు సంబంధించి ప్రశ్న వేశారు సజ్జా చంద్రమౌళిగారు వేసిన ప్రశ్న పర్టిక్యులర్ యాస్పెక్ట్‌కు సంబంధించినది కాబట్టి ఆ వివరాలు యిచ్చినట్లయితే తగిన విచారణచేయిస్తానని మనవి చేస్తున్నాను.

శ్రీ కె.వి.ఆర్.ఎస్. పద్మనాభరాజు: అసలు సీలింగ్ విషయంలో సరిగ సీలింగ్ జరగలేదనే అభిప్రాయం వున్నది. నూతన ముఖ్యమంత్రిగారికి సీలింగ్ సరిగా జరిపే ఆలోచన వున్నదా?

శ్రీ బి. వెంకట్రామ్: భూసంస్కరణల చట్టం విషయంలో అనేక రకాలుగా యిబ్బందులు ఉన్నాయి. కొన్ని లీగల్‌గా ఉండే లెకునా బట్టి, లీగల్‌యాస్పెక్ట్స్‌కు సంబంధించి, కోర్టులు యిచ్చిన తీర్పులమూలంగా ఏలాటీస్‌కు యిబ్బందులు జరిగిన సందర్భాలు ఉన్నాయనే విషయం అందరికి తెలిసిన సంగతే. అన్నీ సాకల్యంగా సమీక్ష చేసిన తరువాత ఏప్రిల్ నెలలో లీగల్ బాటిల్‌నెక్స్ తొలగించి పేద ప్రజానీకానికి న్యాయం చేసేదానికి ప్రభుత్వం వెనకాడదని సమాధానం చెప్పి ఉన్నాను. అదే పద్మనాభరాజుగారికి సమాధానం చెపుతున్నాను. ఈ భూసంస్కరణల చట్టి అమలు విషయంలో యిబ్బందులు ఉంటే వాటినన్నిటిని తొలగించే దానికి ప్రభుత్వం తప్పకుండా చర్యతీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ గౌతులచ్చన్న: భూసంస్కరణలు అమలుజరపడంలో పేదలకు అన్యాయము జరిగినప్పుడు, వారికి న్యాయంచేకూర్చడానికి ఏ చర్యనయినాసరే తీసుకుంటామన్నారు ముఖ్యమంత్రిగారు. ఇక్కడ, యీ ప్రశ్నకు సంబంధించి అక్కడ ఆందోళన జరుగుతున్నది. పేద రైతులను అక్కడ తొలగిస్తున్నారు. ఆ పేదరైతుల తొలగింపును ఆపి, దీనిని పరిశీలన చెయ్యడానికి సిద్ధంగా వున్నారా? ఆ తొలగింపును ముందు ఆపి, పరిశీలన చేస్తారా? 9-40 a.m.

శ్రీ బి. వెంకట్రాం: అక్కడ ఎవరిని తొలగిస్తున్నారో నాకు వివరాలు ఇస్తే తప్పకుండా నేను ఆ విషయం పరిశీలన చేస్తానని మీతో మనవిచేసివున్నాను. ఎవరికైతే మనం భూమి ఇచ్చివున్నామో, వారికి ఇబ్బంది జరగకుండా తగిన చర్య తీసుకుంటామని చెప్పిన సమాధానములో అది ఇమిడివున్నదని మనవిజేస్తున్నాను.

## SCRAPING OF STAMP DUTY FOR ENROLMENT OF ADVOCATE

49—

*8357-Q-Sri G. Vedantha Rao (Duggirala): Wi l the Ministe for Revenue be pleased to state :

(a) whether it is a fact that in several States, no stamp duty is levied for enrolment o' an Advocate;

(b) whether there is any proposal to scrap the levy of stamp duty in our State also;

(c) the total receipts of stamp duty for enrolment collected by the State from 1-11-1956 to this date;

(d) the extent of amount spent; and

(e) whether there is any proposal to make over this amount to the Bar Council for any Welfare schemes for the junior members of the profession and the retired members of the profession and such needy members of the profession ?

శ్రీ ఎస్. జనార్ధనరెడ్డి :

(ఎ) కర్నాటక, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలలో మాత్రమే అడ్వకేట్లను చేర్చుకోడానికి స్టాంపు సుంకాన్ని వసూలుచేయడంలేదు.

(బి) లేదండి.

(సి) 1965 డిసెంబరునుండి 1981 జూన్‌వరకు రూ. 11 లక్షల స్టాంపు సుంకాన్ని వసూలుచేశారు

(డి) వివరాలు లభ్యం కాలేదు.

(ఇ) లేదండి.

మరొక విషయం కూడా చెప్పవలసివుంది.

యదార్థానికి ఇది లా డిపార్టుమెంటుకు య్యవలసిన ప్రశ్న. స్టాంపు డ్యూటి అని వున్నదని రెవెన్యూశాఖకు పంపించారు. ఇతర వివరాలు ఏమి కావాలయునని సభ్యులు అనుకున్నా లా డిపార్టుమెంటుకువేస్తే వారికి ఆ వివరాలు లభిస్తాయి.

## ILLEGAL POSSESSION OF LAND IN PANTANGI VILLAGE OF RAMANNAPET TALUQ

50—

*8048 (E)—Q. Sarvasri K. Narasimha Reddy (Bhongir) S. Pochaiah, (Alaer—SC) N. Sripathi Rao (Choppadandi) and K. Varada Reddy (Jangaon): Will the Minister for Revenue be pleased to state :

(a) Whether it is a fact that the land in S. No. 100 in Pantangi village of Ramannapet taluk is in the illegal possession of an adjacent big pattadar;

(b) Whether the Joint Collector, Nalgonda has issued one sided decision in favour of the illegal possessor on market value, by over looking the recommendation of the Tahsildar, Ramannapet, and Sub-Collector, Bhongir; and

(c) Whether the local local M L. A. has represented the matter to the Joint Collector on 20-11-1980, and to the hon. Chief Minister and Revenue Minister on 19-12-1980 during their visit to Bhongir for reconsideration; If so, the action taken in the matter and if not, the reasons thereof ?

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి :—

(ఎ) సర్వే నెం. 100 పట్టా భూమి.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(సి) అవునండీ. సర్వే నెం. 100, పక్కనే వున్న పెద్ద పట్టాదార్ల ఆక్రమ స్వాధీనంలో వున్నదని గౌరవనీయ సభ్యులు శ్రీ నరసింహరెడ్డి 21-11-1980న కలెక్టరుకు విజ్ఞప్తి చేశారు. పైన వివరించినట్లు సర్వే నెం. 100 పట్టా భూమి. కాగా రెవిన్యూ అకౌంట్లలో బంచరాయ్‌గా వర్గీకరించబడిన సర్వే నెం. 101లో ఎక. 1.18 గుంటల విస్తీర్ణం ఈక్రింది పెద్ద పట్టాదార్ల ఆక్రమణలో వున్నది.

| | ఎక. గుంటలు |
|---|---|
| 1. కస్బా సుందరేశన్‌రావు | 0.20 |
| 2. కస్బా సూర్యప్రకాశరావు | 0.10 |
| 3. కసబా చంద్రశేఖర్‌రావు | 0.10 |
| 4. ఆంతటి లింగయ్యగౌడ్ | 0.18 |
| మొత్తం | 1.18 గుంటలు. |

గౌరవనీయ సభ్యులు ఈ విషయమై 29-12-1980న ప్రభుత్వానికి కూడా విజ్ఞప్తి చేశారు.

మార్కెటు విలువచెల్లించిన మీదట భూమిని కేటాయించమని జాయింటుకలెక్టరు ఉత్తరువులు జారీచేసినట్లు కలెక్టరు 19-12-1980న గౌరవనీయ సభ్యునికి తెలియ జేశారు. వారి ఆక్రమణలోవున్న భూమి వారి పక్కనున్న పట్టాభూముల అనుభవానికి అనుకూలంగా వుండి కావలసినందువల్ల మార్కెటు విలువ చెల్లించిన మీదట దానిని కేటాయించమని ఉత్తరువు ఈయబడింది.

శ్రీ కె. నరశింహారెడ్డి : ఇది గవర్నమెంటు లాండ్? ప్రక్కనవున్న పెద్ద భూస్వాముల ఆధీనములో వున్నది. ప్రశ్నలో చాలా స్పష్టంగా తెలియజేయడం జరిగింది. తహసిల్దారు, సబ్ కలెక్టరుగార్ల సిఫారసును అతిక్రమించేసి, నల్గొండ జాయింట్ కలెక్టరు మార్కెటు విలువపై అక్రమ స్వాధీనదారుకు అనుకూలంగా ఏక పక్ష నిర్ణయం చేశారా? అని అడగడం జరిగింది. తహసిల్దారు, సబ్-కలెక్టరు విచారణజరిపి రిపోర్టు పంపితే వాటిని జాయింట్ కలెక్టరు చూడకుండా ఈవిధంగా వారు ఆదేశాలిచ్చారు. ఎందువలన, యీవిధంగా చేశారనేది మంత్రిగారు చెప్పలేదు. వారికి ఇష్టంవచ్చినట్లుగా పెద్ద పట్టాదారులకు ఇస్తూవుంటే, ఇంక ప్రొటెక్ట్ చేసేది ఎవరు? నేను అనేక రిప్రజెంటేషన్సు ఇచ్చాను. ముఖ్యమంత్రిగారికి ఇచ్చాను. వారి ఎకనాలెడ్జిమెంటుకూడా నావద్ద వున్నది. ప్రభుత్వ భూమి మార్కెటు వాల్యూపై ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడానికి వీల్లేదు. ఇది వయొలేషన్. మేము ఇదివరకే జడ్జి మెంటు ఇచ్చేశాము దీనిపై ఇంకేమీ చేసేదిలేదని కలెక్టరుగారు అంటున్నారు. మనం ఇక్కడ ఎందుకున్నాం? అక్కడ యీవిధంగా జరుగుతున్నది, ఎవరు దీనిని ప్రొటెక్ట్ చెయ్యాలి?

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి : నరసింహారెడ్డిగారు యీ విషయమై నాకుకూడా చెప్పారు. అవసరమైతే ఒక సీనియర్ ఆఫీసర్‌ను పంపించి. విచారించి, నిర్ణయం తీసు కుంటాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : అర ఎకరానికిమించి మార్కెటు వాల్యూపై ఇవ్వ డానికి వీల్లేదని రూల్సులో వుంది. ఒక ఎకరంపైన ఏవిధంగా ఇచ్చారు? ఏ రూలును పురస్కరించుకుని కలెక్టరు యీవిధంగా ఇచ్చారు?

శ్రీ ఎన్. జనార్దన్‌రెడ్డి : నేను మొదట సమాధానం చెప్పినప్పుడు రాఘవ రెడ్డిగారు విన్నట్లులేదు. ఒకరు కాదు, ఇందులో నలుగురు వున్నారు. ఒక్కొక్కరికి అర ఎకరానికి మించి కేటాయించలేదు.

## L. A. Q. POSTPONED FROM 18-3-1982
## PURCHASING OF NOTE BOOKS AT ABNORMAL PRICES BY B. D. O. MADHIRA

16—

*8215 Q–Sri M. Omkar : Will the Minister for Panchayati Raj be pleased to state :

(a) Whether it is a fact that the B.D.O., Madhira Panchayat Samithi, Khammam district has purchased note books worth lakhs of rupees at abnormal prices i.e. 40 pages note books at Rs. 3–50 and at Rs. 4 and that too in the name of International Year of Children (1980), which were of no use for the Children;

(b) if so, what action has been taken against the guilty; and

(c) what action is proposed to be taken to prevent such occurances in future ?

పంచాయితీరాజ్య శాఖమంత్రి (శ్రీ సి.హెచ్. రాంభూపాల్ రెడ్డి) :

(ఎ) లేదండి.

(బి) (సి) ఈ ప్రశ్నలు ఉత్పన్నం కావు.

ఎం. ఓంకార్ :— ఒక సంవత్సరంపాటు కాలయాపనచేసి, ఇప్పుడు ఏమీ లేదు-అని సమాధానం చెబుతున్నారు. కొత్తగా వచ్చిన మంత్రిగారిని అధికారులు ఎట్లా తప్పుదోవ పట్టిస్తున్నారో దీనివలన అర్థమవుతున్నది. ఇదివరకు యీ శాసన సభలో నేను పుస్తకాలతో సహా యిచ్చాను. ఇప్పుడు ముఖ్యమంత్రిగా వున్నవారు, అప్పుడు విద్యామంత్రిగా ఫిబ్రవరి సమావేశంలో-మీద్వారా నేను యిచ్చిన పుస్తకాలు తీసుకున్నారు. ఆ లిస్టును తిరిగి ఇప్పుడు మీకుకావాలంటే పంపిస్తాను. ఇదీ అంతకుముందు బాగారెడ్డిగారు పంచాయతీరాజ్ మంత్రిగావుండగా, అప్పుడు జరిగిన కుంభకోణం. 80 మార్చి 7వ తేదీన వివరంగా ఒక స్టేటుమెంటు కూడా ఇచ్చారు, అందులో వారిది అంగీకరించారు. ఈమోసం జరిగిన మాట నిజమేనన్నారు. దీనిపై యాక్షన్ తీసుకుని, ఆ యాక్షన్ పూర్తిచేసిన తరువాత రిపోర్టు యిస్తామన్నారు. ఈ రోజుకూ ఆ విచారణ అట్లాగే వున్నది. మధిర తాలూకాలో అంతర్జాతీయ బాలల సంవత్సరంపేరిట కంటింజెన్సీ ఫండునుంచి లక్షల రూపాయలు పెట్టి 40 పేజీల నోటు పుస్తకాన్ని నాలుగు రూపాయలకు కొన్నట్లు చూపి మోసంచేశారు. ఇప్పుడు మంత్రిగారు యీ విధమైన అసంబద్ధ, అవాస్తవికమైన సమాధానం యిస్తున్నారు. ముఖ్యమంత్రిగారు అప్పుడు స్వయంగా నేనిచ్చిన పుస్తకాలను చూశారు. విచారణ జరిపిస్తామన్నారు. ఇవాళ సమాధానంలో ఏమీ జరగలేదు అంటున్నారు. ఒక

సంవత్సరం కాలయాపనచేసి యిప్పుడీవిధంగా అంటున్నారు. ఇరిగి ఆ పుస్తకాలు యివ్వడానికి నా వద్ద డబుల్ కాపీలు లేవు. అప్పుడు ఇచ్చాను, ఆ రెండు లిస్టులు వున్నాయి, పంచాయతీరాజ్ మంత్రిగారిచ్చిన సమాధానం వున్నది. ఇటువంటి అసంబద్ధ, అవాస్తవికమైన సమాధానాలిస్తే ఎట్లా

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ఈ విషయం మంత్రిగారిని సమగ్రంగా చెప్ప నివ్వండి.

శ్రీ ఎం. ఓంకార్ : చెప్పమనండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : గజం మిథ్య, పలాయనం మిథ్య అంటే ఏమిటి చెప్పేది ?

9-50 a. m. శ్రీ సిహెచ్. రామభూపాలరెడ్డి : వారివద్ద ఏమైనా సమాచారం ఉంటే నాకు ఇస్తే థరో ఇంక్వైరీ చేయిస్తాను.

శ్రీ పి. సుందరయ్య : 18వ తారీఖున నోటీసు వచ్చింది. అనాటి సమా ధానం సరిగాలేదని ఆరోజుకు ప్రశ్నను వాయిదావేసారు. ఐదు రోజులైనది అనుకోండి. 1980లో జరిగిన విషయం, మంత్రిగారు క్రొత్తగారావచ్చు. డిపార్టు మెంటుకు తెలియనివిషయం కాదు కదా. రెండుసంవత్సరాలైనప్పటికి సమాధానం ఎందుకురాలేదు? శాసనసభ ముందుకు వచ్చిన తరువాత కూడా సమాచారం సరిగా ఇవ్వకుండా ఉంటే గతవారం వాయిదా వేయవలసి వచ్చిన తరువాత కూడా ఈ రకంగా డిపార్టుమెంటు సమాధానం చెబుతుంటే ఏమైనా చర్యతీసుకున్నారా? సరైన సమాధానం ఎప్పుడు చెబుతారు? రేపు చెబుతారా ?

శ్రీ సిహెచ్. రామభూపాల్‌రెడ్డి : 18వ తారీఖున మాకు, పంచాయతీరాజ్‌కు, ఇచ్చారు. అంతవరకు ఎడ్యుకేషన్ వారి వద్ద ఉంది.

శ్రీ పి. సుందరయ్య : ఎడ్యుకేషను మంత్రిగారిని సమాధానం చెప్పమనండి. అసలు ఈ ప్రశ్న ఎవరికి చెందినది? పంచాయతీరాజ్‌కు చెందినదా, ఎడ్యుకేషన్‌కు చెందినదా? ఎవరికి చెందకపోతే ముఖ్యమంత్రిగారే సమాధానం చెప్పాలి.

SRI CH. RAMBUPAL REDDY: If sufficient information is furnished, I will have it enquired. We will have a thorough enquiry caused.

శ్రీ పి. సుందరయ్య : ఇప్పటికైనా మాకు కావలసింది పంచాయతీరాజ్ మంత్రిగారిక్రింద ఉందా, ఎడ్యుకేషను మంత్రిక్రింద ఉందా, సభా నాయకుడు కనుక మదన్‌మోహన్‌గారి క్రింద ఉందా, ఎవరూకాకపోతే ముఖ్యమంత్రిగారి క్రింద ఉందా ?

శ్రీ సి హెచ్. రామభూపాల్ రెడ్డి : 18వరకు ఎడ్యుకేషను క్రింద ఉంది. అప్పుడు మాకు ట్రాన్స్ఫర్ ఐనది.

శ్రీ గౌతులచ్చన్న : ఈ ప్రశ్నకు ఏ మంత్రి సమాధానం చెప్పాలనే విషయం అట్లాఉండగా, ఇంత డెలిబరేట్ అబద్ధం డిపార్టుమెంటునుంచి రావడానికి కల కారణాలు ఏమిటో విచారణచేయిస్తారా ? ఇంత డెలిబరేట్ లై సమాధాన గా చెప్పడానికి డిపార్టుమెంటులో ఏ పరిస్థితులు వచ్చాయో విచారణ చేయిస్తారా ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ఎడ్యుకేషను నుంచి పంచాయితీరాజ్ కు రావడంలో ఆలస్యం ఐనది.

శ్రీ బి. వెంకటార్రాం : ఇచ్చిన సమాధానం నిజమో కాదో పరిశీలనచేసిన తరువాత తప్పకుండా చర్య తీసుకుంటాము. వివరం నేను చూడాలి కదా.

శ్రీ గౌతులచ్చన్న : ఇంక్వైరీ నిజమో అబద్ధమా అనేది పరిశీలించాలి అన్నట్లు ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. ఇదివరలో ఇచ్చిన స్టేటుమెంటుబట్టి గౌరవ సభ్యులు పుస్తకాలు ఇవ్వడంబట్టి అధిక ధరలకు కొన్నటు శాసనసభలో ఒప్పుకోడం జరిగింది. జరిగింది జరిగినట్లు చెబితే అది నిజమో కాదో పరిశీలనచేసే దశ దాటిందని మనవిచేస్తున్నాను. దీనిని గమనిస్తారా ?

శ్రీ బి. వెంకటార్రాం : గౌరవ సభ్యులు ఓంకార్ గారు , గత సమావేశంలో నాకు కొన్ని పుస్తకాలు ఇచ్చినమాట వాస్తవం. వాటిని ఇంక్వైరీకి పంచాయితీరాజ్ డిపార్టుమెంటు వారికి పంపి చర్య తీసుకోవాలని ఉత్తరం వ్రాసాను. తరువాత జరిగిన వివరాలు నాకు తెలియవు. వివరాలు తెలుసుకుని తగిన చర్య తీసుకుంటానని మనవి చేస్తున్నాను. ఇచ్చిన సమాధానంలో డిపార్టుమెంటు రాంగ్ ఇన్ఫర్మేషను ఇస్తే that will be checked up and neeessary action will be taken.

శ్రీ పి. సుందరయ్య : చర్య తీసుకుంటాము అన్నారు. మన సమావేశాలు 29 వరకు ఉన్నాయి. ఏమైనా 31 దాటి ఉండవు. ఈ లోపల ఈ విషయం విచారించి ముఖ్యమంత్రిగారుకాని పంచాయితీరాజ్ మంత్రిగారుకాని ఎడ్యుకేషను మంత్రిగారుకాని ప్రభుత్వం తరపున స్టేటుమెంటు చేస్తారా ?

శ్రీ బి. వెంకటార్రాం : సుందరయ్యగారికి నేను చెప్పిన తరువాతకూడా చర్య తీసుకోను అని అనుమానమేమో తెలియదు. కాని కాలర్ పట్టుకుంటే ఎట్లా ? చర్య తీసుకుంటాను అని నేను చెబితే గౌరవ సభ్యులకు నమ్మకం ఉంటుంది అని అనుకుంటాను. చర్య తీసుకొనకపోతే అడిగే హక్కు వారికి ఎప్పుడూ ఉంటుంది. శాసన సభ సమావేశంఅయేలోపలేకావాలంటే మీకూ మాకూ తీరిక లేకపోవచ్చు. అటువంట

ప్పుడు ఎమ్యురెన్స్ బ్రేక్ చేసారనే పరిస్థితి రాకుండా-తప్పకుండా ఛెకప్ చేయిస్తాను. Let me first of all check up the details. I will try my best to take action. It can be to-morrow or to-day even. We will take all possible action.

శ్రీ ఎం. ఓంకార్ : సుందరయ్యగారు అడిగినట్లు, ఈ వేళ కాని రేపు కాని తొందరలో చేస్తాం అన్నందుకు సంతోషం. ఈ సందర్భంలో ముఖ్యమంత్రిగారికి ఒకవిషయం చెప్పదలచుకున్నాను. 1981 మార్చి 7వ తేదీన—ఆరోజు సమావేశం చివరిరోజు-బాగారెడ్డిగారు స్టేటుమెంటు ఇస్తూ తరువాత సెషన్‌నాటికి థరో ఎగ్జామినేషన్ చేస్తాం అన్నారు. వారన్నది ఏమిటంటే—

"However, based on the enquiry report, charges have been framed against B. D O. also and disciplinary action is in the process ..."

కంప్లీట్ చర్యతీసుకుని రిపోర్టు ఇస్తాం అన్నారు. రెండు సంవత్సరాలైనా ఏమి చర్య తీసుకున్నారో తెలియదు. పోయిన సమావేశంలో నేను ఇచ్చిన పుస్తకాలు పంచాయతీ రాజ్ డిపార్టుమెంటువారికి పంపారు. వారు పుస్తకాలు చూచుకుని బిల్లులు చూచుకుని సమాధానం ఏమిటంటె అంతా అబద్ధం అంటున్నారు. ఈ దృష్ట్యా, వారు వెంబడి చర్యతీసుకుంటాం అంటే నమ్ముతున్నాను కాని నాకు అనుమానం ఉంది. ఇంత మోసం జరిగిన దృష్ట్యా ఏరకమైన చర్య తీసుకుంటారోచూడండి. ఈ ప్రశ్నను పోస్టుపోన్ చేయండి.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు : రెండు సంవత్సరాలు టైం తీసుకున్నందుకు వారు అనవసరంగా బాధపడుతున్నారు. ఇది పని చేసే ప్రభుత్వం కనుక టైం పడుతుంది.

శ్రీ వి. రంగారావు : ఎడ్యుకేషను నుంచి పంచాయతీ రాజ్‌కు వచ్చిందికదా, ఇది మరల సాంఘిక సంక్షేమానికి వెడుతుందని చెబుతున్నారు అక్కడ కాని పూర్తికాదు. ఈ విషయం ఇప్పుడే చెప్పడం ధర్మం కనుక చెబుతున్నాను. సాంఘిక సంక్షేమం నుంచి మాకు పూర్తిగా సమాధానం రావని చెబుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ : ఈ ప్రశ్నను పోస్టుపోన్ చేస్తున్నారా ?

SRI CH. RAMBHUPAL REDDY : As early as possible, we will have it enquired.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి : గత శాసనసభ సమావేశంలో ఓంకార్‌గారు గుంటూరుజిల్లా బిడివో విషయం చెప్పారేకాని మధిర విషయంకాదు. ఎడ్యుకేషను డిపార్టుమెంటు నుంచి పంచాయతీ రాజ్‌కు వచ్చినదానిలో మధిర విషయం రిఫర్ చేయలేదు. వారు పంపిన పుస్తకాలు గుంటూరు జిల్లావి.

శ్రీ పి. సుందరయ్య : ఆయన దేనిమీద మాట్లాడుతున్నారు ?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి : నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్ రైజ్ చేసి దానిపై మాట్లాడుతున్నాను.

SRI P. JANARDHAN REDDY : Sir, how can Sri Srinivasul Reddy clarify ? He is not a Minister now.

SRI N. SRINIVASUL REDDY : Sir, I am not trying to clarify. Since they are trying to mislead the House, I am rising on a point of order.

SRI M. VENKAIAH NAIDU : Sir, he must seek the permission of the Chair.

SRI NALLAPAREDDY SRINIVASUL REDDY : Sir, I am speaking on a point of order. వారు చేసిన ఆరోపణలు సబబుకాదు కనుక పాయింట్ ఆఫ్ ఆర్డర్ రైజ్ చేస్తున్నాను. Mr. Omkar is trying to mislead the House. ఆయన మధిర విషయం అందులో చెప్పలేదు. ఇప్పుడే ప్రథమంగా వస్తున్నది. గుంటూరుజిల్లా బిడివో విషయంచెప్పారు. దానిని పంచాయతీరాజ్ డిపార్టు మెంటుకు రిఫర్ చేసారు. మధిర విషయం మొదటిదఫా ప్రశ్నగా వస్తున్నది. ఏదైనా ఆరోపణలుంటే విచారిస్తామని మంత్రిగారు చెప్పినతరువాత —

శ్రీ పి. సుందరయ్య : అది నిజమైతే ఓంకార్ సంతకంచేసిన ఆ పుస్తకాలు ఇక్కడపెట్టి అబద్ధం అనండి.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల రెడ్డి : ఓంకార్‌గారు మధిర విషయం అందులో చెప్పలేదు.

(సర్వశ్రీ సుందరయ్య శ్రీనివాసులురెడ్డి ఒకేసారి మాట్లాడసాగిరి)

శ్రీ పి. సుందరయ్య : మీరు ఈరోజున మంత్రికాదు, శాసనసభ్యులుమాత్రమే. నేను శాసనసభ్యుణ్ణే.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి : నేను మంత్రిగారి తరఫున మాట్లాడడం లేదు. ఓంకార్‌గారు చెప్పింది సత్యదూరం అంటున్నాను.

శ్రీ పి. సుందరయ్య : నీవుచెప్పింది అబద్ధం అని నేను అంటున్నాను. ఈ రకంగా నీవు జోక్యంచేసుకోడం మంచిదికాదు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి : సుందరయ్యగారు దేశనాయకుల శ్రేణికి చెందిన నాయకులు. నువ్వు, నువ్వు అని సంబోధించడము ఏమి న్యాయము. 10-00 a. m.

శ్రీ పి. సుందరయ్య : వారు దానిని తప్పుగా భావిస్తే నేను క్షమాపణ చెబుతున్నాను. శ్రీనివాసుల్ రెడ్డిగారు అని పిలుస్తాను. వారు పంచాయతీరాజ్ మంత్రిగా వున్నపుడు ఓంకార్‌గారు గుంటూరుకు సంబంధించి యిచ్చినారు కాని మధిరకు సంబంధించిన విషయముకాదు అని వారు చెప్పివుండవలసినది. 40 పేజీలపుస్తకము రు. 4/లు వుంటె అని చెప్పి కాగితాలు యిచ్చినపుడు ఆ రోజున వీరు చెప్పివుండవలసినది. మధిర గురించి ప్రశ్న అడిగారు, యిచ్చిన పుస్తకాలు గుంటూరుకు సంబంధించినవి అని అప్పుడు అడిగివుంటే వీరి బాధ్యతను వీరు చూసినవారై వుండేవారు. అప్పుడు చెప్పక విషయాన్ని దాచి, సంబంధించినవారితో లాలూచీ పడి ఇప్పుడు ఈ ప్రశ్నవస్తే ఓంకార్‌గారు అబద్ధము చెప్పారనిఅంటే ఎట్లా, ఆబుక్స్ తీసుకువచ్చి యిక్కడ పెట్టి చెప్పండి.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి : ఇంతకు ముందు వచ్చినది గుంటూరు జిల్లా విషయము

శ్రీ పి. సుందరయ్య : వారి మాట మేము యిప్పుడు ఎందుకు నమ్మాలి? వారి దగ్గర పుస్తకాలులేవు. పంచాయత్‌రాజ్ మంత్రిగారిని చెప్పమనండి, ముఖ్యమంత్రి గారిని చెప్పమనండి. వారి కర్తవ్యాన్ని వారు నిర్వర్తించకుండా ఓంకార్‌గారు అబద్ధము చెబుతున్నారంటే ఎట్లా?

శ్రీ పి. జనార్దనరెడ్డి : మంత్రులకు బదులు మేమే సమాధానాలు చెబితే ఒప్పుకొంటారా?

శ్రీ ఎం. ఓంకార్ : గౌరవనీయులైన శ్రీనివాసులురెడ్డిగారు యిచ్చిన సమాధానము అవాస్తవము అనాలో, సత్యదూరము అనాలో, తలక్రిందులు అనాలో మసిపూసి మారేడుకాయ చేయడంఅనాలో తెలియడంలేదు. గుంటూరు గురించి యిచ్చినది వేరు, అది 1980 మార్చిలో యిచ్చాను. ఒకభాగము అట్లా నడుస్తూ వుండగా ఆ తరువాత ఖమ్మంజిల్లా మధిరతాలూకాకు సంబంధించినదివచ్చినది. అసెంబ్లీ రికార్డులు చూస్తే తెలుస్తుంది. 1980జులై, ఆగస్టు మొదలు ఇప్పటివరకు 9,10 షార్ట్‌నోటీసు క్వశ్చన్, కాల్ అటెన్షన్స్ కాని, రూలు 329 క్రింద కాని స్టార్డ్ క్వశ్చన్స్ క్రింద కాని యిస్తే రిజెక్ట్ అవుతూ ఇప్పుడు రావడము జరిగింది. సంవత్సరము క్రితము నుంచి పంపగా, పంపగా యిప్పటికి ఆడ్మిట్ అయినది. పోయిన సమావేశములో విద్యామంత్రిగారితో చర్చించి వారి దృష్టికి తీసుకురావడమేకాకుండా తమ చాంబరులో మీకుకూడా ఆ పుస్తకాలనుచూపించాను. విద్యామంత్రిగారుకూడ చూసి ఈ పుస్తకాలు ఇంత రేటు పెట్టడము అక్రమము అని అన్నారు. అప్పటి న్యాయశాఖామాత్యులు అయ్యపురెడ్డిగారుకూడ అక్కడ వున్నారు. మధిర తాలూకాకు సంబంధించిన పుస్తకాలు వేరు. గుంటూరు జిల్లాలోవున్న పుస్తకాలు పైన కారల్ మార్క్సులోపల

బడుంగ కథ. టైటిల్ వేరు, కంటెంట్ వేరు. కాని మధిర విషయం వచ్చేటప్పటికి టైటిల్ కంటెంట్ తేడాలేదు. 34 పేజీల పుస్తకము ధర రు. 4/లు ధర ఎక్కువ వేశారని చేని దానికి విడమర్చి వివరముగా చెప్పడం జరిగింది. అందువల్ల మధిర విషయం ఇవ్వలేదని చెప్పడము న్యాయముకాదు. వారికి తెలియకపోతే ముఖ్యమంత్రిగారిని అడగమనండి. అసెంబ్లీ రికార్డులు చూడండి.

## BUSINESS OF THE HOUSE

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు : రూలు 329 క్రింద ఇచ్చిన నోటీసుకు మీ దగ్గరనుంచి సమాధానము వచ్చినది. విషయం ఇది, **regarding conversion of Meter guage into Broad guage railway line between Guntur and Macherla**. విజయవాడ-బల్లార్షా, జగ్గయ్య పేట, మోటుమర్రి, ముఖ్యమంత్రి గారు 18వ తేదిన విజయవాడ-బల్లార్షా రైల్వేలైను విషయములో స్టేటుమెంటు చేశారు. కాబట్టి మీ 329 యీ రోజున రావడములేదని నిన్న సాయంకాలము నాకు ఇంఫర్మేషన్ పంపించారు. విజయవాడ-బల్లార్షా లైనుకు సంబంధించి వర్కు జరగ వచ్చునని ఇన్ఫర్మేషన్ వచ్చినది. దానితోపాటు గుంటూరు-మాచర్ల చాల ముఖ్యమైనది. దానివలన గుంటూరు-హైదరాబాదుకు దూరము 100 కిలోమీటర్లు తగ్గుతుంది. గత సంవత్సరము ఒక కోటి రూపాయలు ఖర్చుపెట్టారు. ఈ సంవత్సరం 15 లక్షలు పెట్టారు. అంటే ప్రక్కన పెట్టడముతప్ప వర్కు జరగదు. ముఖ్యమంత్రిగారు ఇక్కడ, ఇప్పుడు వున్నారు కాబట్టి బిజినెస్‌లోవున్న ఐటమ్స్ అయిపోయినతరువాత దీనిపైన వారిని స్టేటుమెంటు ఇవ్వమనండి.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) : మొన్న సభలో జరిగిన చర్చకు సంబంధించినది ఈ రోజు పత్రికలలో ఒక వార్త వచ్చినది. ఈ సందర్భములో తమకు నోటీసు పంపించాను. దీనికి సంబంధించిన రికార్డు అంతా స్పీకరుగారి ఛాంబరులో ప్రతిపక్షాలవారికి చూపిస్తారు అని అన్నారు. ఈ చూపించడము జరిగేలోపల ఈరోజు పత్రికలలో వార్త వచ్చినది. నోటీసు ఇచ్చాను. ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో పెద్ద హెడ్‌లైన్స్‌తో వచ్చినది.

**'A.C.B. suspends cement scandal probe'** రికార్డులన్నీ మీ ఛాంబరులో చూపిస్తామని అన్నారు. ఎ.సి.బి.ని ఎంక్వయిరీలో ప్రొసీడ్ కావద్దని వార్త ఒక బాధ్యతయుతమైన వార్తాపత్రికలో వచ్చింది. ఆరోజు జరిగిన చర్చకు న్యాయము చేయాలన్నపుడు, మీకు రికార్డు చూపిస్తామన్నపుడు ముఖ్యమంత్రిగారు చెప్పినప్రకారము రికార్డు చూడండి. **'And the enquiry will go ahead, it will not be stopped,' the Chief Minister said**. కాని ఎంక్వయిరీని సస్పెండ్ చేసినట్లుగా పత్రికలలో వార్తవచ్చింది.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్ : పత్రికలలో ఏమి వచ్చినదో తెలియదు కాని రికార్డును పంపిస్తున్నామని అన్నారు.

శ్రీ గౌతులచ్చన్న : క్లైనీ నిర్ణయించారా ?

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : వార్తా పత్రికలలో వచ్చిన వార్తను తేలికగా తీసుకొనడానికి లేదు పత్రికలలోవచ్చిన వార్త ఆధారముగానే ఇక్కడ చర్చ జరిగింది. ముఖ్యమంత్రిగారిని పిలిచి ఎంక్వయిరీ ఆగలేదు, కొనసాగుతుంది అని పత్రికావార్తను ఖండించమనండి.

**SRI S. JAIPAL REDDY** : Sir, the files might be sent to the Speaker as early as possible and an early date may have to fixed. oteherwise, the very purpose of sendig the files would be lost

ఎ.సి బి. ఎంక్వయిరీ సస్పెండ్ కాలేదు అని సమాధానము కావాలి. ఇక పోర్ట్‌ఫోలియో కేటాయింపు గెజిట్ ద్వారా తెలుపుతారు. ఇదే సందర్భములో మంత్రి బాగారెడ్డిగారి కంప్లెయింట్ మీద మదనమోహన్‌గారినుంచి ముఖ్యమంత్రిగారు అర్థరాత్రివేళ లా పోర్టిఫోలియోను తీసుకొని ముఖ్యమంత్రిగారిదగ్గరే పెట్టుకొన్నట్లు వార్త వచ్చింది. దానిలో నిజమువుందా ? ఇదికూడా స్పష్టపరచవలసివుంది.

**MR. DEPUTY SPEAKER** : The Secretary has informed that they are being sent.

శ్రీ గౌతు చ్చన్న : మీకు ఇన్ఫర్మేషన్ రాబట్టే సెక్రటేరియట్ వారు మాకు ఇన్ఫర్మేషన్ ఇచ్చారు.

**SRI S. JAIPAL REDDY** : Sir we would like to know from the Leader of the House and the so-called Law Minister whether he is handlig the Law portfolio and if not, in what manner it was taken awaY and the reasons therefor

**MR. DEPUTY SPEAKER** : what has the Leader of the House to say on this?

**SRI A. MADAN MOHAN** : Sir, it is entrely the prerogative of the Chief Minister.

**SRI M VENKAIAH NAIDU** : Is he the Leader of the House or of the Congress (I) Party? The Leader of the House must be elected by the House. He is only nominated by the Congress (I) Party.

**MR. DEPUTY SPEAKER** : The major group is the Congress (I) Party and that is the ruling Party.

**SRI M. VENKAIAH NAIDU** : The major group is the Congress (I) Party and he is their leader.

SRI S. JAIPAL REDDY : No, he is the Leader of the House and he most explain now.

SRI A. MADAN MOHAN : We all know that it is the prerogative of the Chief Minister and none has any right to question. He exercised that prerogative 10-10 a. m.

MR. DEPUTY SPEAKER : It is not yet notified in the Gazette or else they could have informed the chair, that is their plea.

SRI S. JAIPAL REDDY : Point of order, Sir Regarding Leader of the House, it is presume that it has been gazetted. Then fact remains that it has not been gazetted, and the change of portfolio has not been brought to the notice of the speaker. If we are to address a question in respect of Law, to whom we have to address? Since the Speaker is seized of this matter, this becomes relevant. Iam saying with all the authority at my command that this portfolio was snatched away from Mr. Madan Mohan on the representation of Mr. Baga Reddy, Minister. if that is so what really provoked the Minister to make the complaint? What provoked the Chief Minister to snatch awav that portfolio and what made Mr. Madan Mohan to suffer it silently ?

MR. DEPUTY SPEAKER : The Leader of the House has been telling that it is a prerogative of the Chief Minister.

SRI S. JAIPAL REDDY : It is true, Sir. In other words the Speaker is seized of the entire issue. The point is that this particular issue has been referred to the Speaker and nobody other than the Speaker is seized of the matter. This sudden illegal, informal, clandestine change in the fortfolio has come about in this context. It is nothing but a reflection of the House and the Chair.

శ్రీ పి. సుందరయ్య : ముఖ్యమంత్రిగారు ఈ సభలో హామీ ఇచ్చారు. ఫయిల్ అంతా మీకు సాధ్యమైనంత త్వరలో స్వాధీనంచేస్తామని. ముఖ్యమంత్రిగారు, అవసరమైన ఆఫీసర్స్, ప్రతిపక్ష నాయకులు మీ చాంబర్‌లో కూర్చుని ఎగ్జామిన్ చేయవచ్చునని, అందుకు రికార్డ్స్ తమ స్వాధీనంచేస్తామని వారు ఈ సభలో తెలియ చేశారు. ఎ.సి.బి ఎంక్వయిరివల్ల ఫలితం ఎలావుంటుందనేది వేరే సంగతి. కాని ఫైల్స్ తెప్పించడం అనేది ఈవారంలో జరగాలి.

MR. DEPUTY SPEAKAR : The chief Minister is not in the House. He is in the other House.

SRI P. SUNDARAIAH : As per Business Advisory Committee decisions, the House may be upto 31st. This should be completed before 31st.

MR. DEPUTY SPEAKER : Let the leader of the House inform the Chief Minister and see that the file is put up in the Chambers of the Speaker.

SRI M VENKAIAH NAIDU : The charge is that the records are tampered. The Government has not denied it so far.

శ్రీ గౌతు లచ్చన్న : పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. సిమెంటు స్కాండల్ విషయం ఈ సభలో ముఖ్యమంత్రిగారు తమకు హ్యాండోవర్ చేసిన తరువాత ఎప్పుడు హ్యాండోవర్ చేస్తారని మీరు అడగవలసిన అవసరంలేదు. మీరు ఒక్క తేది ఫిక్స్ చేసి ఫయిల్స్ తెప్పించడం ధర్మం కనుక ఆ పని మీరు చేయాలి. ఈ ఎసెంబ్లీ సమావేశం ముగిసేలోగా చేయాలి. The records are expected to be tampered.

MR. DEPUTY SPEAKER : I will fix upthe date.

I thought the Chief Minister would place it immediately. లేకపోతే నేనే డేట్ ఫిక్స్ చేస్తాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : ఒక విషయం కోర్టుకు వెళ్ళిన తరువాత సబ్ జ్యుడిస్ అవుతుంది. ముఖ్యమంత్రిగారు మొత్తం రికార్డ్స్ స్పీకర్‌కు చూపిస్తాము మీకు అవకాశం వుంటుంది, మీరు ప్రశ్నలు అడగవచ్చు అన్నారు. దానిపై లా డిపార్టుమెంటు అభిప్రాయం అడుగుతున్నారు. వారు తమ అభిప్రాయం ప్రకటించారు. లా కు ఆ మంత్రిగారు వుంటే నాకు న్యాయం జరగదు అని నిందితుడయిన మంత్రి చెప్పిన తరువాత ఆయనను మారిస్తే రిపోర్టు మారినట్లు కాదా ?

MR. DEPUTY SPEAKER : You are attributing all sorts of hypothetical things.

SRI M. VENKAIAH NAIDU : No, No. It is a fact that the portfolio has been changed.

MR. DEPUTY SPEAKER : That may be a fact.

SRI M. VENKAIAH NAIDU : Why at this particular juncture, when the Cabinet was formed nearly 20 days back and when the portfolios have been distributed ) The Chief Minister has taken enough time to distribute the portfolios. He has kept Mr. Prasad for two days in suspense Even now when the discussion has taken place in the House he has changed the portfolios.

శ్రీ గౌతు లచ్చన్న : అటువంటి అపోహ మీకు రాకూడదనే ఉద్దేశ్యం మీకు వుంటే ఈరోజు సాయంత్రం అయిదు గంటలకు ఫయిల్స్ మీ హ్యాండోవర్ చేయవలసిందని చెప్పండి. We want this evening

MR. DEPUTY SPEAKER : The Leader of the House may see that the file is sent to my Chambers.

SRI A. MADAN MOHAN : By what time?

MR. DEPUTY SPEAKER : By to-day evening or tomorrow.

SRI A. MADAN MOHAN : I will pass the information on to the Chief Minister.

SRI M. VENKAIAH NAIDU : How can he say that he will pass it on to the Chief Minister. It is an irresponsible reply.

MR. DEPUTY SPEAKER : I will tell to this August House that this Notification has been issued already.

"REALLOCATION OF BUSINESS AMONG MINISTERS."

Under Clause (3) of Article 166 of the Constitution of India read with sub-rule (1) of Rule 5 of the Andhra Pradesh Government Businees Rules, the Governor of Andhra Pradesh reallocates the subjects "Legislature Affairs including Legislators' Hostels and Legislators "Housing" to Sri A. Madan Mohan, Minister for Medical and Health and Law and the subjects "Law and Courts" to Sri B. Venkataram, Chief Minister with immediate effect."

SRI M. VENKAIAH NAIDU : What is the date ?

MR. DEPUTY SPEAKER : March 18th.

SRI M. VENKAIAH NAIDU : This Gazette Notification was made on 18th and the House is not informed. The Speaker is not informed of it. The House is not taken into confidence.

సభలో సభ్యులు ఈ విషయం తమ దృష్టికి తీసుకువచ్చిన తరువాత మీకు ఆ కాగితం అందచేశారు మీకు తెలిపింది.

MR. DEPUTY SPEAKER : I am very happy at least the Opposition Leaders are interested in the authority of the Speaker and you are upholding my right. You are bringing to my notice. I am happy about it. At the same time, of course it is a trivial matter.

SRI M. VENKAIAH NAIDU : No. It is a serious matter.

శ్రీ గౌతు లచ్చన్న : మీరు సీరియస్‌గా ఈ విషయాన్ని తీసుకొని వెంటనే ఫయిల్ తెప్పించాలి.

SRI S. JAIPAL REDDY : Point of order, Sir.

MR. DEPUTY SPEAKER : How am I to with the business if you go on raising the points of order ?

SRI S. JAIPAL REDDY : There is no ceiling on points of order.

May I bring to your notice Sir.

MR. DEPUTY SPEAKER : I can hear number of points of order. Let all the answers be laid on the Table of the House.

SRI S. JAIPAL REDDY : The question hour is over.

MR. DEPUTY SPEAKER : Then how about the Calling Attentions and matters under Rule 329.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి : అధ్యక్షా, మేము మీ దృష్టికి తేదలచుకున్నది 18వ తేది ఈ సభలో చర్చజరిగింది. చర్చ జరిగిన తరువాత, ఆ చర్చ ఫలితంగా మొత్తం ఈ సమస్యకు సంబంధించిన ఫయిల్స్‌తో సహా సభాధ్యక్షుల, ప్రతిపక్ష నాయకులు చీఫ్‌విప్ సమక్షంలో పరిశీలించవచ్చు అధికారులను ప్రశ్నించవచ్చు అని ముఖ్యంగా ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చిన తరువాత ఈ సమస్య మీ కోర్టు లోనికి వచ్చిన తరువాత లా పోర్టిఫోలియోను ఆకస్మికంగా మార్చడం ఏమాత్రం న్యాయంకాదు. అది ఈ సభలో ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీకి భంగకరం అని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇలా చేయడం ఎంతవరకూ భావ్యం, ఎంత వరకూ సవ్యం అనేది ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

10-20 a. m. శ్రీ యం. వెంకయ్యనాయుడు : ఒక విషయం మీ దృష్టికి తెచ్చారు.

What is the solution you are offering ? బయట, అన్యాయం జరుగుతున్నది, ఆందోళన జరుగుతున్నదని పత్రికలలో వస్తున్నది. శాసనసభలో మౌనంగావుండడం మంచిదికాదని చెప్పడం జరిగింది.

SRI M. VENKAIAH NAIDU: It is not their right. The speaker has got every right because the Chief Minister agreed to plase all the records in the chambers. so the chair can fix up the date.

MR. DEPUTY SPEAKER : I told the Leader of House.

SRI M. VENKAIAH NAIDU : He said he will pass on. He the same phrase.

MR. DEPUTY SPEAKER : Did you say like that?

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : వారి పాసాన్‌మీద నమ్మకం లేదు. పాసు అయినవారిని ఫేల్ చేస్తారు. **The Chair has got every right to decide about the time. You fix to-day evening, It is a serious matter.** అసెంబ్లీ జరుగుతుంటే మేము ఇక్కడ కూర్చుంటె మాకు తెలియకుండా పత్రికలలో రావడం, యీ విషయాలు బయట తెలియడం యీ సభకు గౌరవంకాదు.

MR. DEPUTY SPEAKER : For my own part I don't want to take the responsibility. It is on the Government. They have to come and hand over the file to me.

SRI M.VENKAIAH NAIDU : they may not hand over the file. Then what do you do?

MR. DEPUTY SPEAKER : That is a different issue. I am bound to the House and not to the Government.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) : అధ్యక్షా, మీ దృష్టికి తెచ్చినప్పుడు మీరు వ్యక్తిగతంగా బాధ్యత తీసుకోవడం తీసుకోకపోవడం మీ యిష్టాయిష్టాలు, అది వేరే సంగతి. మీరు అధ్యక్షులుగా వున్నప్పుడు ముఖ్యమంత్రిగారు యీ శాసన సభలో ఒక పొజిషను తీసుకున్నారు. ఆ పర్టిక్యులర్ ఫైలు, దానికి సంబంధించిన విషయాలు మీ ఛాంబరులో మీకుహ్యాండోవరుచేసి ఆయనహాజరై కాంగ్రెస్ పార్టీ తర పున-ప్రతిపక్షాలవారేకాదు వారికికూడ ఇంటరెస్టువుంది గాబట్టి - బి టి ఎల్ ఎన్. చౌదరిగారిని, ప్రతిపక్షాల నాయకులను అందరిని పిలిచి అవసరమైనటువంటి అడిగిన విషయాలు చెప్పడానికి ఆఫీసర్లు వుంటారని, దానిమీద ఒపీనియన్‌కు వచ్చినతరువాత నిర్ణయం తీసుకోవచ్చు అన్నారు. ఆ సందర్భంలో బాగారెడ్డిగారు చెప్పిందేమంటే, ఆ కమిటీలో నాకు బాధ్యతవుందని లేక నాది తప్పువుందని నిర్ణయంచేస్తే రాజీనామా చేస్తామన్నారు, అండే అది హైపవరు కమిటీ ఎ. సి. బి.కందే కూడ. పత్రికలలో ఏమి వచ్చింది ఏమి రాలేదనేది కాదు, నూటికి 90 పాళ్లు నిజం వుండవచ్చు, వుండక పోవచ్చు, దానిలోకి పోవడంలేదు. ఆ రికార్డ్సు మీవద్దకు రాలేదు, ఉన్న రికార్డ్సు మీ వద్దకువచ్చి-వారం రోజులవరకు అని వాయిదా వేయకుండా-ప్రతిపక్షాలవారితో కూర్చుని చర్చించి ఒక అభిప్రాయానికి రావడం అవసరం, లేకపోతే శాసనసభను వాయిదావేస్తూ, ఎ.సి.బి.లో లేకపోతే మంచిదికాదు. హౌస్‌కు బాధ్యతవుంది. కాదంటే మీరు అక్కడ వుండవలసిన అవసరంలేదు, మేము ఇక్కడ వుండవలసిన అవసరం లేదు. ముఖ్యమంత్రిగారు ఆ రికార్డును ఈరోజు సాయంత్రం ఇస్తారో, రేపు ఉదయం ఇస్తారో, కాని యీ వారంలో టైము తీసుకొని అది తేల్చవలసిన అవసరంవుందని చెబుతున్నాను.

SRI M. VENKAIAH NAIDU : Why did not the cheif Minister present?

MR. DEPUTY SPEAKER : As soon as I go to the chambers I will speak to the cheif Minister and see that the fille is brought, we will immediately go into that.

SRI S. JAIPAL REDDY : I bring another point to your notice. నేను మనవి చేసేదేమంటే, యీ సమస్య మీకు అప్పగించడం జరిగింది. మీకు అప్పగించిన తరువాత మీతో ప్రసక్తిలేకుండా ప్రమేయంలేకుండా ముఖ్యమంత్రిగారు అర్థాంతరంగా ఆకస్మికంగా దానికి సంబంధించిన పోర్టుఫోలియోను మార్చడం-మీకు అప్పజెప్పిన కొన్ని గంటల్లోనే-జరిగింది. ఎందుకు జరిగింది ?

SRI M. VENKAIAH NAIDU : will it not affect the case?

మిస్టరు డిప్యూటి స్పీకరు : ప్రభుత్వం చేయకపోతే ఎందుకు చేయలేదని అడగడం భావ్యమా ?

It is upto the Government to send it. Why should I ask when they have given assurance ?

SRI M. VENKAIAH NAIDU : The Speaker has got every right to call for the file from the Government.

MR DEPUTY SPEAKER : Why should I ask them ? It is upto them to send it to me. That is a different issue.

SRI M VENKAIAH NAIDU : What we are all appealing to the Chair is will this not amount to shifting the case ? Will this not prejudice the case ?

MR. DEPUTY SPEAKER : Why don't you take it like this. The Leader of the House is over-burdened with number of portfolios. So he is given the Legislature apart from Medical and Health.

SRI M. VENKAIAH NAIDU : The Legislature business is more than Law and Courts.

MR DEPUTY SPEAKER : It is the Chief Minister's prerogative. I cannot qnestion it.

శ్రీ గౌతులచ్చన్న : మీకు ఫైలు అప్పజెబుతామని శాసనసభలో డిక్లేరుచేసిన తరువాత మీరు అంగీకరించిన తరువాత వారు నిర్ణయించే అధికారం కాదు.

MR. DEPUTY SPEAKER : I told you already. I will have a discussion with the Chief Minister and inform the House.

శ్రీ గౌతు లచ్చన్న : పోర్టుఫోలియో అనేది - యీ సమస్య మీ వద్దకు వచ్చింది, ఆ సంఘటనగురించి తెచ్చారు. సంఘటన వచ్చినతరువాత అసలు సమస్య మరచిపోతే కొంప మునుగుతుంది. మీ పొజిషనులో పెట్టడం జరిగింది. ఫైల్సు వెంటనే కావాలని చెప్పడం జరుగాలి.

You have got every authority to call for the file immediately.

శ్రీ పి. సుందరయ్య : ప్రతిపక్ష నాయకులుగావున్న మాకు, ఏ ఫైలు ఎక్కడ దాచిపెట్టినా బయటకు తీసేశక్తి మాకువుంది. ముఖ్యమంత్రిగారు, మంత్రి గారు హౌస్ కమిటీముందు-స్పీకరుగారి ముందు ఫైల్సు పెడుతామని యీ హౌస్‌లో హామీ ఇచ్చారు. ఫైల్సు దాచిపెడితే-వాటిని బయటకు తీసి ఎక్కడ ఏమి జరిగింది ప్రజలకు చెప్పగలుగుతారు, ప్రతిపక్ష నాయకులు.

MR. DEPUTY SPEAKER . But the Chief Minister is not available in the House.

శ్రీ గౌతులచ్చన్న : ఫైల్సు తెప్పించి డిస్కస్‌చేయండి.

MR. DEPUTY SPEAKER : I will do it in the meantime.

## MATTER UNDER RULE 329

**Re : Collusion of Jayanthi Janata Express with a tourist Bus, at Kolanur Railway Crossing.**

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి : అధ్యక్షా, ఈ నెల 21నాడు దుఃఖకరమైనటు వంటి, బాధాకరమైనటువంటి ఒక దుర్ఘటన జరిగింది. కరీంనగరం జిల్లాలోని కొలనూరు రైల్వే క్రాసింగ్‌వద్ద జయంతి-జనతా ఎక్స్‌ప్రెస్ ప్రైవేటు బస్సును ఢీకొన్న పర్యవసానంగా 60 మంది చనిపోయారు. మిగతావారు గాయపడడం జరిగింది. ఇంత ఘోరమైనటువంటి సంఘటన మన ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికి జరుగలేదు. చాలా బాధాకరమైనటువంటి సమస్య. దుఃఖకరమైనటువంటి సంఘటన. పెద్దలు పిల్లలు, యువకులు యీ దుర్ఘటనలో ఆహుతి కావడం జరిగింది. ఈ దుర్ఘటనకు ప్రధాన కారణం కేంద్రప్రభుత్వం యీ రైల్వేక్రాస్‌వద్ద గేటుమెన్‌ను నియమించక పోవడం ఒకటి, రాష్ట్రప్రభుత్వంకూడ ఎన్నోసార్లు క్రాస్‌రోడ్స్ కట్టాలని శాసన సభలో చెప్పినప్పటికి, కేంద్రప్రభుత్వానికి రికమండు చేయకపోవడం రెండవది. అందుకే యీ సంఘటనలు జరుగుతున్నాయి. ఈ సంఘటనలో మరణించినవారికి గాయపడినవారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరుతున్నాను.

SRI M. VENKAIAH NAIDU : It is a matter concerning with General Administration Department and R & B. He says the Leader of the House wi l answer. G. A. D. is looksd after by the Chief Minister.

MR. DEPUTY SPEAKER : The Leader of the House can answer on behalf of the Chief Minister or on behalf of any Minister.

SRI M. VENKAIAH NAIDU : He can intervene but the Minister should be present,

10-30 a. m. శ్రీ గౌతులచ్చన్న : అధ్యక్షా, ఏవరూ పట్టించుకోని సబ్జెక్టు అన్న లీడర్ ఆఫ్ ది హౌసు చూస్తారని అనుకోవాలా ?

SRI M. VENKAIAH NAIDU : This is a serious incident.

MR. DEPUTY SPEAKER : The Chief Minister has gone to the other House to move a condolence resolution on the demise of Sri J. B. Kriplani.

SRI M. VENKAIAH NAIDU : It was such a serious incident and even the Central Minister has flown from Delhi. Our Chief Minister has not gone to that place. He nas gone afterwords. But atleast he must be present in the House to-day.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి (నర్సాపూర్) : అధ్యక్షా, ఈ దుర్ఘటన జరిగింది. ఇందులో 60 మంది చనిపోవడం, 20, 30 మంది గాయపడడం జరిగింది. ఇది జరగడానికి ప్రధానంగా కేంద్రప్రభుత్వం గేట్ మాన్‌ను నియమించకపోవడం. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోకపోవడంవల్ల ఈ దుర్ఘటన సంభవించింది. ఈ దుర్ఘటనలో మరణించినవారికి, గాయపడినవారికి ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని, వారికి అన్ని సౌకర్యాలు కలుగజేయాలని కోరుతూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ వి. రంగారావు : ఇంతకు ముందు ఒక ప్రశ్న వచ్చినది. రైల్వే క్రాసింగురోడ్డు గురించి వచ్చినప్పుడు ఆర్ అండ్ బి మినిష్టరుగారు సరైన సమాధానం ఇవ్వలేకపోయారు. ఈ యాక్సిడెంటువల్ల 60మంది చనిపోయారు. 30మందికి గాయాలు అయినవి ఈ విధంగా కనీవినీ ఎరుగని సంఘటన జరిగింది. నేను రాష్ట్ర ప్రభుత్వానికి ఒక విషయం మనవిచేస్తున్నాను. ఎక్కడైతే క్రాసింగు రోడ్లు ఉన్నాయో అక్కడ గేట్ మాన్‌ను నియమించేట్లు చూడాలి. అక్కడ డబుల్ లైను ఉండడంవల్ల వచ్చే రైలును కనిపెట్టలేకపోయాడు. అందుచేత వీలైనంతవరకు రాష్ట్ర ప్రభుత్వం కాని మునిసిపాలిటీలుకాని వాటి భాగాలు అవి ఇచ్చి సెంట్రల్ గవర్నమెంటుమీద ఒత్తిడిచేసి రైల్వేక్రాసింగు రోడ్డుదగ్గర ఒంతెనలు నిర్మించాలి. లేకపోతే గేట్ మాన్‌ను అయినాపెట్టాలి. ఆవిధంగా వచ్చిపోయే వాహనాలను ఆపు చేసే ఏర్పాటు చేయాలని, భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరుగకుండా చూడాలని మనవిచేస్తున్నాను. చనిపోయిన కుటుంబాలవారికి, గాయాలు తగిలినవారికి ఎక్స్‌గ్రేషియో కూడా అందజేయాలని మనవిచేస్తూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ కొరటాల సత్యనారాయణ (రేపల్లి) : అధ్యక్షా, కోలనూరులో జరిగిన ఈ సంఘటన చాలా దిగ్భ్రాంతిని కలుగజేసినది. ఇది జరిగి రెండు రోజులు అయింది. మరల ఈ రెండురోజులలో జరిగిన దుర్ఘటనల గురించి పత్రికలలో వార్తలు వచ్చినవి. కర్నూలు జిల్లాలో ఒక యాక్సిడెంటు. పశ్చిమగోదావరి జిల్లాలో మరొక యాక్సిడెంటు జరిగాయి. పశ్చిమగోదావరి జిల్లాలో జరిగిన యాక్సిడెంటులో ఒక గర్భవతి, బిడ్డ మరణించడం జరిగింది. ఈ విధంగా నిత్యం రైల్వే క్రాసింగ్సు దగ్గర యాక్సిడెంట్సు, జరుగుతున్నటు పేపర్సులో చూస్తూనే ఉన్నాము ఇది సామాన్యమైపోయినది అత్యవసరంగా అన్ని లెవెల్ క్రాసింగ్సు దగ్గర బ్రిడ్జెస్ కట్టాలంటే వ్యయంతో కూడినదికావచ్చు. కనీసచర్యలు - గేట్‌మాన్‌ను పెట్టడం. బండి వస్తున్నదని తెలియ జేసేందుకు కావలసిన చర్యలు తీసుకొనడం వ్యయంతో కూడినదికాదు. చాలా తక్కువ ఖర్చుతో ఈ ఏర్పాట్లు చేయవచ్చును. అసలు ట్రాఫిక్ నిబంధనలు అనేవి ఆంధ్రప్రదేశ్‌లో పాటించబడడంలేదని ఈ యాక్సిడెంట్సును బట్టే తెలుస్తున్నది. రవాణా నిబంధనలు ఏమి ఉన్నాయో అవి పాటించ బడుతున్నాయా? ట్రాఫిక్ అధికారులు వీటి అబ్జర్వేషన్ చేస్తున్నారా? వీటిని అమలు పరచుటకు కావలసినచర్యలు తీసుకోవడంలేదు. ఈనాడు మోటారు వెహికిల్సును ఓవర్ టేక్ చేస్తూ ఉండడం మనం నిత్యం చూస్తూనే ఉన్నాము. మనం పాటించ వలసిన జాగ్రత్తలు పాటించకపోవడంవల్ల ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి. ట్రాఫిక్ నిబంధనలు-మోటారు వెహికిల్సు నిబంధనలను ఖచ్చితంగా పాటించవలసిన అవసరం ఎంతైనాఉందని మనవి చేస్తున్నాము. ఈ యాక్సిడెంటులో చనిపోయిన వ్యక్తుల కుటుంబాలకు, గాయపడినవారికి మా పార్టీ తరపున సానుభూతిని తెలియ జేస్తున్నాను. వారికి రాష్ట్రప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియాను ఇచ్చే ఏర్పాటు చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎస్. చంద్రమౌళి (చీరాల) : అధ్యక్షా, కోలనూరులో జరిగిన ఈ యాక్సిడెంటు ఎంతో విచారాన్ని కలిగించింది. ఈ ఇన్సిడెంటు జరిగినప్పుడు జయంతి జనతా ఎక్స్‌ప్రెస్ 100 కిలోమీటర్ల వేగంతో పోతున్నది. ఈ టూరిస్టు బస్‌కాంట్రాక్టు బేసిస్‌లో వెళుతున్నది. డ్రయివరు తాగినడుపుతుండగా ఇది జరిగిందని తెలిసింది. అక్కడ ఒక చైన్‌ఉంటే అదిలాగి వెళ్ళాడనికూడాతెలిసింది. ఈ కాంట్రాక్టుబస్‌లలో ఒకే డ్రయివరుకాకుండా ఇంకొకడ్రయివరును కూడా పెట్టవలసిన అవసరం ఉంది. అచ్చట కొమరల్లి ప్రాంతంలో జాతర జరుగుతున్నది. అక్కడికి జనాన్ని తీసుకొని వెళుతూ ఉంటే ఈ ఇన్సిడెంటు జరిగింది. ఆ లెవెల్ క్రాసింగు దగ్గర గేట్‌మాన్ లేకపోవడంవల్ల ఈ దుర్ఘటన జరిగింది. అచ్చట 60మంది చనిపోయిన తరువాత ఈ విషయం మనదృష్టికి వచ్చింది. ఈ లెవెల్ క్రాసింగ్సు దగ్గర ప్రతి రోజు ఎక్కడో ఒకచోట యాక్సిడెంట్సు జరుగుతూనే ఉన్నాయి.

అందువల్ల ప్రతిచోటకూడా ఒక కాపలాదారుని పెట్టడం అవసరం. తరువాత ఇట్లాంటి జాతరలు జరిగినప్పుడు లెవెల్ క్రాసింగుల వద్ద గాని, లేకపోతే బోట్ ట్రాజిడీలుగాని జరుగుతూ ఉండడం చూస్తున్నాము. దీనికికారణం ఎక్కువ మందిని తీసుకువెళ్ళడం వలన బోటు ట్రాజిడీలు జరుగుతున్నాయి. ఇట్లాంటి పరిస్థితిలో రహదారుల శాఖవారు రక్షణ చర్యలు తీసుకొని అక్కడ ట్రాఫిక్‌ని కంట్రోలు చేయవలసిన అవసరం ఉంది. ఈ సందర్భంగా సెంట్రల్ గవర్నమెంటు వారు పి. సి. సేథీగారు వెయ్యిరూపాయలు చనిపోయినవారి కుటుంబాలకు 750 రూపాయలు ఇండివిడ్యువల్ పెర్సన్‌కి ఇస్తామని ప్రకటించారు. ఎక్స్‌గ్రేషియా మన స్టేటు గవర్నమెంటువారు రెండువేల రూపాయలు చనిపోయినకుటుంబానికి 500రూపాయలు
10-40 a. m. దెబ్బలు తగిలినవారికి ఇస్తామని ప్రకటించారు. కాని ఆ సంఘటన చూస్తే ఇది చాల తక్కువ అనేది నిర్వివాంశం. అందువల్ల దీనికి ఎక్కువగానే ఎక్స్‌గ్రేషియా కనీసం చనిపోయిన వారి కుటుంబాలకు 10వేలు అయినా ఇవ్వాలని కోరుతున్నాను. అవసరమైతే ఈ టూరిస్టు బస్సులవారి దగ్గరనుంచి కూడా దీనిని వసూలు చేసుకోవలసిన అవసరం ప్రభుత్వానికి ఉందని భావిస్తూ ఈ విషాదసంఘటనకు మా జనతా పార్టీ తరపున సానుభూతి తెలియజేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి : (కమలాపూర్) : ఇది మా జిల్లాలో జరిగిన విషాద సంఘటన. దీనిని నేను సంతాప తీర్మానంగా భావిస్తున్నాను వేరే సంతాప తీర్మానం ప్రవేశపెట్టే అవకాశం లేనందున దీనిని సంతాపతీర్మానంగా భావిస్తున్నాను. చాలదుఃఖకరమైనవిషయము. ఇది వింటూనే అందరూ దుఃఖములో మునిగిపోయారు. ఈ సంఘటన మొదటికాదు. ప్రపంచములో ఎక్కడా జరగనన్ని ఏ రాష్ట్రములో ఏ దేశములో జరగనన్ని రైల్వే ఏక్సిడెంట్సు మనదేశములో జరిగినాయి. ఈ సంవత్సరమే 160 రైల్వే ఏక్సిడెంట్సు జరిగినాయి. ఈ మూడు నాలుగు రోజులలో 6 ఏక్సిడెంట్సు జరిగినాయి. కాని పోయిన 3 నెలలలోను రెండుసార్లు రైల్వే ఫేర్సు పెంచడం జరిగింది. ఈ దేశంలో జనం ప్రాణానికి ప్రభుత్వం బాధ్యతలేదు. చీమ కుట్టినట్టు అయినా ఊహించరు. ఇది సెంట్రల్ ప్రభుత్వపు క్రిమినల్ నెగ్లిజెన్సు వల్లనే జరుగుతూ ఉన్నాయి. సెకండు వరల్డు వార్‌లో చనిపోయిన వారి కన్న ఈ కేంద్ర ప్రభుత్వపు రాష్ట్రప్రభుత్వపు ఫైరింగుల వల్ల చనిపోయిన వారి సంఖ్య అధికము. కేంద్ర ప్రభుత్వం వద్ద దానికి డబ్బులేదని అంటుంది. 41వేల లెవెల్ క్రాసింగ్సు ఉన్నాయి. వీటిలో 14వేల క్రాసింగులకే గేట్లు మాన్డ్ గేట్లు ఉన్నాయి. ఎంత క్రిమినల్ నెగ్లిజన్సో చూడండి. గేట్లు పెట్టడానికి దానికి డబ్బులేదనే ఈ ప్రభుత్వం ఇకపరిపాలనచేసి అధికారం కోల్పోయిందని మనవిచేస్తున్నాను. ఏషియన్ స్పోర్ట్సుకొరకు వెయ్యికోట్ల రూపాయలు ఖర్చుపెట్టే ఈ ప్రభుత్వం ఒక గేటుకట్టలేదు. ఒక మెడుగేటు కట్టలేదు. చాల విచారకరమైన విషయం. అందువల్ల ఈ ఆగస్టు

హవుసుద్వారా Iam protesting at the attitude of the Central Government. ఈ విషయంలో తక్షణమే ఈ 41వేల లెవెలు కాస్సింగ్సు దగ్గర మేన్‌డుగేటు పెట్టించాలి. మని స్టేటు గవర్నమెంటు ఒక ఉత్తరమైన వ్రాశారా? ఈ మంత్రివర్యులుగాని, ఈ ఆఫీసర్లు ఈ ఇంజనీర్లు గాని లేదు. They dont's brother. ఈ లెవెల్ కాస్సింగుదగ్గర రోడ్డు కూడా వంకరగా వోయడం జరిగింది. లెవెలు క్రాసింగు దగ్గర స్ట్రెయిటుగా రోడ్డు పోయాలి. ఇది డబుల్ రెయిల రోడ్డు. ఒక టేసారి రెండురైళ్ళు ప్రయాణంచేస్తాయి అక్కడ. అక్కడ జరిగింది ఏమిటంటే మాలగాడీ పోగానే పాపము బస్సుని ముందుకు నడిపాడు డ్రైయివరు ఇక మళ్ళీ ట్రెయినులేదని. అక్కడ కొంచెము కర్వులాగఉంది. అందుచేత కేంద్రప్రభుత్వం డబ్బుఇవ్వకపోయినా రాష్ట్ర ప్రభుత్వం అయినా మేన్‌డుగేటు పెట్టాలి. ఈ అవకాశాన్ని పురస్కరించుకుని ఐతే సంతాప తీర్మానంగా భావించి 60 మంది చనిపోయారు. ప్రాణాలు పోగొట్టుకున్న వారికి ఆత్మశాంతికలగాలని కోరుకుంటున్నాను.

శ్రీమతి బి. ధన సూర్యావతి : ఈ దుర్ఘటనలో 60 మంది ప్రాణాలు పోగొట్టు కున్నందుకు విచారిస్తున్నాను. దీనికికారణం ప్రభుత్వంయొక్క నిర్లక్ష్యతేనని చెప్పక తప్పదు. వారికి కొద్దోగొప్పో ఎక్స్‌గ్రేషియా ఇచ్చి కళ్ళనీళ్ళు తుడవడం కాకుండా ఇప్పుడు నిత్యావసర వస్తువుల ధరలు అన్ని పెరిగిపోయాయి. బస్సురేట్లు కూడా పెరిగాయి. ఈ పరిస్థితిలో కళ్ళ నీళ్ళు తుడవడం కాకుండా వారికి కనీసం కుటుం బానికి 10,000 రూపాయలుఅయినా ఇస్తేగానిచాలదు. అరచేతిలో వైకుంఠం చూపిం చినట్లే లాభంలేదని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. వెంకట్రామ్ : 20-3-82వ తేదీన 1 1/2 గంటలకు ఎ. పి. ఆర్ 6127 అనే నంబరు కలిగిన టూరిస్టు బస్సు 93 మందితో ప్రయాణం చేస్తూ కొల నూరు రైల్వే లెవెలుకాస్ దగ్గర కాజీపేట బలార్షాలైనుమీద కాజీపేట వెళ్ళేటటు వంటి ఒక గుడ్సుట్రెయిను అక్కడ ఉన్నది. ఆ తరువాత జయంతి జనతా ఎక్స్ ప్రెస్‌తో కొలిజన్‌జరిగి 60మంది ప్యాసెంజర్సు చనిపోవడం 38 మంది గాయపడడం జరిగింది. వారందరినీ కూడా ఎం.జి.ఎం. హాస్పటల్ వరంగల్లుకి, ఎవరైతే ఇన్‌జర్ అయినారో వారందరినికూడా పంపించడం జరిగింది. రైల్వే ఏంబులెన్సు కోచిలో వారికి వెంటనే ఫస్టు ఎయిడ్ అన్‌ది స్పాట్ ఇచ్చిన తరువాత ఈ ఏంబులెన్సుకోచిలో ఎం.జి.ఎం. హాస్పటల్‌కి వరంగల్లుకి పంపించడంజరిగింది. ఈ 38 గాయపడినటు వంటివారిలో ఐదుగురు హాస్పటల్‌లోమరణించారు. మొత్తం 60మంది చనిపోయారు అని చెప్పి మనవిచేస్తున్నాను. మరి ఆరుగురు ఈ గాయపడిన వారిలో అవుట్ పేషెంట్సుగా ట్రీట్‌చేయబడుతూ ఉన్నారు. 27గురు హాస్పటలులో ఉన్నారు. ఈ చనిపోయినవారంతా యాదవులు తెలగ అనే కులానికి చెందినటువంటి వెనుకబడిన తరగతివారు. పెద్దపల్లి తాలూకాలో ఉన్నటువంటి ఐదు గ్రామాలకు కరీంనగరు

తాలూకాలో ఉండే రెండు గ్రామాలకు సుల్తానాబాదులో ఒక గ్రామానికి సంబంధించినటువంటివారు. ఈ పాసెంజర్లు అందరుకూడా కొమరపల్లి అని జనగాం తాలూకాలో ఉన్న ఒక గ్రామంలో ఉండేటటువంటి జాతరను చూడడానికి వారు వెడుతూ ఉన్న సందర్భంలో ఈ దురదృష్టకరమైనటువంటి సంఘటన జరిగింది. ఈ వార్త వినగానే నేను నా సోదరమంత్రివర్యులు అయినటువంటి ఉప ముఖ్యమంత్రిగారిని తరువాత టెక్నికల్ ఎడ్యుకేషన్ మినిష్టరు అయిన హయగ్రీవాచారిగారిని, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ మినిష్టరు అయినటువంటి వెంకటేశ్వరరావుగారిని వారి ముగ్గురిని కూడా ఏక్సిడెంట్ స్పాట్‌కి వెళ్ళి రిలీఫ్ ఆపరేషన్సులో పాల్గొనమని విజ్ఞప్తిచేయడం జరిగింది. అదేరకంగా డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్‌ని కూడా వెంటనే ట్రీట్‌మెంటుకి కావలసినటువంటి పరికరాలు తీసుకుని తగినటువంటి డాక్టర్లనుకూడా పంపించమని మరియు రైల్వే అథారిటీస్ చేసే సేవలనుకూడా కోఆర్డినేట్ చేసుకుంటూ అందరూ కలిసి తగినసహాయచర్యలు తీసుకోవలసిందిగా వారిని ఆదేశించడం జరిగింది. అట్లాగే ఒక కంట్రోలు రూము కూడా ఏర్పాటు చేసి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ ఆఫీసులో ఏ విధంగా వారందరు అది ప్రోగ్రెస్ అవుతూ ఉన్నదో ఏవిధంగా రిలీఫ్ ఆపరేషను జరుగుతున్నవో మానిటర్ చేయటానికి ప్రత్యేకంగా ఇందుకుగాను ఒక కంట్రోలురూముఏర్పాటుచేయడంకూడా జరిగింది తరువాత బ్లడ్ డొనేషన్స్ ఇచ్చేవారిని కూడా ఎలర్టుచేసి బ్లడ్ ఎవరికి అయితే కావలసి ఉంటుందో వారికి రెడీగా ఉండేదానికిగాను తగిన ఏర్పాట్లు చేయడం జరిగింది. 21-3-1982వ తేదిన నేను కూడా ఏక్సిడెంటు స్పాట్‌కి వెళ్ళి అక్కడ ఉన్నటువంటి అహృదయవిదారక ఇన్సిడెంటు చూడడం జరిగింది. వారందరిని చనిపోయిన వారి బంధువులను పరామర్శ చేయడం జరిగింది. అట్లాగే వరంగల్లుకి వెళ్ళి గాయపడినవారిని అందరినికూడా నేను చూసి వచ్చాను. అక్కడ జరుగుతున్నటువంటి వైద్యసహాయం, సదుపాయలు అన్నిటిని కూడా పరీక్షచేయడం జరిగింది.

10-56 a.m. గవర్నమెంటు వైపు నుంచి వారి కుటుంబాలకు ఉండే స్థితిగతులనుబట్టి ఆర్థికంగా యేమయితే చేయదగునో అవన్నీ చేయడానికి తగిన వివరాలను ప్రభుత్వానికి పంపించాలని కలక్టరుకు చెప్పడం జరిగింది. అంతే కాకుండా చనిపోయిన వ్యక్తి కుటుంబానికి రూ. 2,000లు తర్వాత దెబ్బతగిలిన వారికి రూ. 500లు ఎక్స్‌గ్రేషియా పేమెంట్ చెయడానికి ఆర్డర్ చేయడంజరిగింది. అందులో కొంతమంది అర్ఫన్స్‌గా ఉన్నవారు, తల్లిదండ్రులను, బంధువులను పూర్తిగా పోగొట్టుకున్నటువంటి కొంతమంది పిల్లలుఉన్నారు. వారికి గవర్నమెంటు హోమ్స్ యేర్పాటు చేసి వారికి ఫ్రీ ఎడ్యుకేషన్, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్ తగినవిధంగా అన్ని సౌకర్యాలు యేర్పాటుచేయవలసినదిగా ఆదేశాలు యివ్వడంజరిగింది. వరంగల్లు జిల్లా, కరీంనగర్ జిల్లా కలక్టరును మిగతా అధికారులను వారికి అన్ని సౌకర్యాలు యేర్పాటుచేసి, పోస్టుమార్టం చేయడానికి సంబంధించి యెవరయినా క్లెయిమ్ చేయకుండా డెడ్ బాడీస్

ఉన్నట్లయితే వారందరికీ దహనం యేర్పాట్లు కూడా చేయడం జరిగింది. దురదృష్ట సంఘటన జరగడం చాలా హృదయవిదారకమైన విషయం. ఇటువంటి సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవలసిందిగా ఆర్. అండ్. బి డిపార్టు మెంటును, మిగిలిన డిపార్టుమెంట్స్‌ను ఎలర్ట్ చేయడం జరుగుతుంది. అక్కడికి రైల్వే మంత్రి శ్రీ పి. సి. సేథ్‌గారు కూడా వెళ్ళినారు. మల్లిఖార్జునగారు కూడా అవన్నీ చూడడం జరిగింది. అక్కడ ఆ చైన్‌బదులు గేటు యేర్పాటు చేయాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. మొత్తం మీద అన్‌మేన్ లెవిల్‌క్రాసింగ్ యీ విషయంలో తగిన శ్రద్ధ తీసుకోవలసిన అవసరం కనపడుతోంది. అందుకు తగిన సూచనలు రైల్వేకు ప్రభుత్వం చేస్తుందని మనవిచేస్తూ, యీ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం యే జాగ్రత్తచర్యలు తీసుకోవలసి ఉంటుందో ఆ చర్యలు తీసుకోవడానికి ప్రయత్నం చేస్తుందని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి: చనిపోయిన వారంతా బీదవారనేది ముఖ్యమంత్రిగారికి తెలుసు. వారు కూడా అక్కడకు వెళ్ళి వచ్చినారు. డిప్యూటీ ముఖ్యమంత్రిగారు కూడా వెళ్ళివచ్చినారు. మొత్తం కుటుంబాలకు కుటుంబాలే పోయినాయి. నేను మనవి చేసేదేమిటంటే రూ 2,000లు సరిపోదు. మా జిల్లా కాంగ్రెసు ఎం. ఎల్. ఏ. లు కూడా మాట్లాడినారు. రూ. 10,000లు ఎక్స్‌గ్రేషియా వారికి యిస్తే ఉపశమనం ఉంటుంది. దానికి ముఖ్యమంత్రిగారు చేయడానికి ఏదో ఒకటి డిసైడ్ చేయాలి.

శ్రీ గౌతు లచ్చన్న: ఈ సంఘటనే కాకుండా నిన్న మొన్న కర్నూలు లైను లోను, హవురాలైనులోను యిటువంటి సంఘటనలు జరిగినాయి రైల్వేవారు మెయిన్ లైన్‌లో యీ అన్ మేన్‌గేట్స్ ఉంచడంలో యింతవరకు చేసినటువంటి నెగ్లిజెన్స్‌ను రెక్టిఫై చేయడానికి మొత్తంమీద యెక్కడా కూడా అన్‌మేన్‌లెవిల్‌క్రాసింగ్ లేకుండా చేయాలనేది. అందుకు మన ప్రభుత్వం తగిన శ్రద్ధ తీసుకోవాలి. జనార్ధనరెడ్డిగారు చెప్పినట్లు చనిపోయిన వారి కుటుంబాలకు అవసరమైన ఉపాధి కల్పించాలి. ఎక్స్ గ్రేషియా రూ. 5,000ల వరకు పెంచితే బాగుంటుంది. ప్రభుత్వం అది ఆలోచిస్తుందా?

SRI B. VENKATRAM : I take note of the suggestion. Sir.

శ్రీ ఎం వెంకయ్యనాయుడు: చనిపోయిన వారి ఫేమిలీస్‌లో ఎల్జిబిలిటీఉన్న పర్సన్స్ ఉంటే వారికి రైల్వేలో చిన్న ఉద్యోగాలు యిచ్చే అవకాశం ఉంటుంది. ఆ విషయం ముఖ్యమంత్రిగారు వారికి తెలియజేస్తే బాగుంటుంది.

శ్రీ బి. వెంకట్రాం: నేను యిందాక యీ స్టేట్‌మెంట్ చేసినప్పుడు మనవి చేసినాను. ఆయా కుటుంబాలలో వారికి ఉండే పరిస్థితులను బట్టి ఒక వేళ భర్త

చనిపోతే భార్యకు సహాయంచేసే అవకాశం ఉందా? లేక ఆ భర్త, భార్య యిద్దరు చనిపోయి పిల్లలు మాత్రమే బ్రతికిఉంటే వారికి జరిగేసహాయం యేమిటి? ఈ విషయాలన్నీ. ఉద్యోగం లేని వారికి ఉద్యోగం యివ్వటం. ఒకవేళ కాలు, చేయి పోతే ఆర్టిఫిషియల్ యిన్‌స్ట్రిమెంట్స్‌తో సహాయం చేయటం వారు రీహేబిలిటేట్ కావడానికి తగినట్లు సమగ్రమైన నివేదికయివ్వాలని చెప్పడంజరిగింది. అటు రైల్వే వారి ద్వారా కాని యిటు మన ప్రభుత్వంద్వారా కాని యేవిధంగా వీలయితే సహాయం చేయడానికి తగిన పద్ధతిగా రిపోర్టు యివ్వాలని చెప్పి ఆరకమైన చర్యలు తీసుకోవడానికి కలక్టర్లకు ఆదేశం యివ్వడం జరిగింది.

SRI M. VENKAIAH NAIDU : I am not a signatory, but even then I request that this map be taken up on humanitarian grounds.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : విత్ రిగార్డ్స్‌టు సిమ్మెంటు డిపోమీద ఆ ఫైలును అప్పగిస్తారని చెప్పినారు.

శ్రీ బి. వెంకట్రాం : మీ కన్వీనియంట్ టైము ఫిక్స్‌చేస్తే that will be submitted tomorrow.

SRI M. VENKAIAH NAIDU : I bring to the notice of the Chair to recall our discussion on the A.C.B. enquiry.

MR. DEPUTY SPEAKER : Let this 329 be over.

SRI B. VENKATRAM : Sri Baga Reddy has told me in the morning that he is ready with the file and anytime you order he will hand over the file. The Speaker's convenient time may be given and that would be handed over.

(interruptions)

MR. DEPUTY SPEAKER . No more discussion on this.

శ్రీ గౌతు లచ్చన్న : ఆ టైము చెప్పండి.

MR. DEPUTY SPEAKER : I will inform.

SRI B. VENKATRAM : Hon'ble Speaker may kindly inform the convenient time to the Opposition leader, Government Chief Whip as well as the Minister concerned including myself.

MR. DEPUTY SPEAKER : Yes.

శ్రీ వడ్డె రంగారావు : ఇందాక వారు చెప్పింది జనరల్‌గా చెబితే సహాయం జరగదు. దీనికి ఒక ఆఫీసరును అప్పాయింట్ చేస్తారా ?

శ్రీ బి. వెంకట్రాం : వడ్డె రంగారావుగారి ఆవేదన అంతా అనుకున్నది సక్రమంగా జరగాలని అందుకు ఒక ఆఫీసరును అప్పాయింట్ చేయాలని అడగడం జరిగింది. ఈ విషయం యెంతవరకు జరిగిందో తెలుసుకొమని నా పర్సనల్ ఆఫీసరు ఎ. పి. ఎస్. రెడ్డిగారిని కోరడం జరిగింది. కాబట్టి గౌరవ సభ్యులకు ఆ విషయంలో ఆవేదన అవసరం లేదు.

## Re : Acute drought conditions prevailing in Mahaboobnagar and Nalgonda districts.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి (గద్వాల) : అధ్యక్షా, యీనాడు మహబూబ్ నగర్ జిల్లాలో కొన్ని ప్రాంతాలలో, నల్గొండ జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో నెలకొని ఉన్న దారుణపరిస్థితులను చూస్తూ ఉంటే యెంతో ఆవేదన కల్గుతోంది. ముఖ్యంగా మహబూబ్ నగర్ జిల్లాలో గద్వాల్‌తాలూకాలో, అలంపూర్ తాలూకాలో యిత్యాల సర్కిల్, కొల్లాపూర్ తాలూకా శ్రీరంగం ఫిర్కా వనపర్తి తాలూకాలో కల్వకుర్తి తాలూకాలు కరువుకోరలకే ఉన్నాయా అనే పరిస్థితి యేర్పడింది. వర్షాభావం వల్ల డిశంబరు నెలనుంచి యెన్నో గ్రామాలలో తీవ్రమైన మంచినీటి కొరత యేర్పడింది. అక్కడ కార్యక్రమాలు నత్తనడక నడుస్తూ యెంతో మందకొడిగాజరుగుతున్నాయి. ఈ పరిస్థితిలో స్వతంత్రంవచ్చి యింతకాలం అయినా కాని వారి జీవితం గడుపు కోవడానికి వేరే ప్రాంతానికి వలస పోవలసి వస్తోంది అంటే యెంత విచారకరమైన విషయమో మనవిచేస్తున్నాను. అంతేకాకుండా యీ కరువు నివారణ కార్యక్రమాలు చేపట్టడంలో నిర్లిప్తత అధికారులలో కూడా కనపడుతోంది. ఒక ప్రక్కన యెన్నో కార్యక్రమాలు చేపడుతున్నామని చెబుతున్నారు కాని డబ్బులు రావడంలేదని చెబు తున్నారు. డ్రౌట్ రిలీఫ్ కమీషనర్ యెంతోపటాటోపంతో వచ్చి కొన్నిప్రాంతాలు తిరిగి వెళ్ళడం జరిగింది. కార్యక్రమాలు చేపడతామని చెప్పడం జరిగిందో దానిని గురించి కలెక్టరు దగ్గరకు పోయి యీ కార్యక్రమాలు గురించి డ్రౌట్ రిలీఫ్ కమీష నర్‌గారు చెప్పినారు కదా మీరెప్పుడు చేపడతారని అడిగితే మాకు డబ్బులు రాలేదు యెట్లా చేస్తామని జిల్లాఅధికారులు చెబుతున్నారు. ఈ పరిస్థితి నుంచి యీ జిల్లాను కాపాడాలంటే కొంత ప్రత్యేకదృష్టితో చూసి యీ కరువు నివారణ కార్యక్రమాలు పెద్ద యెత్తున చేపట్టి ముఖ్యంగా యీ మంచినీటికొరతను తీర్చడానికి ప్రతితాలూకా హెడ్‌క్వార్టర్స్‌లోపల ఒక రిగ్‌ను అక్కడనే స్టేషన్ చేస్తూ కొంత డబ్బు సమితి పరిధిలో కాని ఆర్.డి.ఓ. పరిధిలో కాని ఉంచితే యెప్పుడయితే అవసరంఉంటుందో తక్షణం అక్కడ రిగ్‌ను యేర్పాటుచేయడానికి, డెవలప్‌మెంట్ వర్క్సు చేపట్ట డానికి వీలుగా ఉంటుంది. ఆవిధంగా ఉండేటట్లు చేపట్టాలని మనవిచేస్తున్నాను.

మీరు ఈ కార్యక్రమాలను వార్ ఫూటింగులో జరపకపోతే ప్రజలకు అన్యా యము చేసినవాళ్లమవుతాము. ముఖ్యమంత్రిగారు రెవిన్యూ మంత్రిగారు వారికి సవి

నయంగా ఫీద్వారా మనవి చేసేది ఏమిటంటే ఈ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని ఉంచవలెనని కోరుతున్నాను. పెట్టిఎత్తున ఆర్థిక సహాయ కార్యక్రమాలు మొదలుపెట్టి, బ్యాంకులు ఋణ సహాయము చేసేటట్లు చూడవలెనని మనవి చేస్తున్నాను. బ్యాంకులు ఇపుడు ఋణాలు యివ్వడానికి ముందుకు రావడంలేదు. స్టాపుచేశాను కరువు ప్రాంతాలలో అన్ని బకాయిలను ఆపివేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. అధికారులను ఆ ప్రాంతా కు తక్షణము తరలించి ఋణ సదుపాయాలను కల్పించవలె నని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

11-00 a. m. శ్రీ కె. నరసింహారెడ్డి (భువనగిరి) : అధ్యక్షా, ఈ సంవత్సరము మహబూబ్‌నగర్ నల్గొండ జిల్లాలో భువనగిరి, నల్గొండ, దేవరకొండ, చింతపల్లి ప్రాంతాలలో విపరీతమైన నీటి ఎద్దడి ఏర్పడింది. భువనగిరిగురించి చెప్పాలంటే ఈ సంవత్సరము ఆ తాలూకాలో బీబీనగరు చెరువుతప్ప, మిగతా అన్ని చెరువులలో నీరులేదు. గత సంవత్సరము కనీసము బావుల క్రింద అర ఎకర చిన్న చిన్న భూములున్నవారు పంటలు పండించుకొన్నారు. ఆ అవకాశముండింది అప్పుడు. దోమకాటుద్వారా వున్న పైరు లేకుండా నాశనమైపోయింది. వున్న రిగ్‌వాటర్ వగ్గిపోయింది. రిగ్స్ వేయడంవల్ల బావులలో నీరులేకుండాపోయింది. ఈ గ్రామములో వర్షాభావము గురించి రెవిన్యూమంత్రిగారు యావరేజిన 600 మిల్లీ మీటర్ల వాటర్ పడిందని స్టేటుమెంట్‌లో చెప్పవచ్చు. రిగ్గులే 50-60 గజాల లోతువరకు వెళ్ళినా నీరు పడడంలేదు. 10-15 మిల్లీ మీటర్లుకూడా భూమి తడవలేదు. 5-3-2 సెంటిమీటర్లు - 600 సె.మీ. నీరు పడిందని స్టేట్‌మెంట్ ఇస్తూ వుండవచ్చు. వాటర్ టేబుల్ పెరగడంలేదు. బావుల క్రింద పండిన పంట దోమకాటువల్ల నాశనమైంది. తక్షణము కరువు నివారణ పనులు చేపట్టి, రిలీఫ్ మెజర్స్ తీసుకోవలెనని మనవి చేస్తున్నాను. మా దగ్గర పశు సంపద ఎక్కువగావుంది. వాటికి తగినంత గడ్డిలేదు. ముందు పశువులకు, పశుగ్రాసము సప్లయి ఏర్పాట్లుచేసి, రైతు కూలీలకు రిలీఫ్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ జి. మోహన్‌రెడ్డి : అధ్యక్షా, ఫామిన్ నల్గొండజిల్లాలో ముఖ్యంగా నా నియోజకవర్గంలో విలయతాండవమేస్తున్నది. సుమారు 15 సంవత్సరాలనుండి ఈ ప్రాంతము కరువు కాటకాలతో అలమటిస్తున్నది. ఈ సంవత్సరము 80-90 అడుగులదాకా పోతేగాని బావులలో నీరుండడం లేదు. కరువు పోయిందని అధికారులు అంటున్నారు. తప్పు రికార్డు చెబుతున్నారు. నల్గొండ తాలూకాలో నీటి ఎద్దడి చాలా తీవ్రంగావుంది. కోరుమల్లలో పంటలులేక రైతులు సర్వనాశనమయ్యారు. అన్ని ఋణాలను మాఫీ చేయాలని ముఖ్యమంత్రిగారికి. రెవిన్యూ మంత్రిగారికి విజ్ఞప్తిచేస్తున్నాను. తక్కావి ఋణాలు మాఫీ చేయాలి. ముఖ్యంగా నీరులేక ప్రజలు కటకటలాడుతున్నారు. 2-3 కిలోమీటర్ల దూరముపోతేగాని నీరు త్రాగుటకు దొరకడంలేదు. కలెక్టరుగారికి ఈ విషయంగురించి విన్నవించుకొన్నాము, వారు ఫండ్సు లేవని అంటు

న్నారు. నల్గొండజిల్లాలో కొన్ని ప్రాంతాలనుండి ప్రజలు వలస పోతున్నారు. కాబట్టి ముఖ్యమంత్రిగారు ప్రత్యేక దృష్టితో ఈ ప్రాంతములో బోర్‌వెల్స్ వేయించవలెనని ఫామిన్ రిలీఫ్ మెజర్స్ టేకప్ చేయవలెనని కోరుతున్నాను. ఈ విషయంలో నల్గొండ జిల్లా వెనుకబడినతనాన్ని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను.

శ్రీ కె. వెంకటేశ్వరరావు : అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లా విషయంగురించి 329 క్రింద తీసుకొని రావడంవల్ల సభాసమక్షంలో మేము కొల్లాపూర్, గద్వాల, వనపర్తి, శ్రీరంగపురం నాగర్‌కర్నూలు, కల్వకుర్తి తాలూకాలో మొత్తమూ అనావృష్టి ప్రాంత పీడిత ప్రదేశాలుగా జిల్లా కలెక్టరు, తమ నివేదికద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొనివచ్చిన తరువాత, ప్రభుత్వముకూడా మా విజ్ఞప్తిని వినిపించుకొని ఈ భయంకరమైన కాటక పరిస్థితిని అధికమించడానికి తక్షణమే చర్యలు చేపట్టడంలో నేటికి సఫలము కానందుకు చాలా అవేదనతో ప్రజలకున్న ఆరాటాన్ని, ఆర్తనాదాలను ప్రతిబింబింపజేయడానికి మేము ఈరోజు ఈ సభలో 329 తీసుకొని రావలసి వచ్చింది. వాస్తవము చెప్పాలంటే త్రాగుడు-నీటికొరత విపరీతంగావుంది పనిపాటలు లేక 3వ సంవత్సరము మా ప్రాంతము ప్రత్యేకంగా కొలాపురంతాలూకాలో దుర్భిక్ష దేవత తాండవిస్తూవుంటే ప్రజల ఆహాకారాలు ఒకవైపునుండి ప్రతిధ్వనిస్తూవుంటే, మనం నిర్లక్షవైఖరి అవలంబించి, రాష్ట్ర ప్రభుత్వానికీ ప్రార్థించినా ఎన్నిసారులు విన్నవించుకొన్నా వినే పరిస్థితిలో లేకపోతే ఈ ధారుణమైన దుర్భరమైన పరిస్థితిలో ప్రజలకు సమాధానాలు చెప్పుకునే స్థితిలోలేనపుడు ఆనాడు ముఖ్యమంత్రిగావున్న 11-10 a.m. పెద్దలు అంజయ్యగారి సమక్షములో టాప్‌లెవెల్ ఆఫీసర్లను కాన్ఫరెన్స్‌కు పిలిపించి, అక్కడకు జిల్లా శాసనసభ్యులను రప్పించిన తరువాత. ఆ సమావేశంలో అప్పటి రెవిన్యూమంత్రిగారు హాజరయినసంగతి మనకు తెలుసు. ఈ సమావేశములో కొన్ని నిర్ణయాలుకూడా తీసికొనిరావడం జరిగింది. నీటికొరత నివారణకోసము యీ సమావేశములో పెద్ద మొత్తము డబ్బు కేటాయిస్తామన్నారు. కానీ వాస్తవమూలో కోల్‌హాపూర్ మొదలైన ప్రాంతాలలో కేవలం త్రాగుడు నీటికొరత నివారణకోసము 20 లక్షలు పైన డబ్బు అవసరంవుంది. నేటికి 10 లక్షలు మాత్రమే రిలీజ్ చేసారు. అంతేకాదు పనిపాటలు కల్పించడానికి కరువుతో మూడు సంవత్సరాలుగా బాధపడుతూ ఉంటే పనిపాటాలకు, కరువు నివారణకు డబ్బు కేటాయిస్తామని చెప్పారు. ఇపుడు 60వేల మంది జనం కపుకాటకాలలో వృత్తులు లేక కొలహాపూర్ ప్రాంతంలో బాధపడుతున్నారు. వారికి 8 గంటల పని చొప్పున కలుగజేస్తే మొతం డబ్బు 4 లక్షల 80 వేల రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. మొత్తం ఒక కోటి రూపాయలు యీ కొల్‌హాపూర్ ప్రాంతాని యీ కరువు వారణ పదకాలకోనము కావాలని కలెక్టరు అడిగినా నేటికీకూడా ప్రభుత్వం ఏమీ యాక్షన్ తీసుకోలేదు. ఇది యిప్పటికీకూడా బర్నింగ్ ఇస్యూగానే ఉన్నది. ఎన్నిసార్లు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా ఒకే

సమాధానం వస్తున్నది. కేంద్రప్రభుత్వంవారు మా ఏరియాలను డ్రౌట్ ఏరియాగా గుర్తించడంలేదు అంటున్నారు. మన రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని కోరలేదు కాబట్టి ఇది జరగలేదు. అందువల్ల కేంద్రప్రభుత్వం ఈ విషయంలో బాధ్యత తీసుకోకపోయినా మన రాష్ట్రప్రభుత్వం అయినా బాధ్యత తీసుకొని ఈ అపదలో మన్యులను ఆదుకునే అవసరం ఎంతైనాఉంది. ఇప్పుడు మార్చినెల పూర్తికావస్తున్నది. ఇకముందు భయానక పరిస్థితులు వస్తాయి. కాబట్టి మా ప్రాంతంలోని ప్రజల ఇబ్బందులులను అర్థంచేసుకొని ప్రభుత్వం మా ప్రజలకు పనిపాటలు కల్పించేందుకు డబ్బు కేటాయించవలసిందిగా కోరుతున్నాను. ఈనాడు మన రెవెన్యూ శిస్తు కలెక్టరు సస్పెండుచేసినా కాని అచ్చటచ్చట కరువు పనులు పేరుతో పట్వారీలు ఈ సిస్తులు వసూలుచేస్తున్నారు. ఆనాడు ముఖ్యమంత్రిగారితో జరిగిన సమావేశములో కోఆపరేటివ్ లోన్సు స్టాప్ చేయాలని కొన్ని లోన్సు రీ అడ్జెస్టుచేసి షార్టు టెరమ్ లోన్సు లాంగ్ టెరమ్స్ చేయాలని ఉద్దేశించి ఇందుకొరకు రీషెడ్యూల్ చేసిన నోటిఫికేషన్ కలెక్టరు యిస్యూచేసారు. కాని ఇంకా ఆ లోన్సు జప్తులుచేసి వసూలు చేస్తున్నారు. ఈ విషయంలో రాష్ట్రప్రభుత్వం పరిశీలనచేసి మన్యులను ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి : అధ్యక్షా, గత రెండు సంవత్సరాల కాలంలో మహబూబ్‌నగర్, నల్లగొండజిల్లాలో అనావృష్టి ఏర్పడింది. ఈ రెండు జిల్లాలలో కూడా రాష్ట్రప్రభుత్వం ఆర్థికసహాయంచేసి సహాయకచర్యలు పెద్దఎత్తున చేపట్టడం జరిగింది. ఈశాన్య ఋతుపవన కాలంలో మహబూబ్‌నగర్ జిల్లాలో 626 మిల్లీమీటర్లు పడింది. మామూలూ పడే వర్షము 510 ఎం.ఎం. మాత్రమే. వర్షపాతము కనుక అది 10 శాతం ఎక్కువ. అయితే కొలహాపూర్‌లో వర్షం పడింది 17 శాతం తక్కువ. గద్వాల్‌లో 13 శాతం తక్కువ అలాంపూర్, ఇగ్వాల్ ఫిరా_లలో 23 శాతం తక్కువ. కొన్ని తాలూకాలలో మామూలుగా ఋతు వర్షపాతము తక్కువ పడింది. ఈ విధంగా మహబూబ్‌నగర్ జిల్లాలో పరిస్థితులగురించి అధికారస్థాయిలో 28-1-1982 తేదీన కలెక్టరుతో చర్చించడంకూడా జరిగింది. ముఖ్యమంత్రిగారు ఆ జిల్లాలో శాసనసభ్యులతో 30 1-82 తేదీన చర్చలు జరిపారు. తిరిగి అధికార స్థాయిలో 18-3-1982 తేదీన సమీక్షించడంకూడా జరిగింది. పై ప్రాంతాలలో భూమిసిస్తు వసూలు నిలిపివేస్తూ మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరు ఉత్తర్వులు జారీ చేసారు. రుణవసూలు విషయంకూడా వాయిదావేయడం జరుగుతుంది. నియమావళి ప్రకారం రెమిషన్ ఇవ్వబడుతుంది. ఈ విషయంలో అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇదివరకే కలెక్టరును ఆదేశించడం జరిగింది. ఆ అణాలుకన్నా తక్కువ దిగుబడి వచ్చిన ప్రదేశాలలో అప్పు ఇస్తున్న సంస్థలు మంజూరు పూర్తిచేసిన అప్పులను దీర్ఘకాలిక అప్పులుగా మార్చేందుకు లేక వాయిదాలను అనుకూలంగా సవరించ

డానికి వీలుగా కలెక్టరు ప్రకటన జారీచేసారు. మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరు ప్రణాళిక క్రింద 93 లక్షల రూపాయలు, ప్రణాళిక కాని దానిలో 18.4 లక్షలు మొత్తాలు ఇంకా ఉనాయి. వీటిని 31-3 82 వరకూ వైవ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాను. మహబూబ్‌నగర్‌లో నీటి ఎద్దడి ఏర్పడినప్పుడు మంచినీటి సరఫరా ఏర్పాటు చేయడానికి 29 లక్షలు రూపాయలు ప్రభుత్వం విడుదలచేసినది. ఈశాన్య ఋతుపవన కాలంలో నల్లగొండ జిల్లాలో 605 మి.మీ. వర్షపాతము పడింది. అక్కడ మామూలుగా 514 మి.మీ మాత్రమే. అంటే 18 శాతం ఎక్కువ. అంటే దేవర కొండ, మహబూబ్‌నగర్ తాలూకాలలో మామూలుకన్నా తక్కువగానే వర్షము పడింది. అది చెప్పుకోదగిన తరుగు కాకపోయినా ప్రభుత్వం మాత్రం అది తరుగు గానే గుర్తిస్తున్నది. అనావృష్టి సహాయ పనులు చేపట్టడానికి నల్లగొండ జిల్లా కలెక్టరు ఋతుపవన ప్రాంతాలగురించి ప్రత్యేక నివేదికలు ఏమీ ఇంతవరకూ పంపలేదు. అయితే రానున్న వేసవి నెలలో మంచినీటి కరువు ఏర్పడే ప్రమాదం ఉంది. అందు వల్ల ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకుంటుంది. ప్రతినెల పభుత్వం పరిస్థితులు సమీక్షిస్తూ ఉంది. రాష్ట్రంలో మంచినీటి ఎద్దడి ఏర్పడకుండా చర్యలు తీసుకోబడు తున్నాయి. మనవెంకటేశ్వరరావుగారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరి చూపి స్తున్నదిఅని అనడంసరైనదికాదు. ముఖ్యమంత్రిగారు మెంబర్‌నుపిలిచారు. కమిషనర్ గారు కూడా అక్కడకువెళ్లారు. వారు సత్వర చర్యలుతీసుకోవడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం దృష్టిలో ఇవి క్షామ ప్రాంతాలుగా గుర్తించబడాలి. ఇది రాష్ట్రప్రభుత్వం పరిధిలోకి రాదు. అయినా రాష్ట్రప్రభుత్వం యీ విషయంలో నిర్లక్ష్యం చూపటం లేదు. ఓట్ ఆన్ ఎక్కౌంటు కాగానే కావలసిన నిధులు సమకూరుస్తామని గౌరవ సభ్యులకు స్వయంగా చెప్పడం జరిగింది. ఇందులో నిర్లక్ష్యం, ఉదాశీనత అనేది ఏమిలేదని మనవిచేస్తున్నాను, త్రాగడానికిమంచినీరు ఏర్పాటుచేస్తామని తమద్వారా ఈ సభకు హామీ ఇస్తున్నాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి : మంత్రిగారు యింతడబ్బు యిచ్చాము అని చెబుతున్నారు కాని యీనాటివరకూ చాలాగ్రామాల్లో మంచినీటికొరకు మేముఅడిగితే కలెక్టర్లు మావద్దర దబ్బు లేదు అంటున్నారు. ప్రతి శాసనసభ్యునికి అట్లాగే చెబు తున్నారు. మంత్రిగారయితే యీ మంచినీటిసరఫరాకు జిల్లాలలో కావలసినంత డబ్బు ఉందని అంటున్నారు. మంత్రిగారు యీ మంచినీటి సరఫరా నిమిత్తము అదనంగా సమితి ప్రెశిడెంటువద్ద, ఆర్. డి. ఓ. వద్ద నిధులు పెట్టాలి. దీని విషయంలో ఒక బోర్డునుకూడా కానిస్టిట్యూట్ చేయాలనికూడా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి : మంత్రిగారు ప్రోబ్లమ్ విలేజెస్‌కి మంచినీటి సరఫరాకు డబ్బు మంజూరుచేసి అట్లు చెబుతున్నారు. ప్రోబ్లమ్ విలేజస్ నూటికి మూడు మాత్రమే ప్రకటించబడినాయి. కాని 10063 97గ్రామాల విషయంలో మంత్రిగారి సమాధానంలో

ఏమీ జవాబులేదు. మంత్రిగారు ఇచ్చినది కాంట్రడిక్టరీ స్టేటుమెంటుగా ఉంది తెలంగాణా రాయలసీమలలో నీటిఎద్దడి మే, జూన్ నెలలో బాగా ఉంటుంది. 30 సంవత్సరాలు క్రితం స్వాతంత్రం వచ్చినా ప్రభుత్వం యీ మంచినీటి విషయంలో ఏమీ చేసినది లేదు. స్టేటుమెంటులమీదనే ప్రభుత్వం బ్రతుకుతున్నది. ప్రోబ్లమ్ విలేజెస్ నూటికి 3శాతం కాకుండా మిగతా 97 శాతం విలేజెస్ నీటిసరఫరాకు మంత్రిగారు ఏమి డబ్బు కేటాయిస్తారు? మీ స్టేటుమెంటు ప్రకారం కలెక్టరు దగ్గరకువెళ్ళి ఆయన యీ మంచినీటికి డబ్బు లేదంటే నన్ను సత్యాగ్రహం చెయ్యమంటారా? నా ప్రశ్నకు మంత్రిగారు సమాధానం యివ్వాలి.

11-20 a. m. శ్రీ కె. నరసింహారెడ్డి: భువనగిరి తాలూకాలో, 18శాతం వర్షం ఎక్కువ పడ్డది అన్నారు. కామీర్‌వాగు వున్నది. బీబీనగర్, భువనగిరి చెరువులు నిండినాయి. మిగతా ఒక్క ఎకరాకూడ కాస్తులేదు. నార్మల్ రెయిన్‌ఫాల్ 600 మి.మి.లు 30ఫీట్ డెప్తుఉన్నప్పుడు. ఇప్పుడు 100ఫీట్ డెప్తుకు పోయినాయి. 500 మి.మి. యావరేజ్ వర్షపాతం అనుకుంటే రైతులకు అన్యాయం జరుగుతుంది. ఆఫీసర్స్‌ను పంపించి, నివేదికలు తెప్పించి సత్వరం చర్యలు తీసుకోవాలి.

శ్రీ కె. వెంకటేశ్వరరావు: వోట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్ పాస్ అయిన అనంతరం పనిపాటలు కల్పించడానికి డబ్బులు యిస్తాము అన్నారు. పనిపాటలు కల్పించడానికి యిస్తారా, డ్రింకింగ్ వాటర్ పర్పస్‌కు యిస్తారా స్పష్టంచేయాలి.

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి : రాష్ట్రంలో డ్రౌట్ పాకెట్స్ఎక్కడెక్కడ ఉన్నాయో దానికి సంబంధించిన ఎమ్.ఎల్.ఏ.లను పిలిచి ఏదైతే ఆఫీసర్స్ చెపుతున్నారో అవన్నీ సార్ట్ అవుట్ చేస్తాను.

## Stoppage of all activities of Posts and Telegraphs Department in Podili, Prakasam District.

శ్రీ జి.పి ఆర్.ఎస్. చౌదరి: ఆర్ టి సి. బస్‌లో టపాల్ అంతా పోతుంది. ఆర్.టి.సి.వారు టపాల్ తీసుకుపోకుండా అసౌకర్యం చేస్తున్నారు. వారికి యిన్‌స్ట్రక్షన్స్‌యిచ్చి ఆర్.టి.సి.వారు టపాల్ సక్రమంగా తీసుకుపోయేటట్లుచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎమ్. మాణిక్‌రావు : మార్చి ఫస్టు వీక్‌లో ఒంగోలు, కనిగిరిబస్-ఫస్టు బస్‌పోయేటప్పుడు సత్తెనపాడు,చెంతులు,పోలాడిగ్రామాలలోని సబ్‌పోస్టుఆఫీసులనుంచి రూట్‌బస్‌లో టపాల్ తీసుకువెళ్ళకుండా పోస్టల్ డిలేవల్ల తగాదాపడ్డారు. ఇప్పుడు వచ్చిన రిపోర్టు ప్రకారంగాఅక్కడనే ఆర్.టి.సి. ఆఫీసర్స్, పోస్టల్‌ఆఫీసర్సు కూర్చొని ఎర్లీమార్నింగ్ ఉదయం 5,5 1/2 గంటలకు వెళ్ళే బస్సులో ఈ టపాల్స్‌తీసుకువెళ్ళే ఎరేంజ్‌మెంట్ జరిగింది. అందుకు తగాదా లేదని మనవిచేస్తున్నాను.

## ANNOUNCEMENT

MR. DEPUTY SPEAKER : I have received a letter from Sri M. Adeyya and Sri C. Narayana stating that they have resigned from the Congress-I Party and would like to sit as an independent group.

SRI P. SRIRAMAMURTY : For what reasons have they resigned ?

MR. DEPUTY SPEAKER : I do not know.

## BUSINESS OF THE HOUSE

SRI V. SOBHANADREESWRA RAO : I made a request to you to see that the Hon' ble Minister makes a statment regarding Guntur -Macherla line.

SRI M. MANIK RAO : This has been discussed with the officers of the south central Railway and one of the Members of the Railway Board along with all the pending cases in Andhra Pradesh I have a complete report. The Government of India and the Planning Commission have decided at the national level and out of Rs. 42 crores allotted by the Planning Commission to the whole construction work of railways throughout the country we are getting Rs.5 crores. Regarding this Guntur-Macherla line I will bring it to the notice of the concerned railway authorities and I will also take it up at our next meeting with those people.

SRI V. SOBHANADREESWARA RAO : I am thankful; he has given the answer.

MR. DEPUTY SPEAKER : Now we go the next item.

SRI V. SOBHANADREESWARA RAO: Let him clarify certain points.

MR. DEPUTY SPEAKER : No, let there be no further discussion.

SRI V. SOBHANADREESWARA RAO : How can you deny my right to have a clarification from the Minister.

MR. DEPUTY SPEAKER : I have not allowed you.

SRI V. SOBHANADREESWARA RAO : It is our right to ask the Minister. It is for that purpose we are elected and we are sitting here. I want a clarification.

SRI M. VENKAIAH NAIDU : For call-attention notices addressed to the Chief Minister who is dealling with law and

order, he must reply in the ordinary course. The Chair has allowed the Minister for Health to reply on his behalf. During Sri Anjaiah's period also the House was informed that such and such a subject would be dealt with by such and such a Minister.

MR. DEPUTY SPEAKER : I am now interested in finishing the business.

SRI V. SOBHANADREESWARA RAO : Does the Chair think that this matter can be taken lightly.

MR. DEPUTY SPEAKER : You cannot raise an issue as and when you like.

SRI V. SOBHANADREESWARA RAO : Why don't you give me an opportunity.

SRI MR. DEPUTY SPEAKER : I have given you an opportunity. There are so many matters under Rule 329. If you take so much time the ruling party will say that I am allowing only the Opposition members to speak.

SRI V. SOBHANADREESWARA RAO : Sitting in the Opposition we have not prevented the ruling party members from bringing matter under Rule 329 or any other rule. We have not objected to the Hon'ble Speaker giving them an opportunity.

మీకు వినే patience లేకపోతే కూర్చుంటాను.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

Re : Incidents of Acid burns, while throurng Coloured water, during Holi Festival.

శ్రీ బి. వెంకట్రాం : అధ్యక్షా,

11-30 a. m. 10-3-1982 తేదీనాడు పట్టణంఅంతటా సనత్‌నగర్ పోలీసుస్టేషను క్రిందికి వచ్చే సనత్‌నగర్, మూసాపేట, ముస్కిపేట గ్రామాలలోను హోలిపండుగ జరుపుకున్నారు. ఎప్పటిమాదిరిగానే ముఖ్యమైన ప్రదేశాలలోను, ప్రధానమైన రోడ్లమీదను దారిన వెళ్ళేవారిపై రంగునీళ్ళు జల్లకుండా చూడటానికిగాను గట్టి పోలీసు బందోబస్తు పెట్టడం జరిగింది. సంఘ విద్రోహకశక్తులు వాహనాలను ఆపి వాటి వద్ద నుండి, ప్రజల డబ్బు వసూలుచేయకుండా చూడటానికి ఈ ఏర్పాట్లు చేయడం జరిగింది.

సనత్‌నగర్ పోలీసుస్టేషనుకు 4కి. మీ. ఉత్తరాన మూసాపేట ఐ. డి. ఎల్. ఫ్యాక్టరిల నడుమ ముస్కిపేట గ్రామం వుంది. 10-3-1982 తేదీ ఉదయం

9-20గంటలకు ఎ.టి.ఆర్. 2920 నెంబరుగల ఐ డి.ఎల్. ఫ్యాక్టరీ బస్సు హైదరాబాదునుండి ముస్కీ-పేటమీదుగా ఐ.డి.ఎల్ వైపుకు పోతున్నది. 15నుండి 20 ఏండ్ల ఈడు కలిగిన 10,15 మంది బాలురు ముస్కీ-పేట గ్రామంలోని ఐ.డి.ఎల్.ఫ్యాక్టరీకి వెళ్ళే రోడ్డుపైన గల హనుమాన్ గుడి వద్ద గుమిగూడి తమలో తాము దారిన పోయే వారిపైన రంగునీళ్ళు చల్లినట్లు తెలియ వచ్చింది. ఉదయం 9.20 గంటలకు పైన పేర్కొన్న స్థలం గుండా బస్సు పోతున్నపుడు అక్కడ గుమికూడిన వారిలో ఒకడు వెళుతున్న బస్సువైపు రంగునీళ్ళు చిమ్మాడు. వెంటనే బస్సులోని 16మంది తమ ఒళ్ళు కాలుతున్నట్లు చర్మం నల్లపడినట్లుగా గుర్తించారు. ఆ నీటిలో ఏసిడువున్నట్లు అనుమానించబడింది. పుష్పమ్మ, బీబియమ్మ అనే ఇద్దరు మహిళా కార్మికులతోపాటు ఈ 16మందిని చికిత్సకొరకు ఇ.ఎస్.ఐ. ఆసుపత్రికి తీసుకువెళ్ళారు. కొంత చికిత్స చేసిన తరువాత ఇద్దరు ఆడవారిని మినహా మిగిలిన వారిని వైద్య అధికారి డిశ్చార్జి చేశాడు. ఏర్పడిన గాయాలు స్వల్పమైనవి. మహిళలు ఇద్దరు కళ్ళు మండుతున్నట్లు ఫిర్యాదుజేయగా వారిని సరోజినీదేవి ఆసుపత్రికి తీసుకొని వెళ్ళారు. అక్కడ వారికి చికిత్సచేసి పంపించివేశారు. వారి కళ్ళు సురక్షితంగా వున్నాయి. సనత్‌నగరు పోలీసుస్టేషనులో ఐ.పి.సి. 324 విభాగం క్రింద నెం. 21/82గా కేసు నమోదు చేసి వెంటనే దర్యాప్తు చేపట్టారు. సంఘటన జరిగిన ప్రదేశంలోని అయిదుగురిని వెంటనే అరెస్టుచేసారు. ఆ మరుసటి రోజు అయిదుగురిని అరెస్టుచేసి జుడిషియలు కస్టడీలో వుంచారు.

ముస్కీ-పేట గ్రామానికి చెందిన కొంతమంది యువకులు 16ఏండ్ల వయస్సు కలిగిన శ్రీ కలీల్ అనే పాత్రలకు కళాయిపెట్టే వ్యక్తిదగ్గరికి వెళ్ళి హోలీకి చందా ఇవ్వవలసిందిగా కోరారు. శ్రీ కలీల్ విరాళంఇవ్వటానికి నిరాకరించగా అతని దగ్గర వున్న రంగుద్రవం కలిగిన చిన్న సీసాను మామూలు రంగు నీళ్ళు అనే ఉద్దేశంతో ఎత్తుకొని పోయారు. కాని ఈ సీసాలో కళాయికోసం ఉపయోగించే కొన్ని ఏసిడ్లు వున్నాయి. రంగు నీళ్ళు చల్లే ఈ యువకులను వేరె దురుద్దేశంగాని లక్ష్యంగాని ఉన్నట్లు కన్పించదు. అయినప్పటికీ ఈ విషయాన్ని ఇంకా దర్యాప్తు చేయటం జరుగుతున్నది.

శ్రీ ఎస్. చంద్రహాళి : అధ్యక్షా, ఈ పదపతారీకున జరిగిన సంఘటన ఒక పండుగ సందర్భంగా జరిగినటువంటిది, ట్రెడిషన్స్అండ్ కస్టమ్స్ పేరుతో ఎలాంటి అత్యాచారాలు జరుగుతున్నాయో మనం చూస్తున్నాం. ఇదేవిధంగా, ప్రొఫెషనల్ కోర్సెస్‌గల కాలేజీలో క్రొత్తగా చేరిన విద్యార్థులపై రాగింగ్ పేరుతో ఎటువంటి చిత్రహింసలు జరుగుతున్నాయో కూడా మనం వింటున్నాం, హోలీ పండుగ నాడు కావాలనో, తెలిసే చేస్తున్నారో, తెలియక చేస్తున్నారో గాని యాసిడ్ పొయ్యడం జరిగింది. ఇది చాలా ఘోరమైన విషయం. దీనికి క్షుణ్ణంగా పరిశీలించవలసిన

అవసరముంది. యాసిడ్‌వలన శరీరంకాలడం, ప్రమాదకరమైన ఇంజురీస్ ఏర్పడడానికి అవకాశముంది. అదే నీటిలో ఎండ్రిన్, వంటి విషపదార్థాలను కలిపితే మనుషులు చనిపోయే పరిస్థితివున్నదని మనవిజేస్తున్నాను. పసుపచ్చని టివి కలిపి రుద్దితే 11-40 a. m. శరీరం దురదపుట్టి బాధపడే అవకాశం ఉంది. హోలీ సందర్భంలో ఇటువంటివి జరుగకుండా చట్టం తీసుకువచ్చి రంగు నీళ్ళు చల్లుకోకుండా చూస్తారా? రెండవది, కాలేజీలలో రాగింగ్‌ లేకుండా ఉండడానికి చట్టంతీసుకువస్తారా? మూడవది, ఇప్పుడు జరిగిన వాటిపై జుడిషియల్ ఇంక్వైరీ ఏర్పాటుచేస్తారా? నాలుగవది, మన రాష్ట్రంలో ఇతరచోట్ల ఇటువంటి కార్యక్రమాలు జరిగాయేమో విచారిస్తారా?

శ్రీ బి. వెంకట్రాం : గౌరవసభ్యులు రెండుమూడు విషయాలు కలిపిఇందులో ప్రస్తావించారు. హోలీకి సంబంధించినంత వరకు ఉత్తర హిందూ స్థానంలోను హైదరాబాదులోను రాష్ట్రంలో ఇతర చోట్ల ఉత్తరహిందూస్థానం వారు ఉండే చోట్ల రంగునీళ్లు చల్లుకోవడం అనేది ఒక ఆచారంగా అలవాటుగా ఉంటున్న విషయం అయితే సరసం పోయి విరసంకాకుండా ఏరకమైన ప్రమాదకరమైన పరిస్థితులకు దారి తీయకుండా దారినపోయేవారికి ఇబ్బందులు కలుగకుండా ఇందుకు సంబంధించని వారికి ఇబ్బందులు కలుగకుండా ఉండడానికి ప్రభుత్వం హోలీ పండుగనాడు తీసుకోవలసినకట్టు దిట్టమైన చర్యలు తీసుకున్నారు. ఏ రకమైన చిన్న అవాంఛనీయమైన సంఘటన జరగకుండా కాపాడుతుంటే సందర్భంలో ఈ ఒక్క సంఘటన కళాయి పూసుదునే యాసిడ్ బాటిల్ తీసుకు వెళ్ళడంవల్ల జరిగింది. ఈ చిన్న సంఘటన తప్ప మరెక్కడా జరుగలేదు. రాగింగ్ విషయం చెప్పారు. రాగింగ్ విషయంలో గౌరవసభ్యులకు ఏరకమైన అభిప్రాయాలున్నాయో మాకు కూడా అటువంటి అభిప్రాయలే ఉన్నాయి. అందుకు తగిన కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటాము. మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు మన విద్యాలయాల్లో రాగింగ్‌కు సంబంధించిన అకృత్యాలు కంపారిటివ్‌గా తక్కువే అని మనవిచేస్తున్నాను. ఐనప్పటికి తగిన ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తామని మనవిచేస్తున్నాను. హోలీ విషయంలో రంగునీళ్ళు చల్లవద్దు అనడానికి ఆచారవ్యవహారాల్లో స్వతంత్రం ఉన్న దేశం కనుక ఆ విధంగా చేయడానికి వీలులేకపోయినా ఇతరులకు ఇబ్బందులు కలుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటాము. చట్టం చేయాలా, ఆర్డరు ఇవ్వాలా అనేది ప్రభుత్వానికే వదిలివేయడం మంచిది.

## INADEQUATE RELIEF TO VILLAGERS SUBMEGREABLE AREAS UNDER SRISAILAM PROJECT

శ్రీ ఎన్. జనార్దన్‌రెడ్డి : శ్రీశైలం ప్రాజెక్టుకు ప్రస్తుత ప్రభుత్వ పునరావాస విధానం ప్రకారం పునరావాస నగదు గ్రాంటుకు మాత్రమే నిర్వాసిత కుటుంబాలు అర్హత కలిగివుంటాయి. 1977 జనవరినుండి ఒక విధానంగా పునరావాస కేంద్రాల

ఏర్పాటుకు స్వస్తిచెప్పారు. నిర్వాసిత కుటుంబాలు తమకు ఇష్టంవచ్చినచోట్ల తాము స్థిరపడటానికి స్వేచ్ఛ వుంటుంది.

2. పునరావాస నగదు గ్రాంట్లకుగాను శ్రీశైలం ప్రాజెక్టు క్రింద ఇంతవరకు 26,784 నిర్వాసిత కుటుంబాలకు రూ 6.55 కోట్లను చెల్లించారు. సేకరించిన భూములకు ఇండ్లకు పరిహారానికిగాను రూ. 33.18 కోట్లను చెల్లించారు.

(3) అయితే, మానవతాదృష్టితో ఈ క్రింది విధంగా నిర్ణయించడమైంది.

(ఎ) బలహీనవర్గాలకుచెందిన నిర్వాసిత కుటుంబాలలో అమలు జరుగుతున్న "స్థలాలు-సేవలు" కార్యక్రమంక్రింద ఇండ్ల స్థలాలు ఇండ్ల కేటాయింపుకు అర్హత కలిగినట్టి కుటుంబాలకు ఇండ్ల స్థలాలను కేటాయించి రూ. 1,000ల గుడిసె నిర్మాణ గ్రాంటునుకూడ ఇవ్వాలి. ప్రభుత్వ భూములు లభ్యమైనచోట చార్జిలేకుండా అట్టి భూములపై వారికి పునరావాసం కల్పించబడుతుంది. ప్రయివేటు భూములను సేకరించాల్సి వచ్చినపుడు, ఇండ్లస్థలాల సేకరణ కేటాయింపుకొరకు సంబంధించిన జిల్లా కలెక్టరు తక్షణం ప్రారంభిస్తారు.

(బి) బహీనవర్గాలకు చెందినట్టి ఇతర నిర్వాసిత కుటుంబాలకు సంబంధించి వీలైనంతవరకు అదే స్థలంలో పై (ఎ)తో పాటు మార్కెటు విలువ చెల్లింపుపై ఇండ్ల స్థలాలు కేటాయించబడతాయి.

(సి) ఇండ్లస్థలాల సేకరణపై, గుడిసె నిర్మాణ గ్రాంట్లపై అయ్యేఖర్చు సాంఘిక సంక్షేమ బడ్జెటుకు చార్జి చేయబడుతుంది.

(4) పై నిర్ణయాన్ని పురస్కరించుకొని బలహీనవర్గాల గృహనిర్మాణ కమీషనరుగారు, ఆయా జిల్లాలలో శ్రీశైలం ప్రాజెక్టు క్రింద దెబ్బతిన్న కుటుంబాలకు గుడిసె నిర్మాణ గ్రాంట్లకుగాను కర్నూలు, మహబూబ్‌నగరు జిల్లాల కలెక్టర్ల ఒక్కొక్కరికి రూ. 20.00 లక్షలను విడుదలచేశారు, ఇందులో ఇంతవరకు మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరు రూ. 16.12 లక్షలను ఖర్చుచేశారు. కర్నూలు కలెక్టరుగూడ అదేవిధమైన చర్య తీసుకుంటున్నారు. గుడిసె నిర్మాణ గ్రాంటుక్రింద త్వరలో పైకాన్ని చెల్లిస్తారు. గుడిసె నిర్మాణ గ్రాంట్లక్రింద మిగిలిన అవసరాలకు నిధులు విడుదలచేసే ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

5. మంచినీటి సౌకర్యాన్ని మామూలుగా పంచాయతీరాజ్ శాఖ ఏర్పాటు చేయవలసివుంది. అయినప్పటికీ, ఈ సౌకర్యాన్ని వెంటనే ఏర్పాటుచేయాల్సిన దృష్ట్యా మొదట శ్రీశైలం ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు కర్నూలుజిల్లాకు రూ. 24.00 లక్షలను మహబూబ్‌నగర్‌జిల్లాకు రూ. 20.00 లక్షలను ఆయా కలెక్టర్ల అధీనంలో వుంచారు. రూ. 24.00 లక్షల వ్యయంతో కర్నూలుజిల్లాలో 176 బోరు బావులను రూ. 19.19 లక్షల వ్యయంతో మహబూబ్‌నగర్‌జిల్లాలో 166 బోరు బావులను త్రవ్వారు.

రూ. 4.47 లక్షల ఖర్చుతో మహబూబ్‌నగర్ జిల్లాలో 45 కప్పులేని బావులను త్రవ్వే కార్యక్రమాన్ని చేపట్టారు. కర్నూలు కలెక్టరు 38 కప్పులేని బావుల ఏర్పాటు పనిని చేపడతారు. బోరు బావులు విఫలమైన చోట్లల్లా ప్రత్యామ్నాయ బోరు బావులను త్రవ్వడానికై దర్యాప్తు జరుపుతారు. ఇటీవల మహబూబ్‌నగర్ కలెక్టరుకు రూ. 10.00 లక్షల అదనపు మొత్తాన్ని విడుదల చేశారు.

6. ముంపుకు గురైన గ్రామంలోని అధిక సంఖ్యాకులు నగదు గ్రాంట్లు తీసుకొన్న తరువాత తమంతకు తామే స్థిరపడినచోట్ల నిర్వాసిత కుటుంబాలకు ఒక్కొక్క ప్రాంతం ప్రాతిపదికపై ప్రాజెక్టు నిధులనుండి మంచినీరు-కలుపు రోడ్లు లోపలి రోడ్లు, మురుగు పారుదల, పాఠశాలలు, పబ్లికు పాయిఖానాలువంటి కొన్ని పౌర సౌకర్యాలను ఏర్పాటుచేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

శ్రీ కె. వెంకటేశ్వరరావు : శ్రీశైలం ప్రాజెక్టు నీటి ముంపునకుచెందిన 100 గ్రామాలకుచెందిన లక్ష మంది జనాభా ఉన్నారు. వారికి మొదట్లో పునరావాసం పేరుతో డబ్బులు నామమాత్రంగా ఇచ్చి వెళ్ళగొట్టే ఆలోచన ఉంది. మా ప్రయత్నం మూలంగా ప్రభుత్వం పునరాలోచనచేసి మంత్రిగారు సెలవిచ్చినట్లు వారికి సైట్స్ అండ్ సర్వీసెస్ పేరుతో ఇండ్ల వసతి ఏర్పాటుచేసారు. గుడిసెల కార్యక్రమం పేరుతో వెయ్యి రూపాయలు చెల్లించే కార్యక్రమం తీసుకున్నారు కాని ఈ కార్యక్రమం అసంపూర్ణంగా మిగిలిపోయింది మహబూబ్‌నగర్ జిల్లాకు 20 లక్షలు ఇచ్చారు. ఇంకా 40 లక్షలు చెల్లించవలసిఉంది. సంవత్సరం కాలం దాటిపోయింది. జిల్లా కలెక్టరు వారు బాలెన్స్ రిక్వైర్మెంట్సు ప్రభుత్వదృష్టికి తెచ్చారు. నిర్వాసితులు నిలువనీడ లేక నానా అగచాట్లకు గురి అవుతుంటే అసంతృప్తి జ్వాలలు రగులుతుంటే వారి బాధల గాథలు విని ప్రభుత్వానికి వినిపించిన తరువాత నేటికి ఈ సమస్య పరిష్కారం కాని పరిస్థితులతో ఆ ప్రాంతాలలో ఎక్స్‌ట్రిమిస్టులు ప్రవేశించి దుర్భరమైన పరిస్థితులు తీసుకువచ్చి తిరుగుబాటు ధోరణిని ప్రోత్సహిస్తున్న విషయం తమ దృష్టికి తెచ్చాను. వెంటనే బాలెన్స్ రిక్వైర్మెంట్సు 45 లక్షలు ప్రభుత్వం విడుదల చేయాలి. ఎమినిటీస్ ప్రొవైడ్ చేయడానికి ఇదివరలో ప్రభుత్వం కమిట్‌మెంట్ చేసారు- దానిని అమలులో పెట్టవలసిన అవసరం ఎంతైనాఉంది. రెండుకోట్ల రూపాయల ఖర్చుతో కాంప్రెహెన్సివ్ ప్రోగ్రాం ఆఫ్ యాక్షన్ జిల్లా కలెక్టరు ప్రభుత్వానికి సమర్పించారు. అది నేటికి ప్రభుత్వ పరిశీలనలోనే ఉంది. స్పష్టమైన అవగాహనకు వచ్చిన తరువాతకూడా సమస్యను పరిశీలనకు గురిచేస్తుంటే పరిష్కారం అయ్యేది ఎప్పుడు ? ఈ పాలసీ అవసరం గురించి రాష్ట్రప్రభుత్వం కాబినెటు స్థాయిలో నిర్ణయము తీసికోవలసివస్తే వెన్వెంటనే నిర్ణయం తీసుకొని మా ప్రాంతంలోని నీటిమునక గ్రామాలకు అక్కడి ప్రజలకు ఆపదలో ఆదుకోవలసిన అవసరం ఉంది. డబ్బు కేటాయించి కార్యక్రమాలు చేపట్టాలి. మా ప్రాంతంలోని కరువు పరిస్థితులు మీ

దృష్టికి వచ్చినతరువాత నిధులు కేటాయించకపోవడం —

MR. DEPUTY SPEAKER: I want the Minister to come to my rescue.

SRI K. VENKATESHWAR RAO: Even the Chair gives an assurance, I will be happy.

శ్రీ జయరాములు పనప్త్రి : శ్రీశైలం ప్రాజెక్టుక్రింద 93 గ్రామాలు మునిగి పోతున్నాయి. ప్రభుత్వము ఏ ఉద్దేశ్యముతో తొందరపెట్టి ఆ గ్రామస్థులను వెళ్ళ గొట్టారో అంతే తొందరతో వారికి ఇళ్ళ సౌకర్యము, యితర సౌకర్యాలు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. హట్స్ ప్రోగ్రామ్ క్రింద ఇళ్ళస్థలము యిచ్చి రు. 1000/లు యిస్తామన్నారు. నాలుగవవంతుమందికి మాత్రమే యిచ్చారు. మిగతా మూడువంతుల మందికి యివ్వలేదు. వచ్చేది వర్షాకాలము. సంవత్సరము అయింది. ఈ కార్య క్రమము తీసుకొని, ఎండకు ఎండి, వానకు తడుస్తున్నారు. వర్షాకాలము వస్తే ఎట్లా, ఎక్కడ వుంటారు? ప్రభుత్వము యిస్తామన్న ఇంటిస్థలము యిచ్చి, 1000 రూపాయలు త్వరగా యిస్తే బాగుంటుంది. లాట్రిన్స్ కట్టిస్తున్నాము, బావులు తవ్విస్తున్నాము. పాఠశాలలు కడుతున్నాము అన్నారు. ఎక్కడకూడ లెట్రిన్స్ కట్టడములేదు. చాలకష్టముగా వుంది. 3,4 వేలు జనాభావున్న గ్రామాలు వున్నాయి. పెద్ద గ్రామాలు 20 బావులకు 3,4 బావులు తీసుకొంటే సరిపోతుందా? సరిపోదు. 93 గ్రామాల ప్రజలకు అన్ని సౌకర్యాలు, లేట్రిన్స్, పాఠశాలభవనాలు, పంచా యతీ భవనాలు త్వరగా నిర్మిస్తే బాగుంటుంది. వర్షాకాలంలోపల చేయించాలి. చాల గ్రామాలు అనారోగ్యవంతముగా వున్నాయి. వైద్యసౌకర్యము అక్కడి ప్రజలకు లేదు. వైద్యసౌకర్యాలు కలుగచేయడానికి చర్యలుతీసుకోవాలి. నిర్వాసితులైనవారి పిల్లలకు ఉద్యోగాలు యివ్వడానికి చర్యలు తీసుకోవాలి. 11-50 a.m.

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి : పునరావాస కార్యక్రమాలకు నిర్ణయించబడిన సూత్రాలు వున్నాయి. దానిని అధిగమించి వెనుకబడిన ప్రాంతము కాబట్టి సైట్స్ అండ్ సర్వీసెస్ క్రింద ఇంటర్నల్ రోడ్స్ వేయడానికి ప్రభుత్వమే సహాయము చేయడానికి నిశ్చయించుకొన్నది. తాగే నీటికోసము చీఫ్ ఇంజనీరునుంచి కొంత డబ్బు యివ్వడం జరిగింది. సైట్స్ అండ్ సర్వీసెస్ క్రింద కర్నూలు, మహబూబ్ నగర్ జిల్లాలకు 20 లక్షలు యివ్వడం జరిగింది. మహబూబ్ నగర్ కలెక్టరు నుంచి 2 కోట్ల రూపాయలకు నేను యింతకుముందు చెప్పిన స్కూల్ బిల్డింగ్స్ పంచాయత్ గర్లు ఇంటర్నల్ రోడ్స్, లాట్రిన్స్ నిర్మాణానికి చెల్లించవలసినవి జనవరికో వచ్చినది. ప్రాసెస్ చేశాము. అది కాబినెట్ ముందుకువస్తుంది. డెసిషన్ తీసుకొన్న తరువాత తగిన చర్యలు తీసుకొనబడుతాయి.

**Re : Non implementation of the assurance in fixing the water meters to the residential quarters by the Hyderabad city Water Works Department.**

శ్రీమతి బి. సరోజనీ పుల్లారెడ్డి :

12-2-1982 తేదీన ఈ విషయంపై సావధాన తీర్మానపు చర్చ సందర్భంగా మీటరులు లేని కనెక్షనులన్నిటికీ మీటరులను ఏర్పాటుచేయడంలో హైదరాబాదు నీటి పనులశాఖ ఎదుర్కొంటున్న ఇబ్బందులను నేను వివరించాను. ఆ సందర్భంగా ఇతర విషయాలతో పాటు సభకు క్రింది విధంగా హామీ ఇచ్చియున్నాను.

(i) ప్రభుత్వ ఖర్చుతో మీటర్లులను అమర్చి వినియోగదారుల నుండి వాటి ఖరీదును తిరిగ రాబట్టే విషయం పరిశీలించబడుతుంది.

(ii) రవాణా, రోడ్లు భవనాలశాఖకు చెందిన క్వార్టర్లలో వెంటనే మీటర్లను ఏర్పాటుచేసుకొనమని వారిని కోరడం జరిగింది.

2. మీటర్లు లేని కనెక్షనులకు మీటర్లను అమర్చేందుకు అయ్యే ఖర్చు, మొత్తం ఆర్థిక భారం మొదలైన వివరాలతో ఒక సమగ్రపథకాన్ని సమర్పించవలసిందని చీఫ్ ఇంజనీరు (ప్రజారోగ్యం)ను కోరడమైనది. చీఫ్ ఇంజనీరు నుండి ప్రతిపాదనలు అందిన తరువాత అవసరమైన తదుపరి చర్య తీసుకోబడుతుంది.

3. ప్రభుత్వ క్వార్టర్లలో రవాణా రోడ్లు భవనాల శాఖ మీటర్లను నెలకొల్పు దానికి సంబంధించి 17-3-198.న నేను ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశాను. దానికి ప్రభుత్వ కార్యదర్శి (రవాణా, రోడ్లు భవనాలు) శాఖ చీఫ్ ఇంజనీరు (ప్రజారోగ్యం) చీఫ్ ఇంజనీరు (భవనాలు) సూపరెంటెండింగు ఇంజనీరు (రోడ్లు, భవనాలు) హాజరయినారు. భవనాలశాఖ ఆధీనంలో ఉన్న భవనాలన్నిటిలోను రవాణా రోడ్లు, భవనాల శాఖ మీటర్లను అమర్చుటకు అంగీకరించడం జరిగింది. చీఫ్ ఇంజనీరు (భవనాలు) మీటర్ల మరమత్తు పనులను చూస్తారు.

శ్రీ ఓంకార్ : మొదట వారిచ్చిన హామీ ప్రకారము ప్రొసీడ్ కావాలని కోరుతున్నాము. రోడ్స్ అండ్ బిల్డింగ్స్ డిపార్టుమెంటు వారు మీటర్లు అమర్చేవరకు వాడకందారులనుండి అదనపు పన్ను, జుర్మానా వసూలుచేయవద్దు ఇప్పటికే వసూలు చేశారు చాలచోట్ల. ఇంతకుముందు అధనముగా వసూలు చేసినది ముందు నెలలకు అడ్జస్టు చేయండి. ఈరోజున అసలు మీటర్ల ప్రొడక్షన్ వున్నదా లేదా? మీటర్లను ప్రభుత్వమే అమర్చి వాటి ఖరీదును వాడకందారులనుండి వసూలుచేస్తే బాగుంటుంది. మీటర్లు ఉచితంగా పెట్టాలని అనడములేదు. మీటర్లు పెట్టేవరకు పెనాల్టీలు వేయవద్దు.

శ్రీమతి బి. సరోజనీపుల్లారెడ్డి : వాటర్ ఛార్జెస్ పెరిగాయి చాల పైప్‌లైన్స్ వేస్తున్నాము. వారికి వుండే ఆవేదన మాకు కూడ వుంది.

శ్రీ ఎం. ఓంకార్ : ఛార్జెస్ పెంచినందుకు నేను నిరసన తెల్పడములేదు. ఛార్జీలను పెంచినా, పెనాల్టీలు వేస్తున్నారు. మీటరును పెడితే వాడుకొన్న నీటినిబట్టి ఛార్జి చేయండి. మీటర్లులేనప్పుడు ఎంత నీరు వాడుకొన్నదీ తెలియదు. మీటర్లు పెట్ట లేదని పెనాల్టీలు వేస్తున్నారు. మీటర్లు పెట్టేవరకు ఒక పద్ధతి ప్రకారము ఛార్జి వసూలుచేయండి. పెంచిన రేటు ఆపాలని అనడములేదు నేను.

శ్రీమతి బి. సరోజినీపుల్లారెడ్డి : పెనాల్టీల విషయము ఎగ్జామిన్ చేస్తాము. మీటర్లు లేనివారికి రు. 30/లు పెట్టాము. మీటర్స్‌కోసము 1500 మంది అప్లయి చేశారు.

The total number of connections in the twin cities, metered and unmetered is about 1,20,000. Out of them only 17,000 have no meters In that 5,000 are Government quarters. So, about 12,000 are private connections without meters.

శక్తిగలవారు మీటరు మార్చుకొంటే 3,4 వందలు అవుతుంది

Those having meters will have to pay Rs. 10 and according to the usage, water will be charged. We have contacted Bangalore and Lucknow and they are prepared to supply meters. If the Government takes up, it would cost Rs. 50 lakhs and it is impossible for the Public Health Department. I am also requesting some Members from this side and other side to meet in a couple of days. We want to see how bast we can solve this problem. I want you to kindly cooperate and advise us as to what exactly we should do. We are worried about the private meters. We want the cooperation of consumers, Hon. Members and then we will take a decision. గవర్నమెంటు క్వార్టర్స్‌విషయము డిసైడ్‌చేశాము. మీటర్స్ లేని వాటివిషయం, చెడిపోయిన వాటివిషయంచెప్పారు. కొత్త మీటర్లు పెడతామని చెప్పాను. దానివిషయములో చింత అవసరము లేదు. పెనాల్టీల విషయం ఎగ్జామిన్ చేయిస్తాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి : మంత్రిగారు ఆవిషయం ఆలోచిస్తున్నామని క్రిందటి సారి చెప్పారు. మేము నిజమేననుకున్నాము. నమ్మాము. కాని బయట అంతా అడుగుతున్నారు. పెనాల్టీలు వేస్తున్నారని అంతా చెబుతున్నారు. You must be clear in your mind when telling this august House. 12-00 noon

మేము నిర్ణయించేవరకూ వసూలుచేయకండి, ఆగండి అని మీ ఆఫీసర్లకు చెప్పండి. మంత్రిగారు రెండుహామీలు ఇవ్వాలి. టాక్స్ ఎక్కువ అయినదనే విషయంపై ఒకటి, మీటర్స్‌గురించి మరొకటి. ప్రజలు ఇబ్బంది పడకుండా చూడండి. చీఫ్‌ఇంజనీరుకు, మంత్రిగారికి దొరకని మీటర్స్ ప్రజలకు ఎలా దొరుకుతాయో ఆలోచించండి.

శ్రీమతి బి. సరోజనిపుల్లారెడ్డి : ప్రజలను ఇబ్బంది పెట్టటం మాకు తెలియదు. వారికి సహాయపడటానికే ప్రయత్నిస్తున్నాము. ఇది చేస్తారా అది చేస్తారా అని అడిగితే పరీక్షిస్తామని చెబుతూవుంటాము. But, it would not be fair to insist on an assurance. You want pipe-lines to be laid and the water charges have grown tremendously...

శ్రీ పి. జనార్ధనరెడ్డి : మంచినీటి విషయం తప్ప మిగిలినవి ఆలోచించండి. మంచినీటి విషయంలో హామీ ఇవ్వండి.

శ్రీమతి బి. సరోజనిపుల్లారెడ్డి : హామీ ఇస్తే తప్పక అమలుచేస్తాము. మీటర్స్ వున్నచోట పదిరూపాయలు మాత్రమే వసూలుచేస్తాము. Government cannot afford to spend Rs. 50 lakhs on these metres. This is not a lending organisation where we can have all these meters. That is why I do not want to give vague promises. It is not passible. Penalties, whether they are being levied, I will enquire and see why they are doing it. If I give an assurance, it should be kept up. That is why I am very particular when giving an assurance. Otherwise, I am evasive, I never say that we will do it. After saying that I will do it, I can not go back. I do not think there is even one instance like that. With all the respect to the Hon. Members, I say so, Sir.

**Re : Death of two children at the Nuclear Fuel Complex due to the burning of the accumulated stock of scrap.**

శ్రీమతి బి. సరోజనిపుల్లారెడ్డి : 1982 మార్చి 6వ తేదీన న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ ఆవరణలో ఒకచోట వేయబడిన చెత్తనుండి 6 సంవత్సరాలు, 7సంవత్సరాలు వయస్సుగల ఇద్దరుపిల్లలు పనికిరాని సామాగ్రిని తీసుకుంటుండగా సంభవించిన అగ్ని ప్రమాదంలో చిక్కుకున్నారు. తీవ్రమైన గాయాలవల్ల వారు ఆ మీదట చనిపోయారు. జిల్లా పరిపాలనాధికార్లు ఈ సంఘటనపై మెజిస్ట్రియల్ విచారణకు ఉత్తరువుచేశారు. రంగారెడ్డిజిల్లా పోలీసు అధికారు ఒక కేసును నమోదు చేశారు. మెజిస్ట్రియల్ విచారణ ఫలితాలు తెలిసినమీదట అవసరమైన తదుపరి చర్యను తీసుకుంటారు.

ఈలోగా, పై ఒక్క సంఘటనని గురించి మాత్రమే కాకుండా న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్సు వారి కార్యకలాపాల మూలంగా ఆ ప్రాంతంలో ఏర్పడగల కాలుష్య ప్రమాదానికి సంబంధించి సకలఅంశాలను గురించి, సాంకేతిక భద్రతను గురించి విచారణజరిపి అనువైన నిరోధక నివారక చర్యలను సూచించడంకోసం ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించవలసిందని, జలకాలుష్యనివారణ నియంత్రణ వ్యవహారాల రాష్ట్రమండలి ప్రతినిధి కొకరిని ఆ సంఘంలో స్థానంకల్పించవలసిందని

భారతప్రభుత్వ అణుశక్తి శాఖ వారిని కోరడం జరిగింది. ఈ విషయమై భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వశాఖవారికి వివరంగా ఒక లేఖ వ్రాయటం జరిగింది. టెలిగ్రాం పంపాము.

శ్రీ ఎం. ఓంకార్ : చర్యతీసుకుంటున్నామని మంత్రిగారు చెప్పారు. ఇది తీవ్రమైన విషయం. అక్కడ సైంటిఫిక్ అధికారి మహమదలీఖాన్ ఒక విషయం చెప్పారు. చాలాకాలం నుండి కాలుష్యంవుంది, అది ఇంకా ఎక్కువ అవుతున్నది. నాచారం, ఉప్పల్ ప్రాంతాలలో వాతావరణమూ, నీరు దెబ్బతినటమే గాక భూమి కూడా దెబ్బతింటున్నది. నివారణకోసం రూల్స్ ప్రకారం ఏ చర్యలు ప్రొవైడ్ చేయబడ్డయో అని పాటించబడటంలేదు వేస్టును రూల్స్ ప్రకారం ఏవిధంగా భద్ర పరచాలో ఆవిధంగా భద్రపరచడంలేదు. ఇతర వాతావరణాలకి ఎక్స్‌పోజ్ కాకుండా ఏ చర్యలు తీసుకోవాలో అవి తీసుకోబడటంలేదు. ఫెన్సింగ్ లేదు. పశువులే కాకుండా మనుష్యులు కూడా చనిపోవడం జరుగుతున్నది. ఇదివరకూ కూడా చాలా మంది చని పోవడం జరిగింది. మహమదలీఖాన్ చెప్పినట్లు కాలుష్యనివారణకు తీసుకోవలసిన సైంటిఫిక్ మెథడ్స్ తీసుకోలేదు. ఇకనైనా కేంద్రప్రభుత్వ డిఫెన్స్ శాఖవారు ఆలస్యంలేకుండా తగిన చర్యలు తీసుకొనేట్లు చూడాలని, మెజిస్ట్రియల్ ఎంక్వయిరీ ఏ స్టేజిలో వున్నదో తెలియచేయాలని కోరుతున్నాను.

శ్రీ పి జనార్ధనరెడ్డి : ఓంకార్‌గారు చెప్పినట్లు ఇలా ప్రమాదం జరగడం ఇది మొదటిసారి కాదు. అయినా ప్రభుత్వం ఏమీ చర్యలు తీసుకోలేదు. యాటామిక్ ఎనర్జి యాక్ట్ 1962ను సరిగా అమలుచేయడంలేదు. కేంద్ర ప్రభుత్వం ప్రజలను రైల్ యాక్సిడెంట్స్, ప్లేన్ యాక్సిడెంట్స్‌తోనే గాక ధార్మిక శక్తితోకూడా చంపుతున్నది. ప్రజలను ఎట్లా చంపాలా అనేదే ప్రభుత్వము ఆలోచిస్తున్నది. ఈ మెటీరియల్ అక్కడ రెండు సంవత్సరాలనుండి వుంటున్నది. దానిని బయటపడేయడంవల్ల దానిని వాడుకోటానికి కొందరు తీసుకొనేవారు వుండవచ్చు. దానిలో అనుమానంలేదని కాదు. అందుకే ఆ కంబస్టిబుల్ మెటీరియల్ ముట్టుకోగానే చనిపోతారు. అది ఒకటే ప్రమాదం లేదు. దానివల్ల అండర్ గ్రౌండు వాటరు పొల్యూషను జరుగుతుంది. ఇదివరకు ఒక రిపోర్టు ఇచ్చారు. అండర్‌గ్రౌండ్ పొల్యూషను ఆ ఏరియాలో వున్న పరిసర గ్రామాలకు కలుగుతుంది. ఈ విష యాలకు మంత్రిగారు సమాధానం చెప్పాలి. రంగారెడ్డి డిస్ట్రిక్టుకు సంబంధించి పొల్యూషను రిపోర్టు ఏమి వచ్చింది? రెండవది, సైంటిఫిక్ సైడ్‌నయిన్వెస్టిగేషను ఏమైంది? మూడవది, ఎటామిక్ ఎనర్జీ యాక్టు, 1962ను ఎందుకు అమలుపరచలేదు? నాలుగవది. వాటరు పొల్యూషను, ఏర్ పొల్యూషను జరుగుతుంది దానిని ఆపడానికి ఏమి చేస్తున్నారు? అయిదవది, యిప్పటికి అయిదారుసార్లు యాక్సిడెంట్స్ అయినవి, ఫైర్ పెట్టి ఆ విధంగా జరుగకుండా ఎందుకు ఆపడంలేదు, వీటికి మంత్రిగారు సమాధానం చెప్పాలి

12-10 p. m SMT. B. SAROJINI PULLA REDDY : The Megisterial enquiry will start from 24th March. The possible causes for present accident : The present accident occurred when the Children were salvaging tho waste material from the waste dump in the open land. According to Nuclear Fuel Complex, they are dumping only harmless wastes which are not inflamable.

శ్రీ పి. జనార్దనరెడ్డి : హార్మ్‌లెస్ అంటే ?

శ్రీమతి బి. సరోజినీ పుల్లారెడ్డి : హార్మ్‌లెస్ మెటీరియల్‌ను మేము బరియల్ గ్రౌండు బయట పడవేస్తున్నామన్నారు.

That cannot be true. Burn of flamable material is certainly there. That is why children were burnt, That is one point. Another thing they have told was that they are making arrangements for disposal of even the harmless wastes presently dumped in unfenced open site. by burial in a fenced area, adjoining the Atomic Burial ground and they are inviting tenders for providing chainlink fencing for this disposal site, until this fencing is completed, they will be storing this material in a shed adjacent to evaporation ponds and at the site where the material is already dumped, NFC has posted a guard and stated that all these dumped material will be collected and shifted to a Burial site in the fenced area.

But the accident has shown that they are certainly reckless. Afte all science is advancing, It is for the protection of human life. We are terribly unhappy. I want to say we are very very unhappy They are very nealigent. Before the Magisterial enquiry, I wish to say, as a woman, I feel the children died. So we have to take more care about this. I say with all humility at my command. ఇంకొకటి వుంది, వెల్సుకూడ మాకు అనుమానం వుండినది. వెల్సు హెచ్ The are testing. There is some Nitrate pollution. అందుకని పంజీరానుండి డైరెక్టుగా పత్తి గూడెం, మల్లాపురం. అశోక్ నగర్ వాసిగూడలకు ప్రొటెక్టెడ్ వాటరు సప్లయి చేస్తున్నారు ట్యాప్సుద్వారా. అవసరమైతే ఇంకా ఎక్కువ పెడతాము. We have already moved the Defence Ministry in Delhi. I will certainly meet the Minister, We take all the precautions at our command and see that NFC does not indulge in such activities.

శ్రీ పి. సుందరయ్య : సెంటరు తరఫున ఎన్ ఎఫ్.సి పూర్తిగా సంతోషమే. కాని సైంటిఫిక్‌గా అవసరమైన ఎలిమెంటరీ ప్రికాషన్స్ అది తీసుకుంటున్నదా? ఇలాంటి న్యూక్లియర్ కాంప్లెక్స్ వున్నప్పుడు ఏటేటా రేడియో యాక్టివిటి లెవెల్సును మెజర్ చేస్తున్నారా ? 62వ యాక్టు దీనికి సంబంధించిందే. ఇప్పుడు 82లో

వున్నాము. ఎన్.ఎఫ్.సి. సెంటరుది కావచ్చు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఏదేటా ప్రిస్క్రైబు టైములో రేడియో కెపాసిటి ఎంత పెరుగుతుందనేది టెస్టుచేస్తున్నదా? ఆ రికార్డు ప్రభుత్వం వద్ద వుందా? పెరుగుతున్నప్పుడు సైంటిఫిక్‌గా ప్రికాషన్స్ తీసుకోకపోతే సెంట్రల్ గవర్నమెంటు ఏమి చేస్తున్నది? ఇంత జరిగిన దానికి లైసెన్సు ఆపు చేసి వెంటనే చర్య తీసుకుంటారా? మెజిస్టీరియల్ ఎంక్వయిరీ అంటే టైము పట్టవచ్చు. మామూలుగా ఎలిమెంటరీ ప్రికాషన్సు తీసుకుంటున్నారా ? పర్మిజబుల్ లిమిట్స్ దాటుతుందా లేవా అనేది చెప్పాలి. దానిగురించి వెంటనే చర్య తీసుకుంటారా ?

SMT. B. SAROJINI PULLA REDDY : I shall get all these details by to-morrow and place it on the Table of the House.

SRI P. JANARDHAN REDDY : We appreciate the Minister's reply. Kindly get the information on this also. Your own Chief Engineer, Mr. Krishna Rao said that the high nitrate content was due to the release of effluents from NFC. The nitrate levels weie as high as 450 to 500 parts per million (PPM) against the permissible 50 PPM (High nitrate levels in water can lead to 'blue baby syndrome' under which the child turns blue due to loss of oxygen in blood). దీనిని కొండలో పారవేస్తున్నందున వాటరు పొల్యూషనువల్ల లోపలికి వెళ్ళి పరిసర గ్రామాల్లో జమ అయి మన రాష్ట్రంలోని పిల్లలకు అపాయం ఏర్పడుతున్నది. సుందరయ్యగారు చెప్పినట్లు సైంటిఫిక్‌గా వారు ప్రికాషన్సు తీసుకోకపోతే ఆ లైసెన్సు అవి...

SMT. B. SAROJINI PULLA REDDY : I don't know whether it is possible, to cancel the licence. ఒకటి మాత్రం చెబుతాను. ఏదైతే డంప్ చేస్తున్నారో డ్యూరింగ్ రైనీ సీజను, వెల్సు పొల్యూట్ అయిన మాట వాస్తవం. We have given some villages the protected water supply from Manjira. అనేది మనవిచేస్తున్నాను. ట్యాప్స్ పెట్టి ఇచ్చారు. మళ్ళీ చెబుతాను. we go round again as to how many more villages are affected by this. That information also we will give tomorrow.

## PAPERS LAID ON THE TABLE.

Special Orders issued in G. O. Ms. No. 1774 Revenue (X) Department dated 28-11-1981.

DR. Y. S. RAJASEKHARA REDDY : I beg to lay on the Table.

a copy of the Special Orders issued in G. O. Ms. No. 1774 Revenue (X) Department dated 28-11-1981 annulling the order of Andhra Pradesh Administrative Tribunal dated 1-9-1981 in R.P.No.

1324/81 published in the Extra-ordinary issue of the Andhra Pradesh Gazette dated 28-11-1981 as required under clause (6) of the article 371 D of the Constitution of India.

SRI M. VENKAIAH NAIDU : Point of order, Sir. సభా సాంప్రదాయం ప్రకారం ఏ పేపరు అయినా ఎవరైనా ఇక్కడ ప్రజంటుచేస్తే ప్రజంటుచేసే వారి సంతకం దానిమీద వుండాలి ఒకటి. రెండవది, మంత్రిగారు ఇది చదవారో లేదో కొత్తగా వచ్చినట్లుంది పోర్ట్‌ఫోలియో. రెండవ పేజీ తమ దృష్టికి తెస్తున్నాను. చాలా సీరియస్ మేటర్ ఈ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఒక ఆర్డరు ఇచ్చింది, మీరు ఫలానా ఆఫీసరును సస్పెండు చేశారు ఆ ఆర్డరు చెల్లదని. ఇస్తే అదేవో ప్రభుత్వము దానిగురించి తిరిగి ఆలోచించి సస్పెండుచేయడం మంచిదే, అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ తప్పుడు ఆర్డరు ఇచ్చింది అని ఒక అభిప్రాయానికి వచ్చారు. అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌ను పెట్టింది ఎందుకు ? ఎంప్లాయిస్‌కు ఏమైనా ఇబ్బంది కలిగినప్పుడు వారు అక్కడికి వెళ్ళి రిలీఫ్ పొందాలని, హైకోర్టుకో ఓతే అవుతుంది సర్వీసు మేటర్స్‌లో అన్నప్పుడు సెపరేట్ కోర్టు వుండాలన్నారు.

I am not going into merits. న్యాయం జరిగిందా ? ట్రిబ్యునల్ కరక్టా? లేకపోతే ప్రభుత్వం కరక్టా అని. రెండవ పేజి చదవండి. Whereas the above decision of the Andhra Pradesh High Court హైకోర్టు ఒక డిసిషన్ ఇచ్చింది అంతకుముందు. దానిపరంగా ప్రభుత్వం యీ ఆర్డరు ఇచ్చింది. It has not been brought to the notice of the Andhra Pradesh Administrative Tribunal either by the Advocate for the petitioner or by the Government Pleader for Revenue Services యీ గవర్నమెంటు ప్లీడరు ఫర్ రెవిన్యూ సర్వీసెస్, ఇంతకుముందు కోర్టు ఇలాంటి ఉత్తర్వు ఇచ్చివుంటే ట్రిబ్యునల్‌లో వాదప్రతివాదాలు జరిగేప్పుడు ఆ విషయాన్ని ట్రిబ్యునల్ దృష్టికి తీసుకురాకుండా గాడిదలు కాస్తున్నారా ఏమిచేస్తున్నారో నాకైతే అర్థం కావడం లేదు. I am using the harsh language. This is not the first time but during the last session also it was brought to your notice. They are placing without signatures on the Table of the House. Now what action has been taken againt the Pleader ? ఇప్పుడు ఏమి అవుతుందో చూడండి ప్రజల దృష్టిలో. మాటకుముందు ట్రిబ్యునల్ ఆర్డర్సును ఎన్నల్‌చేస్తే ట్రిబ్యునల్ యొక్క విలువ క్రమంగా తగ్గిపోతుంది. ఇప్పటికే ట్రిబ్యునల్ వారు తప్పుడు నిర్ణయం చేసినట్లు భావం కలుగుతుంది. దానికి కారణం ఎవరు ? ట్రిబ్యునల్ దృష్టికి ప్రభుత్వంగాని యీ విషయాన్ని తీసుకువెడితే వేరే విషయం. పిటిషనరు ఎందుకు తీసుకువెడుతాడు :

He is accusing the petitioner. పిటిషనరుయొక్క ఇంటరెస్టులో ఎట్టి పరిస్థితులలోను వారి ఎడ్వోకేటు చెప్పడు. ప్రభుత్వ ఎడ్వోకేటు చెప్పాలి. ఆ విధంగా చెప్పనప్పుడు What action the Government proposes to take against the Government Pleader ?

DR. Y. S. RAJSEKHAR REDDY : As laid down in the statute I have placed on the Table, దానిమీద డిస్కషన్ కావాలంటే వేరే టైము యిస్తాండి.

శ్రీ యం. వెంకయ్యనాయుడు : టైము కావాలంటే సెపరేటుగా నోటీసు ఇస్తాము. నోటీసు ఇచ్చి డిస్కషను జరుపవచ్చు. కాగితము పెట్టుమన్నారు గానట్టి మేము గుమాస్తాల్లాగా కాగితం పెడుతున్నామంటే ఎట్లా? He is a most responsible Minister. He should convince. Is he convinced with the Paper ?

MR. DEPUTY SPEAKER : Unless you give in writing I cannot go into details.

SRI M. VENKAIAH NAIDU : I am giving the motion.

MR. DEPUTY SPEAKER : You should also have seen that on behalf of the Minister some Secretary will sign.

SRI M. VENKAIAH NAIDU: It is in the Rules. You please see.

MR. DEPUTY SPEAKER : The motion for it will be signed 12-20 p.m.
by the Minister and the concerned Secretary will place it. That is the procedure, I hope.

SRI M. VENKAIAH NAIDU : Yes.

Amendment to the Municipal Corporation of Hyderabad profession Tax Rules, 1957 issued in G O. Ms. No. 893, M.A., dated 4-8-1981.

SMT. SAROJINI PULLA REDDY : I beg to lay on the Table. a copy of the amendment to the Municipal Corporation of Hyderabad Profession Tax Rules, 1957 issued in G.O.Ms. No. 893, M. A., dt. 4-8-1981 as required under sub-section (3) of section 585 of the Hyderabad Municipal Corporation Act, 1955.

MR. DEPUTY SPEAKER : *Paper laid.

BUDGET FOR 1982-83 (Vote on Account)

SRI KONA PRABHAKARA RAO : I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 1125, 12,59,200 in advance in respect of the essential expenditure for a part of the financial year 1982-83 as per the heads of Demands shown in the notice, nated the 17th March, 1982."

MR. DEPUTY SPEAKER : Motion moved.

## HEADS OF DEMANDS SHOWN IN THE NOTICE DATED 17-3-82

| Demand Number | Service and purpose | | Sums not exceeding |
|---|---|---|---|
| (1) | (2) | | (3) |
| | | | Rs. |
| I. | State Legislature | .. | 1,00,61,400 |
| II. | Governor and Council of Ministers | ... | 79,01,400 |
| III. | Administration of Justice | ... | 6,52,90,100 |
| IV. | Elections | ... | 3,61,73,400 |
| V. | General Administrative Services | ... | 9,01,38,000 |
| VI. | District Administration | ... | 18,81,97,200 |
| VII. | Land Revenue Department | ... | 3,90,55,800 |
| VIII. | Stamps and Registration | ... | 2,31,23,500 |
| IX. | *Excise Administration* | ... | 6,28,01,400 |
| X. | Commercial Taxes Administration | ... | 5,28,76,200 |
| XI. | Transport Department | ... | 6,94,99,800 |
| XII. | Treasury and Accounts Adminstration | ... | 4,18,79,900 |
| XIII. | Police Administration | ... | 43,83,74,400 |
| XIV. | Jails Administration | ... | 3,16,26,600 |
| XV. | Stationery and Printing Department | ... | 5,93,86,800 |
| XVI. | Public Works | ... | 12,15,48,000 |
| XVII. | Fire Services | ... | 2,04,29,400 |
| XVIII. | Pensions | ... | 28,30,75,200 |
| XIX. | Political and other Pensions | ... | 2,20,46,400 |
| XX. | Education | ... | 181,27,10,000 |
| XXI. | Medical and Health Services | .. | 86,86,14,400 |
| XXII. | Housing | ... | 4,65,70,800 |
| XXIII. | Urban Development | ... | 23,86,16,000 |
| XXIV. | Information and Publicity | .. | 2,64,41,400 |
| XXV. | Labour and Employment | ... | 6,06,24,000 |
| XXVI. | Civil Supplies Administration | ... | 2,05,30,200 |
| XXVII. | Social Welfare | ... | 72,67,47,400 |
| XXVIII. | Tribal Welfare | ... | 14,87,24,400 |
| XXIX. | Women and Child Welfare | .. | 4,22,07,600 |
| XXX | Relief on account of Natural Calamities | ... | 6,37,03,200 |
| XXXI. | Relief and Rehabilitation | ... | 94,99,400 |
| XXXII. | Administration of Religious Endowments | ... | 68,56,200 |

| Demand Number | Service and purpose | | Sums not exceeding |
|---|---|---|---|
| (1) | (2) | | (3) |
| | | | Rs. |
| XXXIII. | Co-operation | ... | 20,63,04,700 |
| XXXIV. | Agriculture | ... | 60,32,91,300 |
| XXXV. | Minor Irrigation | ... | 10,72,79,400 |
| XXXVI. | Animal Husbandry | ... | 9,20,78,000 |
| XXXVII | Dairy Development | ... | 64,38,000 |
| XXXVIII. | Fisheries | ... | 5,12,50,800 |
| XXXIX. | Forests | ... | 13,96,81,400 |
| XL. | Community Development | ... | 48,15,55,200 |
| XLI. | Industries | ... | 14,58,88,600 |
| XLII. | Village and Small Industries | ... | 3.95,31,600 |
| XLIII. | Mines and Minerals | ... | 4,07,97,600 |
| XLIV. | Multipurpose River Projects | ... | 60,81,97,200 |
| XLV. | Irrigation | ... | 158,50,31,400 |
| XLVI. | Power Development | ... | 55,99,71,400 |
| XLVII. | Minor Port Development | .. | 1,15,64,300 |
| XLVIII. | Road Development | ... | 52,65,49,200 |
| XLIX. | Tourism | ... | 24,86,400 |
| L. | Compensations and Assignments to Local Bodies and Panchayat Raj Institutions | ... | 17,34,12,200 |
| LI. | Other General Economic Services | .. | 5,74,95,600 |
| LII. | Loans to Government Servants and other Miscellaneous Loans | ... | 7,41,25,000 |
| | Total : | ... | 1125,12,59,200 |

## Discussion on Budjet for 1982-83 (Vote on Account)

శ్రీ కోన ప్రభాకరరావు : 12 30 నిముషములు అయింది. ఇంకొక గంట మాత్రమే ఈవేళటికి టైము ఉంది. నిన్న ఒకరోజు పోయింది. 11-30గంటలకైనా ఈ చర్చ ప్రారంభిస్తే బాగుంటుంది.

శ్రీ ఎమ్. ఓంకార్ : ఈ వినింగు సెషను అయినా పెట్టండి.

శ్రీ పి. సుందరయ్య : ఫైనాన్సు మినిష్టరుగారు మొన్న మాట్లాడుతూ ఓట్ ఆన్ ఎకౌంటు ఎందుకు ప్రవేశపెట్టవలసివచ్చినది చెప్పారు. నేను కొత్తగా బాధ్యత

తీసుకున్నాను. అంతకుముందు తయారుచేసిన బడ్జెటులో కొన్ని ముఖ్యమైన మార్పులు చేయాలనే కోర్కె ఉంది, దానికి కొంత టైములేకపోతే చేయడం సాధ్యం కాదు అందుచేత తాత్కాలికంగా కొంత డబ్బు ప్రభుత్వానికి కేటాయించకపోతే చట్టం ప్రకారం ప్రభుత్వ వ్యవహారాలు నడపడం కష్టం కనుక ఓట్ ఆన్ అక్కౌంటు పెట్టామనిచెప్పారు. దురదృష్టవశాత్తు ఓట్ఆన్ అక్కౌంటుమీద డిస్కషను 3 రోజులు అనుకున్నాము అనుకోండి. మామూలుగా పార్లమెంటులో ఓట్ ఆన్ అక్కౌంటు అనేది మే మొదటివారం వరకు జరుగుతున్నా మార్చి 31కి 3నెలలకో లేక 2నెలలకో తీసుకుంటారు. అక్కడ 4,5 రోజులు జనరల్ డిబేటు అయిన తరువాత ఓట్ ఆన్ అక్కౌంటు తీసుకుంటారు. రెగ్యులర్ బడ్జెటుకు సంబంధించి డిమాండు తరువాత డిమాండు వస్తుంది. ఇప్పుడు ఆర్థికమంత్రిగారి కోరిక హాంఫసీ మై డి. బడ్జెటు డిస్కషను ఏవిధంగా ఉండాలనే విషయం గురించి ఇదివరకు వారు స్పీకరుగా ఉన్నప్పుడు రూల్సు కమిటీలో పదేపదే చెప్పారు. ఈ బడ్జెటు సమావేశానికి ముందు ప్రీ బడ్జెటు సమావేశం రెండువారాలు పెట్టి ఉంటే శాసనసభ్యులయొక్క సూచనలను దృష్టిలో ఉంచుకొని బడ్జెటు తయారు చేయడానికి వీలౌతుందని చెప్పారనుకోండి. కాని దురదృష్టవశాత్తు మనం అటువంటి రూల్సు తయారు చేసుకోలేకపోయాము. ఇప్పుడు నేను ఆవిషయాలలోకి పోవడంలేదు. ఇప్పుడు టైము లేదనిచెప్పి సభ్యులను క్షమించి మాట్లాడమంటే వారి దగ్గరనుంచి సూచనలేమీరావు. అందుచేత ఇవ్వవలసిన టైము ఇవ్వండి. ఇదివరకు బడ్జెటు కమిటీలు పెట్టుకోవాలని అనుకున్నాము. కాని రూల్సు చేసుకోలేకపోయాము. మీ పార్టీలోని, మా పార్టీలలోని సభ్యులను పిలిచి బడ్జెటు డిస్కషనులో ఏవే మార్పులు తీసుకొని రావాలనే విషయం చర్చించండి. ఈ లోపల టెంపరరీగా మీరు శాంక్షను తీసుకున్న డబ్బులో దేనికి ప్రాధాన్యత ఇచ్చి ఖర్చుపెట్టాలనే విషయాలను చర్చించి ఆమేరకు ఎగ్జిక్యూటివ్‌పవర్సును ఉపయోగించి చూస్తే ఉపయోగం కాని ఎక్కువమంది సభ్యులు తమ అభిప్రాయాలు చెప్పడానికి వీలులేకుండా చేస్తే మంచిదికాదు. ఎవరైనా 10, 15 నిముషాలకన్నా తక్కువ మాట్లాడితే మాట్లాడాము అని అనిపించుకునేదానికి, పత్రికలలో పేర్లు వస్తాయి తప్ప నిజమైన సూచనలుచేయడానికి సాధ్యంకాదు. అందుచేత మీకు టైముకుదించవద్దు కావాలని అంటే సాయంత్రంపెట్టండి. లేకపోతే ప్రత్యేకంగా బడ్జెటుకమిటీమీటింగులు పెట్టి వారి సలహాలు తీసుకునే పద్ధతి మంచిది కాని టైమును కుదించే పద్ధతి మంచిది కాదని ఆ విషయం ఆలోచించాలని స్పీకరుగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ : అధ్యక్షా, అవినీతి, అసమర్థత సంక్షోభపు కోరలలో చిక్కుకున్న వ్యవస్థకు చూపదేది దారి అన్నట్లు వుంది ఈ బడ్జెటు మంత్రుల స్థాయి నుంచి క్రిందివరకు విపరీతంగా పెరిగిపోతున్నటువంటి లంచగొండితనం, విస్తారంగా

వ్యాపిస్తున్న బ్లాక్‌మార్కెట్. రూపాయి విలువ 24 పైసలకు పడిపోయినటువంటి ఈ స్థితిలో మనం ఉన్నాము. విపరీతంగా తరగిపోతున్నటువంటి ప్రజల కొనుగోలు శక్తి, ఆదేశమయంలో ఎక్కడ ఏరోజు పత్రిక తిప్పినా రేడియో వార్త విన్నా హత్యలు, దోపిడీలు, మానభంగాలు, ఇటువంటి నేరాలన్ని విస్తారంగా పెరిగి పోతున్నటువంటి పరిస్థితులలో మనం, మనరాష్ట్రం ఉన్నాము. ఆర్థికంగా సంక్షోభాలు, నిరుద్యోగం, పేదరికం-ఇటువంటి వాటిని నిర్మూలించే విధంగా ఒక నూతనవ్యవస్థను చేరడానికి ఏమైనా కాస్తో కూస్తో ఇందులో ఏమైనా ఉందా అంటే అటువంటి సూచనలు ఏమీకనిపించడంలేదు. పంచవర్ష ప్రణాళికలను మీరు ప్రక్కకు పెట్టివేసారు. ఈనాడు పంచవర్ష ప్రణాళికల దుస్థితి ఏమిటి? పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జో తిబాసుగారు 14-2-1981వ తేదీన జరిగినటువంటి నేషనల్ డెవలప్‌మెంటు కౌన్సిల్‌లో చెప్పినవిషయం చాలా గమనార్హం.

He said that discussions between the State and the Planning Commission had been only formal without any discussion having taken place on the objectives and programme of the overall Plan itself, which would have contributed to an integrated approach to planning.

when his Government sought to raise these issues with the Planning Commission, it was told that the Planning Commission was aware of the significance of the issues raised but did not have the mandate to discuss them.

He said that one of the issues raised was that a stable climate of prices was a pre-condition for a stable climate of growth. A proper approach to land reforms was also necessary.

Such problems not having been tackled he said the Plan would result in increasing inequalities of income and assets rising unemployment and a higher dependence on foreign sources of funds.

మన ప్రణాళికలను ప్రక్కకునెట్టి మీరు ఏమి చేసారు? 20సూత్రాల కార్యక్రమాన్ని పైకెత్తుతున్నారు. అర్థశాస్త్ర దృష్ట్యా చూసినా కాని రాజకీయ దృష్ట్యా చూసినా కాని 20సూత్రాల కార్యక్రమానికి విలువఉంటూ లేనేలేదు. ఇది కేవలం కాంగ్రెస్-ఐ ప్రభుత్వాలయొక్క వైఫల్యాలను, పంచవర్ష ప్రణాళికలయొక్క వైఫల్యాలను, ఆర్థిక సంక్షోభపు దుష్ఫలితాలను కప్పిపుచ్చుకొనడానికి వేయబడినటువంటి ఎత్తుమాత్రమే. 12-30 p. m.
ప్రజలు ఎదుర్కొనే ఏ మూల సమస్యకూడా 20 సూత్రాల కార్యక్రమం పరిష్కరించదు. అలాగే ఈ బడ్జెటు కూడా ఏ విధమైన నిర్దుష్ట లక్ష్యాలను విధించడానికి ఉపదేశించబడలేదు. కష్టములో చిక్కుకున్న ఈ దుస్థితి ఇది ప్రతిబింబిస్తున్నది.

ఇంతకు ఒక ప్రశ్న అట్లాగే ఉంది. ఓట్ ఆన్ అకౌంటు మాత్రమే ప్రవేశపెట్ట వలసిన దుస్థితి ఎందుకువచ్చింది? ఈనాడు మీ ప్రభుత్వంయొక్క రాజకీయఅస్థిరత మూలంగానే వచ్చింది. రాష్ట్రంలో కాంగ్రెస్-(ఐ) పార్టీకి శాసనసభలో ఎంత మెజారిటీ ఉన్నదో అందుకు విరుద్ధంగాఅదే తీవ్రమైనటువంటి అస్థిరత సంక్షోభము కూడా ఉన్నది. ఇందిరాగాంధిగారికి ఒక అలవాటు. పెద్ద పులి గురించి ఊర్లలో చెప్పుకుంటూ ఉంటారు. తనపిల్లలను తానే కొరికేసుకుంటుందని అట్లాగే తన ప్రభుత్వాన్ని తానే కూల్చుకుంటున్నది. మన ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికి ఆమె అధికారంలోనికి వచ్చిన రెండుసంవత్సరాలలో ప్రభుత్వాలను కూల్చివేసింది. ఇప్పుడు మూడవ ప్రభుత్వం మూడునాళ్ళ ముచ్చటగానే ఉంటుంది. ఎప్పుడు ఏ మంత్రిని తీసివేస్తారో తెలియదు. శాసనసభకు ఉన్న హోదా గాని గౌరవంగాని రాజ్యాంగ చట్టములో రాష్ట్రాలకు ఇవ్వబడ్డ, ఫెడరల్ స్టేటు దృష్ట్యా ఇవ్వబడ్డ హక్కులను గాని ఏ విధమైన గౌరవాలు మన్ననలు పాటింపులేదు. పైగా ఒక పెద్ద వదంతి ఈ రోజున ఉన్నది. శాసనసభ ఏప్రిల్‌లో రద్దుకాబోతున్నది మే నెలలోనో జూన్ నెలలలోనో మధ్యంతర ఎన్నికలు రానున్నవి అంటున్నారు. మీరంతా దాచిపెడుతూ ఉన్నారు. ఏమిటి? ఎందుకు దాచుకోవడం? వస్తే, ఎలక్షన్సు రావా చెప్పండి. ముఖ్యమంత్రి అంజయ్యను మేము తీసివేసేదిలేదు అన్నారు. అన్న తెల్లారి తీసి పారేశారు. ఎలక్షన్లు రావు అంటున్నారు. కర్ణాటకలో నిన్న సత్యనారాయణగారు, మీ ఆల్ ఇండియా కాంగ్రెస్(ఐ)పార్టీ సెక్రటరీ ఏమి ప్రకటించారు అందే కర్ణాటకలో మధ్యంతర ఎన్నికలు కోసం త్వరలో తేదీ నిర్ణయించబడుతుంది అన్నారు ఏమిటి? ఈ అసమంజసమైన, పరస్పర విరుద్ధమైన ప్రకటనలు. ఇంతవరకు రాష్ట్ర శాసన సభకు ఉన్న అధికారాలు రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న అధికారాలు కూడాను మీరు ఉపయోగించుకోలేని నిస్సహాయస్థితిలో పడిపోతున్నారు. ఎందుకు? కాస్త మీ పొజిషన్ మీరు ఎస్సర్టు చేసుకోండి. ఊరికే ఢిల్లీ యాత్రలు ఎందుకు? పనికిమాలిన యాత్రలు ఎందుకు చేస్తారు? పైకి అయితే ఇందిరాగాంధి అంటుంది మీరు నన్ను ఢిల్లీ రావద్దు అని. మనం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాము. హైదరాబాదు మనకు రాజధాని. మంత్రులు ముఖ్యమంత్రులు ఇక్కడ నుంచి పరిపాలన సాగించండి చీటికి మాటికి మీరు హైదరాబాదునుంచి ఢిల్లీకి పరుగెత్తడం అనేది డబ్బు దండుగ, కాలము దండుగ, చివరికి ఆత్మగౌరవానికి కూడా భంగము. మన రాష్ట్ర శాసనసభకు ఉన్న హక్కులకు కూడా భంగము. నేను ఇంకో విషయం మనవి చేస్తాను. మీరు ఒక సారి ముఖ్యమంత్రి అయినా మంత్రి అయినప్పటికి ఈ రాష్ట్ర శాసనసభకు ప్రజలకు బాధ్యతవహించవలసి ఉంటుంది. అట్లా కాకుండా కేవలం ఇందిరాగాంధి నన్ను తీసుకువచ్చింది. మేము ఆమె చెప్పినన్నాళ్లు ఉంటాము, ఆమె పొమ్మన్న నాడు పోతాము, ఆమె చెప్పిన ప్రకారముగా చేస్తాము అనే దానిని మనస్తత్వాన్ని

బానిస చేష్టలను ప్రవర్తించకండి. ఆచరించకండి. అది మంచి పనికాదు అని నేను మనవిచేస్తున్నాను. ఇటీవల ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేశారు. ఆరు సూత్రాలు పెట్టుకుని దాని ప్రకారంగా నడుపుతాము అన్నారు. ఈ ఆరు సూత్రాల అర్థము ఏమిటో నాకు తెలియడంలేదు. 20 పాయింట్సు ప్రోగ్రాము అని ఒకటి అంటున్నారు. తరువాత ప్రతిభ అంటున్నారు. విధేయత అంటున్నారు, అట్లాగే ఏదో నిరాడంబర కృషి అంటున్నారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు అంటున్నారు, పాలనా సామర్థ్యం అంటున్నారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు ఐదవ పాయింటు అయింది. పాలనా సామర్థ్యం ఆరవ పాయింటు అయిపోయింది. మరి విధేయత ఎవరికోసమో నాకు తెలియదు. 20 సూత్రాల ప్రోగ్రాము ఎవ్వరికోసమో నాకు తెలియదు. ఏమైనప్పటికైన ఇటువంటి అపసవ్యపుమాటలు వినడానికి కూడా రోత పుట్టేటటువంటి ప్రకటనచేయకుండా మీరు ప్రభుత్వం ఈ శాసనసభకి రాష్ట్రంలో ఉన్నటువంటి ఆరుకోట్ల మంది తెలుగు ప్రజలకు బాధ్యతవహించి వాళ్ళకు మాత్రమే విధేయత కలిగి రాష్ట్రముయొక్క పరిపాలన సాగించాలి అనే ప్రతిజ్ఞ మీరు తీసుకో వలసిన అవసరం ఉంది. ఈ వెలుగులో మన బడ్జెటును పరిశీలించినప్పుడు మన రాష్ట్రముయొక్క ఆర్థిక స్థితి ఏ రకముగా ఉందో ఒకసారి చూడండి. మీరు ప్రకటించిన లెక్కల ప్రకారంగానే తలసరి ఆదాయం 1970-71 నికరపు ధరలు కనుక చూస్తే 1978-79లో 666రూపాయలు అయితే ఇప్పుడు 648 రూపాయలు. అంటే 18రూపాయలు తగ్గినాయి. అదే విధంగా జనరల్ కన్స్యూమర్ ప్రయిసు ఇండెక్సు కనుక చూసినట్లయితే 1960లో నూరు ఉన్నాయని అనుకుంటే 1981 నవంబరు నాటికి అది 457 పాయింటులకు పెరిగింది. సగటు టోకుధరలు 16శాతము గతసంవత్సరముకన్న పెరిగితే చిల్లరధరలు 25శాతము పెరిగిఉన్నాయి. నిరుద్యోగ సమస్యకనుక చూసినట్లయితే 1979లో 12లక్షల 61వేల మంది ఉంటే ఈరోజున 16లక్షల 12వేల మంది ఉన్నారు. రిజిష్టర్లమీద సగటున సంవత్సరానికి రెండు లక్షల చొప్పున పెరుగుతూ ఉన్నారు. నిరుద్యోగులు. క్రొత్తగా రిజిష్టర్లలో నమోదు చేసుకునే వారిసంఖ్య కూడా సగటున సంవత్సరం ఒక్కింటికి 3 1/2 లక్షలు నమోదు చేసుకుంటున్నారు. ఇంతవరకూ మీరు కల్పిస్తున్న క్రొత్త ఉద్యోగాలు సగటున సంవత్సరానికి 50వేల మందికి మాత్రమే. 55వేల మందికి మించి మీరు ఇవ్వలేదు. అదే విధంగా విద్యా వైద్య గృహనిర్మాణ వగైరా ఏరంగాన్ని తీసు కున్నప్పటికైనా సరే మన అభివృద్ధి అంతా కూడాను బహుకొద్దిగా మాత్రమే ఉంది. అన్నిటిలో పూజ్యంగానే ఉంటూ వస్తున్నది. గ్రామీణపరిస్థితిని పరిశీలించండి. ప్రభుత్వం ప్రకటించిన లెక్కల ప్రకారంగా 400రూపాయల కన్న తక్కువ ఆదాయం వచ్చేవారు దరిద్రరేఖకు క్రింద ఉన్నటువంటివారు అనుకుంటే వారి శాతము 70మంది గ్రామాలలో ఉన్నారు రాష్ట్రంలో దరిద్రరేఖకు క్రింద ఉన్న వారి సంఖ్య 60శాతముఅన్నమాట. ఈ దుస్థితినుంచి బయటపడాలి అంటే తీసుకోవలసిన

ప్రధానమైన చర్యలు ఏమిటి? భూసంస్కరణలు సక్రమంగా అమలుపరచాలి. నీటి వనరులు విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకు భారీఎత్తున త్వరగా పూర్తి చేయాలి. పారిశ్రామికీకరణమీద కేంద్రీకరించాలి. పేదరికాన్ని తొలగించడానికి అవసరమైన ఇతర చర్యలు సత్వరంగా తీసుకోవాలి. ఇందులో భూసంస్కరణలు సంబంధించినంత వరకు మీరు పాతలెక్కలు మాత్రం ఉటంకించారు. కాని జరిగింది ఏమిటి? బినామీ పేర్లతో దాచుకున్న లక్షలాది ఎకరాల భూస్వాముల భూములుమాత్రం మీరు ముట్టుకోవడంలేదు. ముట్టుకోడానికి మీకు చిత్తశుద్ధిలేదు. ఉదాహరణకు నేను వరంగల్లు జిల్లాలో ఒక్క మరిపెడ గ్రామంలోనే అక్కడ భూస్వామి వెయ్యిఎకరాలభూమిని బినామీ పేర్లతో దాచుకున్నాడు అని చెప్పాను. మీరు నాకు మూడురోజులక్రితం ఏమి సమాధానం ఇచ్చారు? అక్కడ ఒక ఎకరము కూడా అటువంటి బినామిపేర్లతో లేదు అన్నారు. నేను ఛాలంజి చేస్తున్నాను. రాండి, తీసుకుపోయి ఈరోజుకి చూపెడతాను ఆభూములు ఎట్లా ఉన్నాయో. పైగా అక్కడ ఈ రెవెన్యూ అధికారులు పరిశీలించి లెక్కలు చూడండి. అంతే కాదు ప్రతిగ్రామంలో ప్రతిచోట అలాగే అనేక అక్రమాలుచేయగా ఈరోజుకి కూడా వెయ్యిల కొలది ఎకరాలు భూమి భూస్వాముల క్రింద రకరకాల దొంగపేర్లతోను బినామిపేర్లతోను ఉన్నవి. వీటిని మీరు వెలికితీయండి. పైగా అదే భూస్వామి ప్రభుత్వం భూములను ఫారెస్టు భూములను వేలకొలది ఎకరాలు ఆక్రమించుకుని కూర్చున్నాడు. అమ్ముకుంటూ ఉన్నారు. ఒక మానుకోట తాలూకాలోనే అక్కడ భూస్వాములు జన్నారెడ్డి కుటుంబానికి చెందినటువంటివారు ఆరువేల ఎకరాలు ప్రభుత్వభూమి ఫారెస్టుభూమి అమ్ముకుంటున్నారు అని చెపితే ఎవరికీ కూడా చీమకుట్టినట్లు లేదు అన్నమాట. ఇంత భూస్వాములకు అనుకూలంగా పక్షపాత దృష్టితో ప్రవర్తిస్తున్న మీరు ఇంకా భూమి తీసిపెంచే చిత్తశుద్ధి లేనప్పుడు మీరు ఆర్థిక కార్యక్రమాలు గురించి ఎంత ఘనంగా చెప్పుకున్నప్పటికి లాభంలేదు అనేది చెప్పక తప్పదు. అదే విధంగా మీరు ఇప్పటికైనా భూమి ఎంతైతే ఉన్నదో తీయండి. మిగులుభూములు తీసే విషయంలో తీవ్రచర్యలు తీసుకోండి. ప్రభుత్వ భూములు భూస్వాములక్రింద, ధనికుల క్రింద ఉన్నవాటిని తీయండి. మనిషికి 2 1/2 ఎకరాలు పంచవలసిన పనిలేదు అర ఎకరమే పంచండి. 15 గుంటలు పంచండి. ఎంతో కొంత భూమి ఇవ్వండి. దానికి నీటి వసతులు ఏర్పాటుచేయండి. ఈనాడు భూదాహము చాల తీవ్రముగా ఉంది.

అందుకని యేవో కొన్ని అవశ్య ప్రమాణాలు పెట్టుకొని ఉన్నామంటే లాభం లేదు. పైగా సరెండర్ చేసి భూములు స్వాధీనం చేసుకోవడంలేదు. గవర్నమెంటుకు సరెండరుచేసిన భూములను వారు ఇప్పుడు అమ్ముకుంటున్నారు. వాటిని గురించి

పట్టించుకొనే పరిస్థితిలేదు. అనేకమైన విషయాలు వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఇప్పుడు బడ్జెటు కేటాయింపుచేస్తూ నీటివనర్లుకు, విద్యుచ్ఛక్తికి కొంత పెంచినారు. పెంచవలసిందే. కాని సేద్యపు నీటికోసం 25.53 పర్సెంటు, విద్యుచ్ఛక్తికి 28.45 పర్సెంటు కేటాయించినంతమాత్రాన అది సరిపోయేది కాదు. ఒక సమగ్రమైన అవగాహన ఉండాలి. మన రాష్ట్రంలోఉన్న దుర్భిక్షస్థితిని తొలగించడానికి మంచినీటి కొరతను తీర్చడానికి మా పార్టీ నాయకులు సుందరయ్యగారు పోయినసారి నీటి వనర్లగురించి వారికి ఒక సమగ్రమైన అవగాహన ఇచ్చారు. 10, 15 సంవత్సరములు గడువు పెట్టుకోండి, రాష్ట్రంలోఉన్న నీటి వనర్లను ఉపయోగించుకోండి అని అన్నారు. అయన చెప్పిన ప్రకారం కనీసం రూ 500 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. ఈ డబ్బు అంతా కేంద్ర ప్రభుత్వంతో కాని ప్రపంచ బ్యాంకుతో కాని తంటాలు పడండి. 10, 15 సంవత్సరములలో సంవత్సరానికి రూ. 170 కోట్ల రూపాయలు కేటాయించి మొత్తం వీటిని పూర్తిచేయడానికి పూనుకోవాలి. ముఖ్యంగా వీటిగురించి చెప్పడానికి శ్రీశైలం ప్రాజక్టుకు సంబంధించి కుడికాల్వ, ఎడమ కాల్వ, జూరాల, భీమా, ఇచ్ఛంపల్లి ప్రాజక్టు, పోచంపాడు ఒక దశ, పోలవరం ప్రాజక్టు నాగార్జునసాగర్ కుడి, ఎడమ కాల్వలు యొక్క నిర్మాణం విస్తృతి, సోమశిల, పులి వెంచల ప్రాజక్టులు వీటన్నిటిని తక్షణ చేపట్టి 10, 15 సంవత్సరములలో పూర్తి చేయాలి. అదే సమయంలో పోలవరం ప్రాజెక్టు గురించి యేమిటంటే దీనికి ఎస్టిమేట్ అయింది. నీటి వనర్లకోసం 700 కోట్లు, విద్యుచ్ఛక్తికి 250 కోట్ల రూపాయలు, కాల్వల నిర్మాణానికి మరొక 50 కోట్ల రూపాయలు సుమారు 1000 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అన్నారు. కాని వారు ప్రవేశపెట్టిన యీ బడ్జెటులో దానికోసం ఒక నయాపైస యెక్కడా లేదు. దాని పేరుకూడా లేదు. మేము అక్కడికి పోయినప్పుడు అధికారులు రూ. 5 లక్షల రూపాయలు యీ సంవత్సరం కేటాయిస్తున్నట్లు చెప్పినారు. 5 లక్షలు కాదుకదా, 5 నయాపైసలైనాకూడా లేదు. అదేవిధంగా అనేక సార్లు యీ శ్రీశైలం ప్రాజక్టు సమస్య వివాదగ్రస్తంగా తయారయిందని చెప్పినారు. శ్రీశైలం కుడి కాల్వ యే రకంగా రెగ్యులేటర్ నిర్మాణం చేస్తున్నామో ఆ తర్వాత ఆలస్యం అయితే నిండిపోతుందని త్రవ్వడానికి ఇబ్బంది అవుతుందని, ఎడమ కాల్వకు లెఫ్ట్ బ్రాంచ్ అప్రోచ్ కెనాల్ అన్నారు. దీనిని వెంటనే ప్రారంభిస్తామని, అన్నారు. కాని నేటివరకు ప్రారంభించలేదు. ఒకటిన్నర లక్షల ఎకరములు సాగు అయ్యే ప్రాంతం అది. దురదృష్టం ఏమిటంటే అది ఇప్పుడు చేయలేదు. ప్రాంతీయ విభేదాలు రావడానికి అవకాశం ఉంది. దానిని తీర్చడానికి అయినా ఇప్పటికయినా చేయాలని కోరుతున్నాను. అదేవిధంగా పోలవరం ప్రాజక్టు శ్రీశైలం ఎడమ కాల్వ పని వెంటనే ప్రారంభించేటట్లు చూడండి. ప్రాజక్టులో నీరు నిండకముందే ఆ పని చేయండి. ఇప్పుడు 5 కోట్ల రూపాయలు ఖర్చు అయ్యేది అప్పుడు 100 కోట్ల రూపా

యలు ఖర్చు అవుతుంది. విజయవాడ థర్మల్ స్టేషన్ రెండవ దశ. అదేవిధంగా పోచంపాడు ప్రాజెక్టు రెండవ దశ గురించి ప్రస్తావనే లేదు. 6వ ప్రణాళికలో పూర్తిచేయబోతున్నామన్నారు. 6వ ప్రణాళిక కాలం సగం దాటిపోయింది. అది పూర్తిచేస్తారా? లేదా అని దానిలో లేపోడం దురదృష్టం. దానిని గురించి వాస్తవం చెప్పాలి. అదేవిధంగా దానిని గురించి వాస్తవం చెప్పాలి. ఇదివరకు సుందరయ్య గారు చాలా స్పష్టంగా చెప్పినారు ఏమని అంటే ఉన్న డబ్బు పెట్టుకొని ఆ ప్రాజెక్టు పని తొందరగా పూర్తిచేసి తొందరగా ఫలితాలు వచ్చేటట్లు చూడాలి. తిరుపతి మంగలి క్షవరంలాగా అక్కడ అక్కడ కొంచెం పనిచేస్తే డబ్బు అంతా ఎస్టాబ్లిష్మెంట్ చార్జీస్‌కే అవుతుంది, అట్లాకాకుండా మొత్తం ప్రాజెక్టును పూర్తిచేయడానికి సమగ్ర ప్రణాళిక పెట్టండి. రెండవది ఉన్న డబ్బుతో పూర్తి కానటువంటివి కేంద్రీక రించండి; అంటే అట్లా పెద్ద ప్రాజెక్టులను కట్టుకోవడంతో చిన్న చిన్న పని వనర్లను మూసివేయమనికాదు. వాటినికూడా పూర్తిచేయండి; అవికూడా జరగాలి. డబ్బుకోసం పన్నులు వేయడం మీరు వ్యతిరేకం కాదా అంటారు. మేము పన్నులు వేయకూడదని కాదు. కాని పేద ప్రజలమీద, మామూలు ప్రజలమీద పన్ను ఉండకూడదని, వారు కేంద్రంతో రాష్ట్రప్రభుత్వానికి రావలసింది అంతా యిన్ని జాతీయ ప్రణాళికలు కనుక రావడానికి కృషి చేయండి. అందుకు పెద్ద పోరాటం చేయండి. అదేవిధంగా మన రాష్ట్రంలోకూడా పట్టణ ఆస్తులమీద పన్నులు యెందుకు వేయరని అడుగు తున్నాను. కేంద్ర ప్రభుత్వానికి ఉన్న అధికారాన్ని కేంద్ర ప్రభుత్వానికి చట్టం ఉన్నప్పటికయినా వారు అవసరమైన మార్పులు చేయవచ్చును. హైదరాబాద్ నగరం, విజయవాడవంటి పట్టణాలలో చదరపు గజం రూ. 1,000, రూ. 2,000 లు అమ్ము తున్నారు. కాని రిజిస్ట్రేషన్ వచ్చేప్పటికి రూ. 15,30లు మాత్రమే తీసుకుంటు న్నారు. వాస్తవానికి మార్కెట్టు వేల్యూనుబట్టి పన్నువేయం . ఆ విధంగా వేస్తే బాగా డబ్బువస్తుంది. అట్లాగే గ్రామాలలో ధనికులకు వ్యవసాయ ఆదాయం వస్తోంది. పట్టణాలలో ఆస్థులు సంపాదిస్తున్నారు. బిజినెస్‌మెన్ ఉన్నారు. వీటి అన్నిటిమీద ఆదాయం పన్ను వేయండి. అదేవిధంగా గనులు ఉన్నాయి. యీనాడు శాసనసభలో మహానుభావులు కోటీశ్వర్లు అయిపోతున్నారు. ఆ గనులు నుంచి వచ్చే రాయల్టీ నామమాత్రమే. పెద్దలు కోరినట్లుగా తగినంత మోతాదులో యీగనులమీద రాయల్టీ పెంచండి. వచ్చేడబ్బు అంతా ప్రభుత్వం తీసుకోవాలి. కొన్ని కోట్లరూపాయలు బకాయిలు ఉంటున్నాయి. సారాకాంట్రాక్టర్లదగ్గర కోట్ల లక్షల రూపాయలు బకాయిలు పడిఉంటున్నాయి ఇది కాక పి.డబ్ల్యు.డి. యిరిగేషన్ కంట్రాక్టర్లు లక్షలు, కోట్ల రూపాయలు మింగేవారు ఉంటూనే ఉన్నారు. ప్రభుత్వానికి రావలసిన బకాయిలు రాబట్టండి. గ్రామీణ ప్రజలమీద పన్నువేయకండి. అంతే కాదు గ్రామీణ ప్రజలకు వెసులుబాటు కల్పించండి. ఉదాహరణకు భూమి శిస్తు ఉంది. అనేక ఆందోళనలు

తర్వాత 10ఎకరములు మెట్టకు మొత్తంపన్ను రద్దుచేశారు. 5 ఎకరముల మాగాణికి 5వ పంతు రద్దు చేశారు. మేము చెప్పేదేమిటంటే యీ మొత్తం వేల కోట్ల రూపాయలలో యీ 35కోట్లు పెద్ద లెక్కకాదు. పైగా గ్రామీణప్రాంతంలో 100 కి 70మంది సుమారుగా రెండున్నర ఎకరముల లోపు ఉన్న వారే. అందువల్ల రెండు న్నర ఎకరములు మాగాణీ ఉన్నవారికి అయినా మొత్తం పన్ను నీటి తీరువ కాని ఎలక్ట్రిసిటీ చార్జెస్ కాని తీసివేయండి. అక్కడ ఒక బర్రె, కోడిపెట్ట, హరిజనునికి కాని గిరిజనునికి కాని యివ్వడం కాకుండా ఆ పనిచేస్తే వారికి పెద్ద రిలీఫ్ ఉంటుంది. పేద ప్రజల కొనుగోలు శక్తి పెరిగినా గవర్నమెంటుకు వచ్చే ఆదాయం అనేక రకాలుగా ఉంటుంది. డైరెక్ట్‌గా భూమి మీద వచ్చే ఆదాయంకాదు. అతను కొను క్కునే బట్ట, తిండిదినుసులు మీద పరోక్షపన్నులు యేదిచెల్లించినా చాలాయెక్కువగా ఉంటుంది. నేను ఎడ్వకేట్ దగ్గర చర్చిస్తూ ఉంటే తెలిసిందేమిటంటే ఒక బీరు బాటిల్ ఖరీదు రూ. 1-20 పైసలు అయితే వారు రూ. 7-00, 8-00లు చార్జ్ చేసి తీసుకుంటున్నారు. అట్లా తీసుకుంటున్నారంటే మిగతా అనేకరకాలైన పన్నులు బాటిల్ పన్ను ఎక్సైజ్ పన్ను రకరకాలైన పన్నులు వేస్తున్నారు. పేద ప్రజల కొనుగోలు శక్తి పెరగడంద్వారా వారిచ్చిన రూ. 35 కోట్ల రూపాయలల్లో నేను అనుకున్నది 10,15 కోట్ల రూపాయలయినా రావచ్చునేమో. పరోక్షపు పన్నులు ద్వారా కోట్ల రూపాయలు వస్తుంది. అదేవిధంగా పేదలకోసం అవసరమైన చర్యలు తీసుకొనే సందర్భంలో, మన రాష్ట్రం యిప్పటికీ వ్యవసాయంమీద ఆధారపడి ఉంటుంది కాబట్టి రైతాంగానికి చేయవలసిన మేలు యేమిటి? వీరికి గిట్టుబాటు ధరలు యీ సంవత్సరం మహారాష్ట్ర, మదరాసు ఇతర ప్రాంతాలవారి పోటీ మూలంగా ధాన్యానికి ఒక మాదిరి ధర ఉన్న మాట వాస్తవమే. కాని యీధరమాత్రం నవంబరు, డిశంబరునెలల్లో తెలంగాణాలో, ఆంధ్రలో మెట్టప్రాంతాలలో కాని తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో కాని ఉన్నటువంటి చిన్నరైతులకు రాలేదు. ఇప్పుడిప్పుడే ధర పెరిగింది. మేము అనేదేమిటంటే ధాన్యం ధర పడిపోకుండా గిట్టుబాటు అయ్యే విధంగా నిర్ణయించండని చెప్పినాము. ముతక ధాన్యం ధర క్వింటాల్‌కు 35 రూపా యలు చేయండి. దానిని అనుసరించి మధ్యరకం ధాన్యం, మేలు రకం ధాన్యం రూ. 5లు చొప్పున పెంచండి. అది కూడా కళ్ళంమీద వీరికి వచ్చేటట్లు చేయండి. వారు యేమన్నారంటే ప్రతి 20 కిలోమీటర్ల దూరానికి ఒక మార్కెటును యేర్పాటు చేసే ఆడుకుంటామని చెప్పినారు. అది మంచిదే. అది అమలులోనికి తీసుకురండి. రైతులు పండించే యీ ధాన్యం ప్రభుత్వం సివిల్‌సప్లయిస్, స్టేట్ ట్రేడింగ్ కార్పొ రేషన్ లేక సహకారసంఘాలు, బ్యాంకులు యేవోరకరకాలైన యేజన్సీలను రంగం లోకి పెడితే రైతులు తమ ధాన్యం తక్కువ ధరకు అమ్ముకోకుండా ఉండడానికి వీలుంటుంది. పారిశ్రామిక పంటల సరుకులు ప్రత్తి, పొగాకు, పసుపు, చెరుకు

యివన్నీ వీటి ధర యీనాడు చాలా తీవ్రమైన స్థితిలో వున్నాయి. అందువల్ల మొదట నుండి చెబుతున్నాను. అనేకరకాల పంటలకు ఒక పద్ధతి అంటూ పెట్టుకొని ధరను నిర్ణయించండి. అదితొలకరిలోనే చేయాలి. నిర్ణయించిన రేటును కళ్ళాల సమయంలో పూడ్పుల సమయంలో రైతులకు అందేటట్లు గ్యారంటీ చేయండి. అపుడు వ్యవసాయ రంగము బాగుపడుతుంది. రైతుల కొనుగోలు శక్తి పెరుగుతుంది. అపుడే మన రాష్ట్రం ఆర్థిక సాంఘిక పరిస్థితులు మెరుగుపడుతుంది. పారిశ్రామికాభివృద్ధి జరుగుతుంది. వర్తకము విస్తరిస్తుంది. లేకపోతే వర్ధిల్లవు. వ్యవసాయ కార్మికులకు వాళ్ళకు భూమితోబాటు కూలీ రేట్లు పెరగాలి. కనీసవేతనాల రేట్లను త్వరగా సవరించినదానిని అమలుపెట్టడానికి భాట్టం శ్రీరామమూర్తిగారు మంత్రిగా వున్నపుడు ఎంప్లాయిస్ గ్యారంటీ స్కీము పెట్టారు. ఏమి జరిగింది? తెలియదు. పనిలేని సమయంలో వ్యవసాయకార్మికులకు నిరుద్యోగభృతి, మనిషికి 1/2కేజి పనిచేసేదానికి యిస్తామని అన్నారు. అది అమలుకాలేదు. వారికి ఏదో ఒకటి పని కల్పించండి. ఇండ్లలో లెవెల్ చేసుకోవడంగాని, మంచినీటి బావులు త్రవ్వడంగాని, బాటలు వేయడంగాని ఏదో ఒకటి పనిచూపించండి. పనిలేని సమయంలో నిరుద్యోగ భృతి
12-50 p. m. యివ్వండి. పేదలకు ఈ సహాయమైన చేసినవారౌతారు. ఇదనంగా నష్టమేమి లేదు. సంవత్సరము పొడవునా అవసరమున్న వారికి యిస్తే వారు కేవలము లక్ష మందిమాత్రమే వుంటారు. ఎక్కువ ఏమీకాదు. ఇది భాట్టం శ్రీరామమూర్తిగారి కమిటీలో పరిశీలన చేశాము. అదేరకంగా మంచినీటి బావులవిషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలెను. అడవులున్నచోట వ్యవసాయకార్మికులకు, యూకలిప్టస్ చెట్లు పెంచడం, పండ్ల తోటలు, వగైరా రకాల చెట్లను పెంచుటకు అవకాశాలు కల్పించి వారికి పని కల్పించవచ్చు. దీనివల్ల అడవులు వృద్ధిచెందుతాయి. పనిలేని వాళ్ళకులకు జీవనాధారము ఏర్పడుతుంది. అదే సమయంలో మీ అడవులను ధ్వంసము చేసేది ఎవరు? మీ పాలకవర్గములో బాగా పలుకుబడి కలిగిన జమీందారులు, ఉన్నతాధికారులు, బైరవికారులు అడవులను నాశనముచేస్తున్నారు. వరంగల్, కరీంనగర్, అదిలాబాదు జిల్లాలలో లారీలలో, రైళ్ళలో టేకుదూలాలు, దుంటెలు, అనేక విలువైన రకరకాల అడవి సంపదను, కోట్లువిలువచేసే అడవిసంపదను స్మగ్లింగ్ జరుగుచున్నది. ఎవరుపట్టించుకోవడంలేదు. అందరికివాటాలున్నాయి. తీసుకొనిపోతున్నారు. తిండి తరువాత వుండడానికి ఇండ్లు కావాలి. ఇండ్ల స్థలములను సేకరించడంలో చాలా తక్కువ సేకరించడం జరిగింది. భూస్వాముల దగ్గర ఇండ్ల స్థలాలను తీసుకోండి. పేదవాండ్ల మీద ఎందుకు పడతారు? ఎండోమెంట్ డిపార్టుమెంటునుండి డబ్బు యిచ్చి తీసుకోండి. ప్రభుత్వభూములు తీసుకొని చేసేదేదో త్వరగాచేయండి. 5-10 ఏండ్లు రావణకాష్టములాగా చేయవద్దు.

వృద్ధాప్య పెన్షన్‌కు ఇపుడున్న డబ్బు సరిపోవడంలేదు. కనీసము 100 కోట్లు యినా కేటాయిస్తే బాగుంటుంది. వ్యవసాయ కూలీలకు 5-10 సెంట్లు భూమి ఇవ్వ

కుండా, కనీసము 2-1 సెంటు భూమి అయినా ఇచ్చి అందరికి ఇండ్ల స్థలము దొరికే టట్లు చేసినచో కనీసము వుండడానికి గుడిసె అయినా వేసుకొని నీడపాటున జీవించే దానికి వీలుంటుంది. అది లక్ష్యంగా పెట్టుకొనవలెనని మనవి చేస్తున్నాను. అదే రకంగా పట్టణాలలో స్లమ్ ఏరియాలలో పెద్ద పెద్ద భవనాలు నిర్మిస్తున్నారు. నిర్మించ నివ్వండి. బ్యాంకులనుండి ఎల్.ఐ.సి. నుండి లోను తీసుకోనివ్వండి. కాని అదే సమయంలో వచ్చిన భూమిని పేదలకు ఇవ్వండి. మరి నిరుపేదలకు, ఇవ్వ శక్తి లేనివారికి ఉచితంగా ఇవ్వండి.

చేతి వృత్తుల అభివృద్ధికోసం వివిధ రకాల కోపరేటివ్ సంస్థలను పెట్టండి. వివిధ బ్యాంకులనుండి రావలసిన డబ్బును ఇప్పించి తగిన సహాయం చేయండి. అఖిల పక్ష కమిటీలను వేస్తే అవినీతిని ఆపడానికి అవకాశముంటుంది.

పారిశ్రామిక రంగములో, కాకినాడలో నాగార్జున ఎరువుల కర్మాగారానికి బల్గేరియా ప్రభుత్వంనుండి ఆఫర్ వస్తూవుంటే స్వీకరించలేదు. ఎందుకు ఇంత పక్షపాతము? విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ అనుకొన్న ప్రకారం నడవలేదు. అల్యూమినియం ఫ్యాక్టరీ అలాగే నడవలేదు. మంగళగిరి టెక్స్ టైల్స్ ఫ్యాక్టరీ పేరూ వూరు ఈ రోజువరకు ఏమీ లేదు. తిరుపతి రైలుపట్టాల సమ్మాజము కార్మికుల వర్క్ షాపు ఏమైంది? ఆ మాట ఈమాట చెప్పి త్రోసిపుచ్చడం కాదు. కార్యరూపములో చూపించాలి. కేంద్రం నుండి మనకు రావలసిన డబ్బు, రావలసిన పరిశ్రమలు సాధించడంకోసం చూపవలసిన శ్రద్ధ చూపడంలేదు. ప్రక్క రాష్ట్రాలను చూచిఅయినా నేర్చుకోవాలి. కేవలం పదవులకోసము కేవలం ఢిల్లీ వెళ్ళుతున్నాము తప్ప, రాష్ట్ర శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని పాటుపడేవారు లేరు. ప్రక్క రాష్ట్రము మద్రాసు వారికి ఒక స్కీము వచ్చిందంటే నిముషాలలో వాళ్ళు ముందుగాతెలుసుకొని ఢిల్లీ తీసుకొని వస్తారు. మన రాష్ట్రానికి వచ్చినట్లయితే 5 ఏండ్లు అయిన తరువాతకూడా పట్టించుకోరు. జాతీయ చైతన్యము మన నాయకులలో లేదు. అవన్ని ఇపుడయినా ఆలోచించాలని కోరుతున్నాను.

పారిశ్రామిక అశాంతి బాగా పెరుగుతూవుంది. 1980లో 113 తగాదాలు వుంటే, 1981లో జనవరి నుండి అక్టోబరులో 65 తగాదాలు ఇందులో చేరినాయి. 1980 అక్టోబరులో 59,588 కార్మికులువుంటే జనవరి-అక్టోబరు 1981లో 61147 మంది కార్మికులు ఇందులో చేరినారు. నష్టమయిన పని దినాలు 1980లో 547876 అయితే 1981లో జనవరి-అక్టోబరు వరకు 1057490 ఇంత తీవ్రంగా పెరుగుతూ వుంది. పాలక వర్గము మానేజిమెంటుతో లాలూచీపడి, కార్మికుల వ్యతిరేకమైన వైఖరి అవలంభిస్తున్నది. వాళ్ళలో చీలికలు పెట్టి, తగాదాలు పెట్టి, అనేకశాఖలలో కార్మికులకు నష్టాలను కలుగజేయడంద్వారా తగాదాలు ఎక్కువవుతున్నాయి.

విద్య పేదరికము మూలంగా అనేకమంది తమ పిల్లలను చదివించలేకపోతున్నారు. గ్రామాలలో పిల్లలు బడికి పోవడానికి వాళ్ళ తల్లిదండ్రులకు ఇంకనూ ఆర్థిక సహాయంస్టయిఫండు రూపములో ఇవ్వండి. 10 వేల జనాభా కలిగినచోట ఒక హైస్కూలు వుండేటట్లు చూడండి. ఇదివరకు వృత్తివిద్యను, మామూలు విద్యను మేళవింప జేస్తామని అన్నారు. ఇంటర్మీడియట్‌లో ఒకేషనల్ కోర్సు పెట్టారు. డిగ్రీ కాలేజికి వచ్చేసరికి ఆ కోర్సు లేదు. ఇంటర్మీడియట్‌లో ఒకేషనల్ కోర్సు చదువుకొన్నవానికి డిగ్రీకి పోయేదానికి లేదు, బయటకుపోతే ఉద్యోగము దొరకడంలేదు. స్వంతపని పెట్టుకోవడానికి పెట్టుబడి లేదు. ఆటువంటి పరిస్థితి మూడు సంవత్సరాల నుండి త్రిశంక స్వర్గములాగా వుంది. మీరు ఖచ్చితంగా వృత్తి విద్యను మేళవింప జేసేటప్పుడు అన్ని స్థాయిలకు పోయేటట్లు చూడాలని మనవిచేస్తున్నాను. చదువు మానివేసినా అతను ఏదో ఒక పని చేసుకొనేదానికి వీలుఅయ్యేటట్లు అవసరమైన సదుపాయాలు కలిగేట్లు చూడాలి. విద్యలో పెద్ద లోటు ఏమిటంటే సుమారు 70 వేల మంది ఉపాధ్యాయులు మనకుతక్కువగా వున్నారు. ఒక ఉపాధ్యాయునికి 40 పిల్లలు వుండాలనే నిష్పత్తిచూస్తే, 70 వేల ఉపాధ్యాయులు కావాలి. ఈ 70 వేల బడిపంతుళ్ళను ఏక్కడనుండి రిక్రూట్ చేయాలి. స్కూలుంది. మంది వున్నారు. డబ్బు లేదు. ఒక టీచరుకు ఐదు తరగతులు, ఒక తరగతిలో 3-4 సబ్జెక్టులు చెప్పవలసివుంటుంది. అది సాధ్యమయ్యే పనేనా? కొన్ని ఏరియాలలో అసలు బడులేలేవు. ఈ పరిస్థితి అనేక చోట్లవుంది. తగినకేటాయింపులు చేయాలని కోరుతున్నాను.

ప్రయివేటు విద్యా సంస్థలకు మేము వ్యతిరేకం. ధనికులు పెట్టుకుంటే ఎందుకు పర్మిషన్ ఇవ్వాలి? ధనికులకు చట్టాలుచేసి వారిదగ్గరనుండి డబ్బు రాబట్టడానికి ఎందుకు ప్రయత్నము చేయరు? ప్రయివేటు రంగంలో మీరు డబ్బు పెడితే అది ఒక వ్యాపార కేంద్రముగా తయారైంది. ఈ వ్యాపార కేంద్రంలో మంత్రిగారుకూడా పంచుకోవడానికి వస్తున్నది. కాపిటేషన్ ఫీజు వేరు, దానికిముందు ఇచ్చుకోవలసిన కాపిటేషన్ ఫీజు వేరు. దానికి స్వస్తిచెప్పాలని మనవిచేస్తున్నాను. మత సంబంధమైన విద్యా సంస్థలపై ఖచితమైన వైఖరివుండాలి. రాజ్యాంగ చట్టంలోవున్న హక్కు ప్రకారం వాళ్ళను నడుపుకోనివ్వండి. వాళ్ళకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ అడ్మిట్ చేయవలసిన అవసరములేదు. వాళ్ళ బాధలు వాళ్ళను పడనివ్వండి.

ఈ విద్యాలయాలలో పెరుగుతున్న అవినీతి, బహిరంగవ్యాపారం అరికట్టడం అనేది ఏమీ సాధ్యంకాదు. ఉపాధ్యాయులకు యిపుడు అనేక విధములైన సమస్యలు ఎదురుఅవుతున్నాయి. ఎక్కడ చూసినా, జీతాలకొరకో, మరొకదానికో ధారణాలు జరుగుతున్నాయి. బాపిరాజు సంస్థలవారు ధారణాలు చేస్తున్నారు. ఎప్పుడో ఒకసారి రావణాసురిడి కాష్టం తగులబడుతున్నపుడు ఆర్పేందుకు ఒకేసారి ప్రయత్నంచేసి

లాభంలేదు. ఈ ఉపాధ్యాయులు కూడా గ్రామాలలోని బడులలో ఎక్కువమందిపిల్లలు వచ్చేట్లు చూడడం, వారి తల్లితండ్రులయొక్క, పిల్లలయొక్క విశ్వాసంచూరగొనడం జరగాలి. ఈ గవర్నమెంటు కాలేజీలలోగాని, బడులలోగాని చేరేకంటే డబ్బుపోసి ప్రయివేటుపాఠశాలలు, కాలేజీలలో జేరపిస్తేనే మంచిదనే అభిప్రాయం తల్లిదండ్రులకు రాకుండా చేయవలసిన బాధ్యత యీ బడిపంతుళ్ళమీద చాలా ఉంది. ఒక ప్రక్కన ఒకటవ తరగతి రెండవతరగతి తెలుగువాచకాలు ప్రయివేటు వారిదగ్గర దొరుకుతుండగా ప్రభుత్వమువారు ఆ పుస్తకాలను ఎందుకు పిల్లలకు సప్లయి చేయలేరు? 6,7 తరగతుల సోషల్ సైన్సు, లెక్కలు నవంబరు నెలలో మార్కెటులోకి వస్తే ఎపుడు యీబడిపిల్లలు చదువుతారు? ఎపుడు యీ పరీక్షలు వ్రాస్తారు? పైగా ఉరుదూ మీడియం బుక్కులు 6,7 తరగతులవి యీ రోజువరకూ కూడా మార్కెటులోకి రాలేదు. ఇది కూడా చాలా విపరీతమైన విషయం కాబట్టి యికముందు యిటువంటివి జరగకుండా చూడాలి.

ఇక ఆరోగ్యం, వైద్యం విషయంలో మలేరియా, క్షయ, కాన్సర్, గుండె 1-00 p.m.
జబ్బు, గాష్టిక్ ఎంటరైటీస్, మెదడువాపు వ్యాధులు చాలా విపరీతంగా ప్రబలిపోతున్నాయి. మరొకవైపు యీ వైద్యశాలలో వైద్యం చేయించుకోవడానికి వ్యాపార స్థానాలుగా తయారుఅయినాయి. డబ్బు యిస్తేనే కాని యీ వైద్యశాలలో రంగునీళ్ళు యివ్వడంకూడా కరువు అయిపోయింది. మామూలు పేదప్రజలకు యీఆసుపత్రులలో చికిత్సజరగడంలేదు. ఇపుడు 15వేలమంది పేషంట్లకు ఆపరేషన్ కావాలి కానిదానికి తగిన ఏర్పాట్లు ఆసుపత్రులలో లేవు. అట్లాగే ఒకలక్షమందికి గుండెపోటుకు ఆపరేషన్లు కావాలి. కాని వాటికి కూడా ఆసుపత్రులలో ఏర్పాట్లులేవు. అందువల్ల యీ గుండెకు సంబంధించిన ఆసుపత్రులను మెషనరీలేక మానివేస్తున్నారు. కొన్ని చోట్ల కోట్ల విలువచేసే మెషనరీలు అనవసరంగా పడిఉంటున్నాయి. ఉన్న డాక్టర్లు కూడా అందరూ హైదరాబాదులో ఉస్మానియాకో, గాంధి మెడికల్ హాస్పటల్‌కో లేక, ఆర్థోపెడిక్ హాస్పటల్‌కో రావడానికి పోస్టులు క్రియేట్ చేయించుకున్నారు తప్ప గ్రామాలలో ఏమీ వైద్య సహాయం కొరకు డాక్టర్లు ప్రయత్నించడంలేదు. డాక్టర్లు జిల్లాలో పనిచేయడానికి అసలు వెళ్ళడంలేదు. అట్లాగే ఉన్న ఆసుపత్రులలోకూడాఎక్సరే ఫిలిమ్స్ ఉండడంలేదు. గాంధీహాస్పటల్‌లో ఎక్సరే ఫిలిమ్ దొరకనందువల్ల ఎసెంబ్లీ అసిస్టెంటుసెక్రటరీ శ్రీ బలరామ్‌కు ఏవిధమైనజబ్బువచ్చిందో గుర్తించలేకపోయినందువల్ల ఆయనచచ్చిపోయారు. లెజిస్లేచర్ఆఫీసరుకు వైద్యసౌకర్యంలేకచనిపోయాడంటే యింక బీద ప్రజానీకం సంగతి గ్రామాలలో ప్రజలుపడుతున్న సంగతి వేరే చెప్పనక్కరలేదు. హైదరాబాదులో అయితే పెద్ద హాస్పటల్సును ఏర్పాటు చేసారు కాని అదేసమయంలో గ్రామాలలో, జిల్లాలలో వాటి అవసరాలు చాలాఉన్నాయి. 10 వేల

మందికి ఒక క్వాలిఫైడ్ డాక్టర్ ఉండాలి. అతను ప్రభుత్వ కళాశాలలో చదివిన వాడయినా, ప్రయివేటువైద్యశాలలలో చదివినవాడయినా ఏవరయినా కాని ఫరవాలేదు. జనతా ప్రభుత్వం హయాములో ప్రవేశపెట్టిన పేర్ ఫుట్ డాక్టర్, కమ్యూనిటీ హెల్త్ డాక్టరు ఎవరు ఉంటే వారిని గ్రామాలకు పంపించారు. ఆ స్కీమును ఆపకండి. ఇంకా పెద్దఎత్తున దానిని కొనసాగించడానికి ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను. ఇంతకుముందు సంజీవయ్యగారు కమిటీ చేసిన సిఫార్సులను పరిశీలన చేయవలసిందిగా సుందరయ్యగారు చెప్పిన విషయాన్ని మరల ప్రభుత్వదృష్టికి తీసుకువస్తున్నాను. దానిని రెండుదశలుగా చేయండి. 3 1/2 సంవత్సరాలు ట్రయినింగు అయిన వారినైనా డాక్టర్లను వెంటవెంటనే గ్రామాలకు పంపవచ్చును. తరువాత గ్రామాలలో సమస్య ఏమిటంటే మందులు ఆసుపత్రులలో లేకపోవడం ఆ మందులు కొనడానికి డబ్బు లేదంటున్నారు. దానిని సమకూర్చవలసిందిగా గవర్నమెంటును కోరుతున్నాను. తరువాత మెడికల్‌కోర్సుయొక్క వార్షిక పరీక్షలలో చాలా అన్యాయాలు జరుగు తున్నాయి. మెరిట్ ప్రకారం అవి జరుగుతున్నాయంటే ఎవరూ నమ్మటంలేదు. రికమెండేషన్ ఉన్నవారు మాత్రమే ఎంట్రెన్స్ పరీక్ష వ్రాసి సెలెక్టు అవుతున్నారు. ఫైనల్ యియర్‌లో కూడా యిటువంటి అవకతవకలే జరుగుతున్నాయి. శక్తి సామర్థ్యాలు ఉన్నవారు ఎంట్రెన్స్‌లోనూ, ఫయినల్ యియర్‌లోనూ ఫెయిలవుతున్నారు. ఇందులో కూడా రాజకీయ కక్షలు బయటకు వస్తున్నాయి. ఇప్పుడే మదన్‌మోహన్ గారు సభలోకి వచ్చారు. కాబట్టి ఒక విషయం చెబుతున్నాను. డాక్టర్ శ్యామలా భాస్కర్ గుంటూరునుంచి ఎందుకు ట్రాన్స్‌ఫర్ చేయాలి. ఎందుకు ట్రాన్స్‌ఫర్ చేసారంటే ఒక ఐ. ఏ. ఎస్. ఆఫీసరు మేనల్లుడిని పరీక్షలో పాస్ చేయమంటే నిరాకరించడం ఆమె నేరమైపోయింది. అట్లాగే ఎంట్రెన్సు గందరగోళంలో యీ ఏడు ఉస్మానియా వైద్యకళాశాల పోలీసులు పోయి ఆక్రమించుకునే దుస్థితి ఎందుకు వచ్చింది? ఈ విషయంలో టేప్ రికార్డులు కూడా ఉన్నాయి. అక్కడవిగ్జామినర్స్ ఉన్నారు.

**SHRI A. MADAN MOHAN**:-Sir, the allegation is not well founded for the mere reason that it was a fact that Dr. Syamala Bhaskaran was transferred on certain representations made. But on re-examination, the Government decided to retain her there only.

శ్రీ ఎం. ఓంకార్ : నేను నా ఆరోపణమీద నిలబడుతున్నాను. ఇక అవినీతి విషయంలో నేను ఇదివరకే మనవిచేసాను. అవినీతి లంచగొండితనం హద్దులేకుండా పెరుగుతున్నది. మంత్రులే అధికారులను ముందుపెట్టుకొని డబ్బులు వసూలు చేస్తు న్నారు. మమ్ములను అని ఏమిలాభం అని యీ కాంట్రాక్టర్లు అంటున్నారు. ఈ

కాంట్రాక్టులు యిచ్చేటపుడుకూడా రాజకీయ కార్యక్రమాలకు డబ్బు సమర్పించినపుడే వారికి కాంట్రాక్టులు ఇస్తున్నారు. దీనికి నేను ఒక ఉదాహరణ చెబుతాను. శ్రీశైలము ప్రాజెక్టుయొక్క రైటు కెనాల్ ఆప్రోచ్ చేనల్‌కోసము 3 కోట్లు 81 లక్షలు ఎస్టిమేటు ఉంటే 7 కోట్ల 5 లక్షలు రూపాయలు ఎస్టిమేటు వెంటనే పెంచారు. దీనికి కారణం నేల స్వభావంలో మార్పు వచ్చింది అంటున్నారు. ఈ విషయాన్ని విచారించమని నేను సంవత్సరంనుంచి మొత్తుకుంటున్నాను. దీని విషయంలో ప్రభుత్వం ఏమీ చేయ లేదు. నాకు అధికారయుతంగా తెలుస్తున్నది ఏమిటంటే యిదేరకమైన ఎస్టిమేట్లు ప్రతీ కాంట్రాక్టు విషయంలోనూ పెంచి యివ్వాలని అలా చేయకపోతే అధికారులను ట్రాన్స్‌ఫర్ చేస్తామని అంటున్నారని విన్నాను. నేను ఇదే సభలో ఆర్. ఎస్. రంగ దాస్‌గారు. కాంట్రాక్టరు పేరుచెబితే ఆయన మాజీ ఎం.ఎల్.ఏ. కె. రంగదాస్‌గారా అని అన్నారు. కాదు. ఆయన పేరు ఆర్.ఎస్. రంగదాస్, కాంట్రాక్టరు. ఆయన అనేక పనులు సరిగా చేయడంలేదు. ఆయన చట్ట విరుద్ధమైన అసమర్థతతో కూడిన కాంట్రాక్టు పనులు చాలా చేసారు. అయినా వారికి బిల్లులు పే చేస్తున్నారు. దానికి కారణం ఏమంటే ఆయన కోట్లకొలది డబ్బు పార్టీకి యిస్తున్నారు. నా వద్ద యీ విష యంలో రెండు నోటులు ఉన్నాయి. ఇందులో ఉన్న విషయాలు రుజువుచేస్తాను. ఇటువంటి పక్షపాత పనులు ఎందుకు చేస్తున్నట్లు, బ్లాకు లిస్టులో ఉన్నవారికి తిరిగి కాంట్రాక్టులు ఎందుకు యిస్తాన్నారు ? అటువంటివారికి యిచ్చిన పనులు స్టాండర్డు ఉంటాయా ? స్టాండర్డు సరిగాలేకపోతే యీ ప్రాజెక్టు పనులు కుప్పకూలిపోయినట్లు కూలిపోతాయి. మీకు కోట్ల రూపాయలు చేతులోకి రావచ్చును. కాని ప్రాజెక్టులు ఏమి 1-10 p. m. అవుతాయి ? ఇంక సిమెంటు పంపిణీ విషయంలో 30 రూపాయలు కంట్రోలు రేటు ఉంటే ఇపుడు రెండు రకాల రేట్లు ఏర్పాటుచేశారు. ఎందుకంటే కంపెనీల మేనేజర్ల దగ్గర కోట్ల రూపాయలు లంచం తీసుకొని ఉన్నందున వారు దానిని పూడ్చుకోవడానికి వీలుగా ప్రజలదగ్గర డబ్బులు వసూలు చేసుకోవడానికి వీలుగా బ్లాక్‌మార్కెట్‌ను రెగ్యులరైజ్ చేసి బ్లాక్‌మనీ బేరర్ బాండ్ల మాదిరిగా వైట్‌మనీ చేయడానికి ప్రయ త్నము చేసారు. అట్లా బ్లాక్‌మార్కెటు రెగ్యులరైజ్‌చేసే పరిస్థితి ప్రోగ్రెసివ్ స్టెప్ అయితే ఇది మునగడం తప్ప మరి ఏమీలేదు. ఏ రకంగా అయినప్పటికి చాల నష్ట కరం. ఈ లంచగొండితనం సరిదిద్దబడాలి అంటే మొట్టమొదలు మంత్రివర్గం స్థాయి నుండి దిగండి. కొన్ని విషయాలు పోయినసారి బడ్జెట్ సమావేశం అప్పుడు చెప్పాము. కోనేరు రంగారావుగారు హరిజన సంక్షేమ మంత్రిగాఉండి హరిజనుల ప్రయోజనాలకు భిన్నంగా ఇళ్ళస్థలాలమీద భూస్వాములకు అనుకూలంగా స్టే ఇచ్చారు. అవి మేము చెప్పితే వారు ఒక కేసు చూపెట్టండి నేను రాజీనామా ఇస్తాను అన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో భరత్తనవెల్లి, గుడిమెలంక, మందేపులంక, బుర్రిలంక, వెంకటాయపాలెం వగైరా గ్రామాలు. కృష్ణాజిల్లాలో పురిటిగడ్డ, మల్లపట్టు వగైరా

గ్రామాలు. గుంటూరుజిల్లాలో అరుంధతినగర్ వగైరా. పశ్చిమ గోదావరిజిల్లాలో బ్రాహ్మణగూడెం వగైరా గ్రామాలు, నల్లగొండజిల్లాలో నకిరేకల్ వగైరా గ్రామాలు. కర్నూలుజిల్లాలో రేగడ గూడూరు వగైరా గ్రామాలు. కరీంనగర్ జిల్లాలో కథంపల్లి వగైరా గ్రామాలు. నిజామాబాద్ జిల్లాలో ఆర్మూర్, బోధన్ వగైరా గ్రామాలు. చిత్తూరు జిల్లాలో అనంతపురం వగైరా. ఖమ్మంజిల్లాలో బ్రాహ్మణపల్లి, ఏగులాపురం వగైరా గ్రామాలు. అనంతపురంజిల్లాలో నారేపల్లివగైరా.మహబూబ్‌నగర్ జిల్లాలో జంగనపల్లి రంగసముద్రం, హిందూపురం వగైరా గ్రామాలు. ఈ రకంగాఉన్నాయి. ఇంకా చాలా ఉన్నాయి. హౌస్ కమిటీవేయండి. నేను ఋజువు చేస్తాను. ఇటువంటి మంత్రికాబినెట్‌లో ఉంటే ప్రభుత్వ మర్యాద దక్కుతుందా? లేక గౌరవం పెరుగుతుందా? ఇటువంటి మంత్రిని వెంటనే డిస్‌మిస్ చేయాల్సిఉంటుంది. హయగ్రీవాచారిగురించి చెప్పాను. ఇందిరాగాంధీ హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటిలో ఆయన, ఆయన సహచరులు కలిసి 11 1/2 లక్షల రూపాయలు దుర్వినియోగం చేశారు అన్నాను. దాని విషయం ఈ రోజువరకు చెప్పలేదు. వరంగల్ పట్టణంలో 26 ఎకరాలు ప్రభుత్వభూమిని ఆక్రమించుకొన్నాడు. ఆ విషయం చెప్పినప్పుడు దాని ధర రెండుకోట్ల రూపాయలు ఉంటే ఈ రోజున అది 6 కోట్ల రూపాయలు విలువచేస్తుంది. బేషఖలు చేయండి అంటే చేయడంలేదు. పైగా ఇదే మంత్రి వరంగల్ జిల్లాలో నక్సలైట్స్‌ను, సంఘ విద్రోహ శక్తులను కలిసి హత్యలు దోపిడీలు వగైరా ప్రోత్సహిస్తున్నారు. అశాంతికి ప్రధానమైన బాధ్యుడు. ఈ రకంగా చేస్తున్నారని నోరు నెత్తిని పెట్టుకొని లోకం కోడై కూస్తూఉంటేకూడ ఈ ప్రభుత్వానికి ఏమిలేదు. అటువంటి వారిని ప్రభుత్వంలో పెట్టుకుంటే ఈ మంత్రివర్గానికి ఏమి గౌరవం ఉంటుందో కాస్త ఆలోచించాలని మనవి చేస్తున్నాను. ఇటువంటివారిని బర్తరఫ్‌చేయాలనికూడ కోరుతున్నాను.

అదేరకంగా యిటీవల సిమెంట్ కుంభకోణం. సిమెంట్ కుంభకోణం కేసు మరొక క్రొత్తమలుపు తిరుగుతున్నది. ఒకవైపున న్యాయశాఖమంత్రి చేతులలో వున్న శాఖను గుంజిపారేశారు రెండవవైపున ఎ.సి.బి. ఎంక్వయిరి లేకుండా చేసి పారేశారు. ఎందుకు ఈ గందరగోళం? అర్థంకావడంలేదు. ఒకటిమాత్రం స్పష్టం నైలాన్‌కోటా అనేది ప్రతిసారీ ప్రతిఫ్యాక్టరివారు ఆ సమయానికి ఎవరూ తీసుకోకపోతే ఇన్ ఎడిషన్ టు ది రెగ్యులర్ కోటా యివ్వడం అనేది మామూలు. ఇచ్చినప్పుడు ప్రభుత్వ బాధ్యత ఏమిటి? సివిల్‌సప్లయిస్ కార్పొరేషన్ ద్వారానో, స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ద్వారానో దానిని తెచ్చుకొని ఆ తరువాత అమ్మడం బాగా ఉంటుంది కాని అట్లా రెగ్యులర్‌గాచేయకుండా చేశారు. అంటే 30లక్షల రూపాయలో, 60లక్షల రూపాయలలో ఎంత యిందులో లంచం తీసుకొన్నారో తెలియదుగాని పెద్దకుంభకోణం జరిగింది. దీనికి ఎవరిబాధ్యత ఎంత అనేది చెప్పకపోవటంవల్ల అవసరం ప్రభుత్వా

మీద వున్నది. ప్రజలకు మీరు జవాబు చెప్పుకోకుంటే క్షమించరనికూడ మనవి చేస్తున్నాను. ఇబ్రహింఖాన్ వ్యవహారంలో ఎంతమంది ఏరకంగా బాధ్యులు అనే సంగతి కూడ బైటపడవలసిఉంటుంది. మొన్న పత్రికలలో తీవ్రమైన ఆరోపణలు వచ్చినాయి. కాని ఈరోజువరకు ఎవరికి చీమ కుట్టినట్లు లేదు. కేవలం నాసాక్రింద ఎరెస్టుచేస్తే సరిపోదు అని మనవిచేస్తున్నాను.

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి చాల క్షీణిస్తున్నది. హైదరాబాద్ నగరంలోనే, దానిపరిసరాలలోనే దొంగతనం జరగని రోజులేదు. తలకాయపగలని రోజు లేదు. హత్య జరగనిరోజులేదు. మన అసెంబ్లీ ప్రక్కనే ఉన్నటువంటి పోలీసు కంట్రోలు రూమ్ చుట్టూ వ్యభిచారకేంద్రాలు అయిపోయినాయి. దాదాపుగా మామూళ్ళుతీసుకొని వదలిపెడుతున్నారు. పెద్ద ఆఫీసర్స్ ప్రాస్టిట్యూట్ హౌసెస్‌కు లక్షలరూపాయలు తీసుకొని పర్మిషన్ యిస్తే చిన్న కాన్‌స్టేబిల్ రోజుకు ఒక్కొక్కరికి రెండురూపాయలు తీసుకొని పర్మిషన్ యివ్వడం మొదలుపెడుతున్నారు. పత్రికలలో వచ్చినది బహిరంగంగా జరుగుతున్నది. సిగ్గుచేటు అయిన విషయం. మహిళలు, గిరిజనులు, హరిజనులు, వెనుకబడిన వర్గాల వారు అటు పోలీసువారులకు, యిటు సంఘ వ్యతిరేకశక్తుల దాడులకు గురిఅవుతున్నారు. ఎవరికీ రక్షణలేదు. పోయిన సారి ఫిబ్రవరినెలలో గవర్నరుగారి ప్రసంగం సందర్భంలో మా పార్టీ నాయకుడు సుందరయ్యగారు ఒకవిషయం చెప్పారు. నల్గొండలో చకిలం శ్రీనివాసరావుగారి గ్రూపు సంఘవ్యతిరేకశక్తులను, నక్సలైట్‌లను కలుపుకొని మా పార్టి నాయకులు అయిన శ్రీనివాసరెడ్డిని, రామిరెడ్డిని, కుశలవరెడ్డిని హత్యచేయడానికి ప్రయత్నం చేస్తున్నారు అన్నారు. చెప్పిన తరువాత 15రోజులకు నల్గొండలో శ్రీనివాసరెడ్డిని మార్చినెల రెండవ తారీఖునాడు బస్సు ఎక్కుతూ ఉంటే పట్టపగలు వందలాదిమంది చూస్తూ ఉంటే గొడ్డలితో ముక్కలు ముక్కలుగా నరికి చంపివేశారు. ఈరోజువరకు ఆ కేసు అంటించుకొన్న దిక్కులేదు. జిల్లా పరిషత్‌కూడ ఏకగ్రీవంగా ఖండిస్తూ తీర్మానంచేసినది. అయినా దానిమీద ఎవరికి పట్టింపులేదు. అక్కడ హాస్టల్‌వార్డెన్ దీనిలో పనిచేశాడు. అతను సి.ఐ.డి.గా పనిచేశాడు. సంధానకర్తగా ఉన్నాడు అంటేకూడా పిలిచి విచారించినటువంటి దిక్కులేదు. ఇంత రాజకీయ పక్షపాతంతో పోతున్నారు. నిన్నటివార్త. మార్చినెల 22వ తారీఖునాడు తెల్లవారగట్ల నిజామాబాద్ జిల్లా బోధన్‌లో డాక్టర్ సుబ్బారెడ్డి, ఆయన భార్య లక్ష్మీకాంతమ్మ ప్రజా వైద్యశాల నడుపుతున్నారు, వారిద్దరిని అక్కడికక్కడనే చంపేశాడు. సుబ్బారెడ్డి గారి అత్త వెంకట సుబ్బమ్మ త్రోవలో తూపాకిప్ దగ్గరకు వచ్చేటప్పటికి చచ్చి పోయింది. వారి ముగ్గురు బిడ్డలు, స్వాతి, జ్యోతి, ఆరతి ముగ్గురిని కసుగ్రోల్లతో కత్తులతో పొడిచారు. వారు ముగ్గురు గాంధీ హాస్పటల్‌లో చావు బ్రతుకుల మధ్య

ఉన్నారు. ముగ్గురి హత్య, ముగ్గురి పిల్లల కళ్ళు పీకివేయడం, యిల్లు మొత్తం దోచుకుపోవడం, ఆర్గనైజెడ్ డెకాయిటి గాంగ్ చేసినది. ఎక్కడనుంచి వచ్చినది ఈ గాంగ్. ఇంత తీవ్రమైన స్థితి రాష్ట్రంలో వున్నది. పోయినసారి గవర్నరుగారి ప్రసంగం సందర్భంలో ముఖ్యమంత్రిగారు సమర్థించుకొన్నారు. మన రాష్ట్రంలో శాంతిభద్రతలు బ్రహ్మాండంగా ఉన్నాయి అన్నారు. కాని ఒక విషయం మనవి చేస్తున్నాను. గవర్నమెంట్ యిటీవలనే ఒక నోటిఫికేషన్ యిచ్చినది. మార్చినెల 4వ తారీఖు జారీ చేశారు.

**'Whereas the State Government is satisfied that in public interest' it is necessary and expedient to declare that offences under so and so when committed in the districts of Nalgonda, Karimnagar, Adilabad, Khammam and Warangal' having regard to the lawlessness anb troubled situation prevailing in these districts due to activities of unsocial elements. . . . "**

దానికి పీనల్‌కోడ్ సెక్షన్ 186 506ను నాన్ బెయిలబుల్ సెక్షన్‌గా కన్‌వర్టు చేశారు. ఫిబ్రవరినెలలో చాల ప్రశాంతంగా వున్నదని చెప్పారు. మార్చి నెల 4వ తారీఖున ఈ 5 జిల్లాలలో పరిస్థితి విషమించిందని చెపుతున్నారు. విషమించిన మాట వాస్తవం అని నేను ఒప్పుకుంటున్నాను. ప్రశాంతంగా ఉన్నదని వారు చెప్పినదానికి ఖండిస్తున్నాను. దీనికి ఎవరు బాధ్యులు. ఈ సంఘ విద్రోహశక్తులు ఎవరోకాదు. ప్రతిపక్షాలను అణచడానికో, లేక అనధికార పక్ష కాంగ్రెస్ గ్రూప్‌ను అణచడానికో పాలకపక్ష నాయకులు పోలీసు అధికారులను కలుపుకొని నక్సలైట్‌లను, సంఘ వ్యతిరేకశక్తులను కావాలని పెంచిపోషించారు. దాని దుష్ఫలితమే ఈ జిల్లాలలో ఈనాడు ఉన్న దుస్థితి. నరసంపేట తాలూకా గురించి చెప్పాల్సిన అవసరంలేదు. పదే పదే నేను చెపుతున్నాను. అక్కడ అంతా ప్రశాంతంగా వున్నదని అంటారు. దొంగతనరా జరగని రోజులేదు. స్త్రీలమానభంగం జరగని రోజులేదు. తలలు పగల గొట్టని రోజులేదు. ఎప్పుడు ఎవరు చచ్చిపోతారో తెలియనటువంటి విషయం వున్నది. ఇటీవల ఒక్కొక్క కాంగ్రెస్ నాయకుని యింటిలో 30 బాంబులు, 30 బాంబులు 30 కత్తులు, 40 కత్తులు పట్టుబడుతున్నాయి. లైసెన్స్‌లులేని తుపాకులు విచ్చలవిడిగా వున్నాయి. అరుగురు గాంగ్ జీపు లో తిరుగుతున్నారు. నన్ను చంపాలని, మా పార్టీ నాయకులు వెంకటయ్య, సోమరాజన్న, సారంపల్లి మల్లారెడ్డి చంపడంకోసం తిరుగుతున్నారు. నేను ఈరోజు చెబుతున్నాను. ఎప్పుడుచూసినా ఖడ్గంతో నేను-ఉన్నారు. మా తప్పుగాని, అవతలి వారి తప్పుగాని న్యాయ విచారణజరపండి. మా తప్పు అయితే నిర్ణయించండి. శిక్ష అనుభవిస్తాము. అవతల వారి తప్పు అయితే నిర్ణయించండి. గవర్నమెంట్‌ను చేతులో పెట్టుకొని ఈ చేతలేతుడాపోతున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించడానికి ఇదే ప్రత్యక్షమే.

కారణం. పోలీసు యంత్రాంగాన్ని పూర్తిగా భూస్వాములకు అనుకూలమైన సేవ చేసి పెట్టే పనిముట్టుగా ఉపయోగించుకుంటున్నారు. అది చాల దుర్మార్గమైన విషయం. ఇప్పుడున్న డైరక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు ఎమ్ వి. నారాయణరావుగారి పాత్రకూడ యిందులో తగినంతగా వున్నది. ఆయన పదవీవిరమణ కాబోతున్నది. ఇదివరకు ఒకసారి పుట్టినతేదీ తప్పు అని ఒకసారి మార్పుచేసి 10 నెలల పాటు ఆయుస్సు పోశారు. మరల ఆరు నెలలు ఎక్స్టెన్షన్ యిచ్చారు. ఎక్స్టెన్షన్ ఎవరికీ యిచ్చేదిలేదని శాసనసభలో ప్రకటించారు. మరల యిప్పుడు మూడవసారి ఎక్స్టెన్షన్ యిస్తారో, ఏమి చేస్తారో నాకు తెలియదు. పోలీసు అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించినప్పుడే, అ పార్టీ ఈ పార్టీ అనకుండా, నేరమును నేరం తీరుగా చూసి నేరస్థుడు ఎవరైనాసరే చట్టప్రకారంగా శిక్షించాలని ఆ ప్రకారంగా పోయినప్పుడే ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడబడతాయి, లేకపోతే ఎదురు తిరుగుతాయని మనవిచేస్తున్నాను. మొత్తానికి మొత్తంగా పోలీసులనుసంస్కరించాల్సిన అవసరంవున్నదని మనవి చేస్తున్నాను. ఈ విషయంలో ఇందిరాగాంధి చెప్పిన మాటలు చదివి వినిపిస్తాను.

ఆమె పోలీసు వారి గురించి ఏమి చెబుతున్నదో ఒకసారి గమనించండి. 1-20 p. m.

"Human methods are vital to meet all the challenges. The police force must have a direction and integrity from Inspector-General down to the ordinary constable. The police must be imbued with a sense of purpose and responsibility. The police must be effective but effectiveness does not mean strong arm methods. The results have to be achieved through means which are democratic and which will be regraded as just and legitimate in a society like ours. We have numerous cases where the worst type of criminals who have indulged in murder, rape, theft and harassment of village people on a very large scale over a long period of time get away scot-free because witnesses do not come forward. Some say there is connivance of police,- I do not know - but they do get away and it remains a fact of life. . . . . As I said earlier no organised or civilised society can endorse extra legal methods in the name of effectiveness where it has to contain crime or maintain law and order. Senior officials must bring about a realisation that no action can be really effective unless the methods are legitimate in terms of our social and cultural norms and legal framework of our country."

ఈ రకంగా చెప్పినప్పుడు పోలీసు డిపార్టుమెంటు ఏపరిస్థితిలో వుంది. దాని గురించి మీరు ఏమి ఆలోచిస్తున్నారు?

ఇంక, అబ్కారి, కాంట్రాక్టర్సుగురించి, ముగ్గురు, నలుగురు కాంట్రాక్టర్సు మొత్తం రాష్ట్రాన్ని యీ రోజున గుత్తకు తీసుకొని నడుపుతున్నారు. ఇప్పటికే చాలా మునిసిపాలిటీస్, సమితులు, జిల్లాపరిషత్తులను కంట్రోల్ చేస్తున్నారు. కొంతమంది మంత్రులను కంట్రోల్ చేస్తున్నామని ఛాలెంజ్ చేస్తూ బాహాటంగా చెబుతున్నారు. కాదని మీరు రుజువుచేసుకోవాలి. ఇటీవల వరంగల్లుజిల్లాలో పరిస్థితిగురించి తెలియ జెయ్యటం జరిగింది. ఈ ముస్తేదార్లు, సారా కాంట్రాక్టర్లు, ఎక్సయిజు వారిని, పోలీసువారిని వెంటబెట్టుకొని గ్రామాలపైబడ్డారు. 300 మంది స్త్రీలపై అఘాయిత్యాలు చేశారు. పదిహేను లక్షల రు. ఆస్తిని దోచుకున్నారు వారు అక్కడ చేసిన దాని గురించి వివరాలతోసహా నేను చెప్పినప్పుడు ఎగతాళిచేశారు. నేను చెప్పినదంతా నిజం. తొర్రూరువద్ద పదిమంది లంబాడి స్త్రీలను చెరిస్తే, దానిపై ఆడవాళ్ళు, మగ వాళ్ళు వెళ్ళి తొర్రూరు డిపోను ధ్వంసంచేసారు. వీళ్ళ అమానుషకృత్యాలకు హద్దూ పద్దూలేకుండావుంది. ఇది మానవత్వంతో ఆలోచించవలసిన విషయం, ఈ గూండాల దౌర్జన్యం చాలా తీవ్రంగావుంది. దీనిగురించి ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నది ? ఏ విధంగా వీటిని అదుపులోకి తీసుకురావలయునసుకుంటున్నది ? చెప్పవలసివుంది. ఇదంతా సరికాదని, ఆ విధంగా జరగడంలేదని బుకాయించవచ్చు. నేను యీ సంద ర్భంలో ఒక విషయం సభ దృష్టికి తీసుకువస్తాను. వరంగల్లుజిల్లా రెవిన్యూ అధికా రులు జారిచేసిన ఒక ఆర్డరు మీ దృష్టికి తీసుకువస్తాను. దీనినిబట్టి పరిస్థితి అక్కడ ఎంత తీవ్రంగావుందో మీరు అర్థం చేసుకోవచ్చు నర్సంపేట తాలూకా తహసీలు కార్యాలయమునుండి 26-12-81 తేదినాడు అంతకుముందు జిల్లా కలెక్టరుగారు 18-12-81నాడు అందజేసిన సూచనమేరకు ఒక సర్క్యులర్ జారీచేశారు.

నర్సంపేట తాలూకాలో, అబ్కారీ కాంట్రాక్టర్లు, వారి మనుషులు దొంగ సారాయి పట్టుకొనవలయునను నెపముతో అక్రమదాడులు జరిపి, ప్రజలను భయ భ్రాంతులుగజేయుచు, హింసించుచున్న సంఘటనలు మీకు తెలిసేయున్నవి. ఇట్టిచర్యల వలన గ్రామములలో శాంతిభద్రతలకు భంగము వాటిల్లినట్లు చేయుచున్నారనుటలో సందేహము లేదు.

పై సంఘటనల దృష్ట్యా, జిల్లా కలెక్టరు వరంగల్లుగారు, అబ్కారి కాంట్రా క్టరులుగాని, వారి మనుషులుగాని అక్రమదాడులు జరుపకుండా చూచుటకై తగిన సూచనలు జారీచేసినారు. అబ్కారీ అధికారులు, పోలీసు అధికారులు, సంబంధించిన గ్రామాధికారులు కలిగిన బృందము మాత్రమే దొంగసారాయిని చట్టరీత్యా పట్టుకొనుటకు ఆదేశములు ఇచ్చినారు. కావున, గ్రామాధికారులు-అబ్కారి అధికారులు, పోలీసుఅధికారులు దొంగసారాయి కనుగొనుటకువచ్చి దాడులుజరిపినప్పుడుమాత్రమే వారితో సహకరించగలరు- ఒకవేళ అబ్కారీ కాంట్రాక్టర్లువారి వారి మనుషులుగాని

గ్రామములో అక్రమదాడులు జరిపినప్పుడు, తక్షణమే అట్టి సంఘటనలను తహసీలు కార్యాలయములో తెలియజేయుటకుగాను గ్రామాధికారులను ఆదేశించనైనది. ఈ విధంగా మొత్తం గ్రామాలలోని గ్రామాధికారులకు, సర్పంచులకు సర్క్యులర్ ఇవ్వడం జరిగింది. ఎందుకు యిచ్చారు? ఇటువంటి నేరాలుజరగకపోతే ఎందుకు ఇస్తారు? ఈ రోజున రాష్ట్రాన్ని ఎవరు పరిపాలిస్తున్నారు? వారికి యీ ధైర్యం ఎట్లా వచ్చింది? సారా-మిలిటరీ ఫోర్సుగా వీరు చేస్తున్నారు. ఇట్లా జరగకూడదు. దీనికి సంబంధించి వారేమి ఆలోచిస్తున్నారో, ఏమి చర్యలు తీసుకుంటున్నారో తెలియజేయ వలసివుంది.

ఇంక, మన ఆర్థికమంత్రిగారు సినిమా అనుభవం, కళపై ప్రేమవున్నటువంటి వారు. విప్లవశంఖం చిత్రానికి సర్టిఫికేట్స్ ఇవ్వడానికి సెన్సారువారు ఎందుకు ఆటంకాలు కల్పిస్తున్నారో వెంటనే పరిశీలించి, దానిని పరిష్కరించి, వెంటనే వారికి సర్టిఫికేటు ఇస్యూ చేయించడానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

ఇంక, బడ్జెటు, ప్లాన్సు, ఫిండికొద్ది రొట్టె అన్నప్పటికీ, అసలు మీకొక లక్ష్యం వుందా, మీ ఓవరాల్ ప్లాన్ ఏమిటి? దేనిని అనుసరించి మీ ఎలొకేషన్స్ వున్నాయి? ఇదంతా పునరాలోచించవలసివుంది. ఇంక, రాష్ట్రంలో శాంతిభద్రతలు లేకుండా మీరు ఒక్క అడుగుకూడా ముందుకు వెయ్యలేరు. శాంతిభద్రతలు వుండాలంటే పోలీసు డిపార్టుమెంటు నిష్పక్షపాతంగా వ్యవహరించేట్లుమీరు చెయ్యవలసివుంటుంది. అలాగే, భూసంస్కరణలు అమలుజరపకుండా ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమాన్నీ ముందుకు తీసుకువెళ్ళలేరు. ఇందుకుగాను గ్రామ స్థాయినుండి రాష్ట్రస్థాయివరకు అఖిల పక్షక మిటీలను నియమించి వారికి చట్టబద్ధమైన అధికావకాశాలు యివ్వాలి. అలాగే ఇరిగేషన్ అండ్ ఎలక్ట్రిసిటీ పట్టించుకోకుండా పారిశ్రామికాభివృద్ధి జరగదు. 15-20 ఏళ్ళలో పూర్తయ్యే ఒక కాంప్రిహెన్సివ్ ప్లాన్‌వేసుకొని, యీ పనులన్నీ చేసుకొంటూ ముందుకు వెళ్ళవలసి వుంటుంది. అలాగే, గ్రామీణ, పట్టణ పేదప్రజల కొనుగోలు శక్తి పెంచడానికి చర్యలు తీసుకోండి. వీటిగురించి తీవ్రంగా ఆలోచించి, తగు చర్యలు తీసుకోమని మనవిజేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను

**SRI A. MADAN MOHAN:** Sir, I request you to extend the time for filing of nominations to these 3 Committees – viz., public Undertakings Commitee, Esttimates Commitee and public Accounts Commitee - by 3 more days. Today is the last day.

**MR. DEPUTY SPEAKER:** Time is extended by 3 more days, that is, up to 3 p.m. on 25-3-1982. The House now stands adjourned till 8-30 a.m. tomorrow, 24-3-1982.

**(The House then adjourned to meet again at 8-30 a.m. on 24th March 1982)**